ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం,  మార్చి **8  , 2011**

పద్నాల్గవ సమావేశము, సంపుటము  **II**, నంబరు. **6**

వికృతి  నామ  సం. ఫాల్గుణ శు. **3**

**TUESDAY, THE  8TH   MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME II, NO. 3**

**17  PHALGUNA, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – **500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | ః | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## మంగళ వారం, మార్చి 8, 2011

### విషయ సూచిక

* * * * *

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

3. అర్జీల సమర్పణ

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

5. లఘు చర్చః నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గురించి.

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2011,** మార్చి **8**వ తేది, మంగళ వారం
పధ్నాల్గవ సమావేశపు పన్నెండవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ అధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

* * * * *

MR. CHAIRMAN: Now, Question Hour.

MR. CHAIRMAN: Today, I have received two adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu & others regarding the need to discuss about the 33% Reservation to Women in Parliament and Legislatures on the Occasion of International Women's Day, is disallowed.

The second and the last adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to discuss the atrocities on women and Re-construction of Mahila Commission in the State and to see that the Bill relating to 33% Reservation to Women in Parliament and Legislatures is introduced in Parliament is also disallowed.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం) : అధ్యక్షా! ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఇంటి దగ్గర బయలుదేరేటప్పుడే మా ఆవిడ కూడ మహిళా బిల్లు గురించి గుర్తుచేసి మాట్లాడమని చెప్పి పంపించారు. మీరు ఛైర్మన్‌గా ఉన్న కాలంలోనే మహిళా బిల్లుకు మోక్షం వచ్చేలాగ ఈ హౌజ్ ఉపయోగపడితే మంచిదండి. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పదిహేను సంవత్సరాల క్రితం గీతా ముఖర్జీ నాయకత్వాన కమిటీ వేసి, రెకమెండేషన్స్ ఇచ్చిన తరువాత రాజ్యసభలో ప్రవేశపెట్టి కూడా, లోక్‌సభలో ప్రవేశ పెట్టకుండా ఉన్నారు. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఈజ్ విమెన్. అలాగే కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ గారు, అపోజిషన్ లీడర్ సుష్మా స్వరాజ్ గారు, లోక్‌సభ స్పీకర్ మీరాకుమార్ గారు, మాయావతి, షీలా దీక్షిత్ ఇలా ఎంతో మంది సమర్థులైన మహిళ నాయకులు ఉండి కూడా 33 పర్సంట్ రిజర్వేషన్ బిల్లు రాకుండా ఎందుకుంటోంది? లోక్‌సభకు ఎందుకు పంపడం లేదు? మనం ఈ అప్పర్ హౌజ్‌లో ఎల్డర్స్‌గా ఉండి మన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ, ఏకగ్రీవంగా రెజల్యూషన్ పాస్ చేసి భారత ప్రభుత్వానికి పంపించడం న్యాయమనేది నా అభిప్రాయం. అవసరమైతే చర్చకు పెట్టమని, రెగ్యులర్ వాయిదాకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపండి.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా ! నేను వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా! చెట్టంత మహిళను నేను ఒకదానిని ఇక్కడ ఉన్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సంతోషపడాలి. మీకన్నా ముందు ఒక తీర్మానం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. అందుకనే allow చేశాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ) : వాయిదా తీర్మానం కోరడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. సమస్యలు మాత్రం చాలా పేరుకుపోతున్నాయి. మహిళల మీద అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయి. 2009 సంవత్సరంతో పోలిస్తే 2010 సంవత్సరంలో 0.49 పర్సెంట్ మహిళలపైన అత్యాచారాలు పెరిగాయని సి ఐ డి నివేదిక తెలియచేస్తోంది.

మిస్టర్ ఛైర్మన్ : I am not allow you.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అత్యాచారాలు 2009లో 110, 2010లో 123 జరిగాయి. మహిళా దినోత్సవం సందర్భంగానైనా వాళ్ళకు ఉన్న బాధలు చెప్పకపోతే ఏం న్యాయం ?

మిస్టర్ ఛైర్మన్ : ఈ విషయం మహిళలు మాట్లాడతారు లెండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : తీవ్రమైన అసమానతలు నేటికీ కొనసాగుతున్నాయి. హత్యలు, అత్యాచారాలు, వరకట్నపు హత్యలు జరుగుతున్నాయి. మహిళలు పనులుచేసే దగ్గర వేధింపులకు గురి అవుతున్నారు. ఇన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతుంటే సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు, 33 శాతం రిజర్వేషన్ చట్టం అమలు కావడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : జీరో అవర్‌లో మాట్లాడండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఆఖరుకు మహిళా కమీషన్ కూడ వేయడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎస్.సి, ఎస్.టి, మహిళా కమిషన్ వేస్తామన్నారు. ఇప్పటిదాకా మహిళా కమిషన్

వేయలేదు. రిజర్వేషన్ బిల్లుకు గతిలేదు, మహిళలకు చాలా అన్యాయం జరుగుతోంది. కనీసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజైనా మహిళా సమస్యలు క్షుణ్ణంగా చర్చించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సభంతా చర్చించి సంఘీభావం తెలిపి, యూనానిమస్ తీర్మానం చేయాలి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు బి.ఎ.సిలో చేర్చాలని ఒక్కమాట కూడా చెప్పలేదు. అప్పుడేమో మాట్లాడకుండా ఊరుకున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా ! సందర్భం వచ్చింది. ఈరోజు ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవం. ఈ సందర్భంగా సభంతా తీర్మానం చేయడానికి అభ్యంతరం లేదు కదా!

మిస్టర్ ఛైర్మన్ : అందరికీ మహిళా దినోత్సవం రోజే మహిళా బిల్లు విషయం గుర్తుకొస్తుంది. అదే ప్రాబ్లం. బి.ఎ.సిలో ఈ విషయం ఎందుకు రైజ్ చేయలేదు?

శ్రీ చేరుపల్లి సీతారాములు : మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఎప్పుడూ ఆందోళనలు చేస్తూనే ఉన్నాము. బయట పోరాటాలు జరుగుతున్నాయి. శాసన సభ, శాసన మండలి, పార్లమెంట్‌లో పోరాటాలు జరుగుతున్నాయి. మహిళా సమస్యల మీద నిరంతరం ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని ఉద్యమాలు చేసినా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించడం లేదు. అందుకే యునానిమస్ తీర్మానం చేద్దాం అధ్యక్షా !

మిస్టర్ ఛైర్మన్ : మీరడిగితే బి.ఎ.సిలో పెట్టేవాళ్ళము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : షార్ట్ డిస్కషన్ పెట్టండి సార్.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా! మహిళల వంక చూడడంలేదు. మహిళల వంక చూడండి.

మిస్టర్ ఛైర్మన్ : రాజకుమారిగారూ, ఫస్ట్ మిమ్మల్నే చూశాను. సభ అంగీకరిస్తే ఆఫ్టర్ టీ బ్రేక్‌లో జీరో అవర్‌లో మహిళా సభ్యులకు మాత్రమే అవకాశం ఇవ్వబడుతుంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (గుంటూరు) : అధ్యక్షా ! మాకు మాట్లాడే అవకాశం జీరో అవర్‌లో ఇస్తే మగవాళ్ళకు వర్కింగ్ అవర్స్‌లో ఇస్తారా? ఇక్కడే తేడా చూపిస్తున్నారు. మేము జీరో అనా అర్థం. మీ ఇంటికి వచ్చి మీ మీద కంప్లైంట్ చేస్తాను నేను.

మిస్టర్ ఛైర్మన్ : ఉద్యమం నామీద ప్రకటిస్తే కష్టమమ్మా. సభ జరగవద్దా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా ! అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీ అందరికీ కూడ శుభాకాంక్షలు. ఎందుకంటే మహిళలు, పురుషులు వేరు కాదు. తల్లిగానో, చెల్లిగానో, భార్యగానో మొత్తానికి మనం అమ్మ కడుపు నుంచే పుట్టాము. నవమాసాలు మోసి కని పెంచిన తల్లి ముఖ్యం. ఇవాళ భారతదేశంలో భారతమాత అంటున్నాము, భారత తండ్రి అనడం లేదు. అలాగే ఆంధ్రమాత అంటున్నాము, ఆంధ్ర తండ్రి అనడంలేదు. అందుకే ప్రతిక్షణం కూడా అమ్మను, శక్తిని, మహిళను తలుచుకోవాలి. ఈ రోజు మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవకాశం ఇచ్చి మహిళా బిల్లు ప్రవేశపెట్టి తీర్మానం చేసి ఈ సభ నుండి పంపించాలని కోరుకుంటున్నాము.

శ్రీమతి మసాల పద్మజ (కర్నూలు) : అధ్యక్షా ! ఈ 100వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాసనమండలి ద్వారా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రతి సంవత్సరం మనం మహిళా దినోత్సవం జరుపుకోవడం, శుభాకాంక్షలు తెలియసుకోవడం ఆనవాయితీగా మారుతోందే గానీ మాకు రావల్సిన హక్కులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని క్లియర్‌గా తెలుస్తోంది. యుపిఎ ఛైర్‌పర్సన్‌గా ఒక మహిళ, రాష్ట్రపతిగా ఒక మహిళ, లోక్‌సభ స్పీకర్‌గా ఒక మహిళ ఉన్న ఈ దేశంలో మహిళా బిల్లు దాదాపు పదిహేను సంవత్సరాల నుండి రాజ్యసభ గోడలమధ్య నలుగుతోంది. ఇప్పటికైనా ఏకగ్రీవంగా మహిళా బిల్లుకు ఆమోదం తెలపాలి. యుగాలు మారినా, తరాలు మారినా స్త్రీల తలరాతలు మాత్రం మారడం లేదు. వివక్షకు గురవుతూనే ఉన్నాము. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా బిల్లుకు ఆమోదం పొందేటట్లు శాసనమండలి నుంచి ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని తెలియచేస్తున్నాను. అలాగే మహిళలకు మెరుగైన విద్యావకాశాలు, చట్టసభలలో రిజర్వేషన్, ఆర్థిక చేయూత ప్రభుత్వం నుంచి రావాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ప్రతి పార్టీవారు కూడా 1/3 రిజర్వేషన్ ఇస్తే బాగుంటుంది. మొట్టమొదటిసారి యుపిఏ ఛైర్మన్ శ్రీమతి సోనియాగాంధిగారు రిజర్వేషన్ ఇచ్చారు.

ఉ.10.10

శ్రీమతి బలశాలి ఇందిర (నామినేటెడ్) : అధ్యక్షా, ఈనాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈ మహిళా దినోత్సవం అనేది గత 100 సంవత్సరాలుగా జరుగుతుంది. 100 సంవత్సరాలనుంచి పోరాడుతున్న మహిళలకి ఇప్పటికైనా ప్రభుత్వం కనికరించి మాకు ఇచ్చేటటువంటి 33% రిజర్వేషన్ వచ్చేవిధంగా కౌన్సిల్ నుంచి ప్రతిపాదనలు పంపించాలని

అధ్యక్షులవారిని కోరుతున్నాము. అలాగే ఆకాశంలో సగముని భావించేటువంటి మహిళలకి అన్ని పాత్రలలో కూడా సముచితమైన స్థానాన్ని కల్పించాలని కోరుకుంటున్నాము. ఈ సభ ద్వారా మేము మగవాళ్ళందరికీ కూడా అప్పీల్ చేసేది ఏమిటంటే, మగవాళ్ళ ప్రపంచం చాలా పెద్దది. ఆడవాళ్ళ ప్రపంచం చాలా చిన్నది. ఆడవాళ్ళు కుటుంబానికి మాత్రమే పరిమితమై కుటుంబం గురించి మాత్రమే ఆలోచిస్తారు. కానీ మగవాళ్లకి బయట ప్రపంచంతోని అనేకమైనటువంటి సంభంధాలు, అవకాశాలు ఉంటాయి కాబట్టి దయచేసి అందరూ కూడ బయట ప్రపంచంతోటి మీరు వహించే పాత్రలకి సంబంధించినటువంటి విషయాలు అన్నీ కూడా మీరు ఇంట్లో ఆడవాళ్ళతోని చర్చిస్తే ఆడవాళ్లకి కూడా సమాజం పట్ల ఒక అవగాహన వచ్చేటటువంటి అవకాశం ఉంటుంది, ఆడవాళ్లకు కూడా బయట ప్రపంచముతోటి సమానమైనటువంటి హోదా కావాలి కాబట్టి ఈ రకంగా అందరూ ఆడవాళ్ళకి సహకరించి మహిళల్ని ప్రోత్సహించాలని కోరుకుంటూ అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) : అధ్యక్షా, ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా, రాష్ట్రంలోని అదే విధంగా సభలోని సోదరసోదరీమణులందరికీ కూడా శుభాకాంక్షలు. ముఖ్యంగా, మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కలిగినరోజే వాళ్ళలో ఆత్మవిశ్వాసం ఏర్పడుతుంది. ఆర్థిక స్వావలంబన రావాలి అంటే తప్పని సరిగా సాంఘిక పరంగా, రాజకీయ పరంగా కూడ అన్ని విషయాలలో మహిళలకు కొంత రిజర్వేషను కల్పించాలని నేను సభలో అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. చట్ట సభల్లో కూడా మహిళలకు రిజర్వేషను కల్పిస్తూ మహిళా బిల్లుని త్వరగా తీసుకురావాలనీ, సోదరులందరూ కూడా దీనికి భద్రతని తెలియచేసి తొందరగా రిజర్వేషను అమలు అయ్యే విధంగా కౌన్సిల్‌లో కూడా ఒక రిజల్యూషన్‌ను తీసుకువచ్చి పార్లమెంటుకి పంపిస్తే బావుటుందని అందరికీ తెలియ చేస్తూ, నాకీ అవకాశాన్నిచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు, అందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మహిళల గురించి సభలో అందరూ గొప్పగా చెప్పడం జరిగింది. పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టారు. బిల్లు పాస్ కావడానికి అందరూ, అన్ని పార్టీలవారూ కృషిచేస్తే బావుంటుంది. నూరు సంవత్సరాల క్రితం స్వామి వివేకానందగారు అంతర్జాతీయ వేదిక పైన ఏమన్నారంటే Unless the conditions of the women are not improved there is no development, there is no future to this country. The raise and soil of bother that produced to see the unmatched other ages to come. అంత ఇంపార్టెన్స్ ఇచ్చి వివేకానంద గారు చెప్పారు. అది గుర్తుపెట్టుకొని అన్ని పార్టీల వారు కూడా మహిళలకు సముచిత స్థానం ఇచ్చి, చట్ట సభల్లోనే కాదు పార్టీలో కూడా ప్రవేశ పెడితే బాగుంటుందని నా అభిప్రాయాన్ని చెపుతూ ముగిస్తున్నాను.

MR. CHAIRMAN: Now, Question Hour.

## నీలోఫర్ హాస్పిటల్‌కు జాతీయహోదా

LCQ No. 5114 (101)

SRI K.R. AMOS,
SRI DADI VEERABHADRA RAO
SMT MASALA PADMAJA, MLC

Will the Minister for Medical Education be pleased to state:

a) Whether it is a fact that Niloufer Hospital is being developed and accorded national status by the Government of India;

b) Whether the State Government has accepted to bear the expenditure of 10% of the total project cost of Rs.200 Crores to be sanctioned by the Government of India; and

c) If so, the time by which the national status for the Niloufer Hospital will be accorded and the facilities provided; and

d) The measures being taken to expedite the project.

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE DEPARTMENT
(DR. D.L. RAVINDRA REDDY)

a) No Sir.

b) Does not arise.

c) Does not arise.

d) Does not arise.

శ్రీ డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు) : అధ్యక్షా, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా, మహిళలకు చిన్నపిల్లలకు సంబంధించిన ప్రశ్న రావడం చాలా ఆనందంగా ఉంది. నీలోఫర్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నీలోఫర్ ఆసుపత్రికి జాతీయ హోదా కావాలని కేంద్ర ప్రభుత్వానికి రిక్వెస్టు చేసింది. ఇంకా సమాధానం రాలేదు. బి,సి,డి కి సంబంధించి, ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీమతి మసాల పద్మజ: అధ్యక్షా, మహిళా దినోత్సవం నాడు మహిళలకూ, శిశువులకూ సంబంధించిన ప్రశ్న ఆనందాన్నిచ్చిందని చెపుతూనే మంత్రిగారు చాలా దారుణంగా రిప్లై ఇచ్చారు. ఈ నీలోఫర్ హాస్పిటల్ కు జాతీయ హోదా కల్పిస్తున్నటి వంటి విషయం వాస్తవమేనా? అంటే లేదండీ అని చెపుతున్నారు. కానీ 2009 లో ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారుగా ఉన్న డా॥ రంగరాజన్ గారు స్వయంగా హామీ ఇచ్చారు, నీలోఫల్ హాస్పిటల్‌కు జాతీయ హోదాను కల్పిస్తామని, దానికోసం ప్రతిపాదనలు కూడా మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంపించాలని చెప్పారు. దాదాపు రూ.200 కోట్ల తో కూడిన ప్రతిపాదనలు పంపించారు దాంట్లో 10% వాటా మన రాష్ట్ర ప్రభుత్వం భరించాలి అని చెప్పారు. 2009 లో ప్రతిపాదనలు పంపిస్తే, 2011 వరకూ కూడా ఎటువంటి సమాధానం రాలేదంటే మనలో ప్రయత్న లోపం ఉందా, లేదా ప్రభుత్వానికి ఈ విషయంలో చిత్తశుద్ధి లేదా శంకించాల్సిన అవసరం ఉంటుంది. ఆరోగ్యశ్రీ క్రింద దాదాపు వెయ్యి కోట్లు కేటాయిస్తున్నదీ ప్రభుత్వం, రాష్ట్రం మొత్తం మీద చిన్నపిల్లలకు లేదా నియోనాటల్ శిశువులకు మెరుగైన సౌకర్యాలు ఇచ్చే ఏకైక హాస్పిటల్ నీలోఫర్ హాస్పిటల్. 500 బెడెడ్ హాస్పిటల్ ఇది, దీన్ని 1000 బెడెడ్ హాస్పిటల్ చేయాల్సిన ఆవశ్యకత ఉంది. జాతీయ హోదా వస్తుందా లేదా? దీనిని దృష్టి లో ఉంచుకొని గౌరవ మంత్రిగారు అసలీ హోదాని కల్పించడానికి ఏరకమైన చర్యలు తీసుకుంటారు? గతంలో కూడా నిమ్సని రూ.100 కోట్ల తో అభివృద్ధి చేస్తామన్నారు. ఇంతవరకు దానికి కూడా అతీ గతీ లేదు. కాబట్టి ఈ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకొని, జాతీయ హోదాను కల్పిస్తారో తెలియచేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సీతారాములు గారూ, సప్లిమెంటరీ ఇవ్వండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్ సప్లిమెంటరీ. నీలోఫర్ హాస్పిటల్ కి సంబంధించిన జాతీయ హోదా, దీనికి సంబంధించి ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి తగిన చర్యలు తీసుకుంటుందా లేదా. రెండవది హాస్పిటల్ కెపాసిటీ కన్నా ఎక్కువగా రోగులు ఉన్నమాట నిజమా? ఉంటే తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రణాళికలు ఉన్నయా? ఈ విషయాలు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు (కడప) : అధ్యక్షా, ఈ ప్రశ్నకు మహిళా దినోత్సవం రోజు జవాబు రావడము గొప్ప విషయం. మా కమిటీ తరఫున ఆసుపత్రిని విజిట్ చేసినపుడు కాన్పు అయినటువంటి ఒక్కొక్క బెడ్‌లో ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాబట్టి దానిని అప్‌గ్రేడ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి: అధ్యక్షా, మనమందరం నీలోఫర్ హాస్పిటల్ అవసరాలు యాక్సప్ట్ చేయాలి. అది ఒరిజినల్‌గా 500 బెడెడ్ హాస్పిటల్. రాజీవ్ ఎమర్జెన్సీ వార్డ్ ద్వారా దానికి 450 బెడ్స్ యాడ్ చేసింది. కన్‌స్ట్రక్షన్ జరుగుతుంది త్వరలో పూర్తి అవుతుంది. మసాలా పద్మజ గారు చెప్పింది వాస్తవం. డా॥రంగరాజన్ గారు జాతీయ హోదాకు సంబంధించి ఒక ప్రపోజల్ పంపించమన్నారు. గవర్నమెంటు 2009 లో ప్రపోజల్ పంపించింది. మొత్తం ప్రాజెక్టు కాస్ట్ రూ.192 కోట్లు కాగా అందులో 10% వాటా ప్రభుత్వం భరిస్తుందని పంపించాము. Government of India నుంచి ఇంకా రిప్లై రావాలి. గౌరవ మంత్రి గులామ్ నబీ అజాద్ గారితో పరిశీలన చేసి ఖచ్చితంగా ఈ ప్రాజెక్టు తీసుకువస్తాము.

ఉ.10.20

ప్రశ్న నెం. 5114 (కం.)

ఇప్పటికే, నీలోఫర్ ఆసుపత్రి అంతర్జాతీయ ప్రమాణాలతో నడుస్తోంది. ఇటీవల కాలంలోనే నేను ఆసుపత్రికి వెళ్లి చూచి రావడం జరిగింది. ఐదు సంవత్సరాల క్రితం నీలోఫర్ ఆసుపత్రి ఎట్లా ఉంది? ఇప్పుడు ఎట్లా ఉందనే దాని గురించి గౌరవ సభ్యులు విమర్శించే ముందు ఒకసారి చూచి రమ్మని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఒక బెడ్ మీద ఐదుగురు పిల్లలను పడుకోబెట్టారు.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. అందుకోసమే, 450 బెడ్లను అదనంగా అందుబాటులోకి తీసుకువస్తున్నాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు (మైక్ లేకుండా) : అధ్యక్షా, దయచేసి మంత్రిగారిని పరిశీలించమనండి.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, మంత్రి గారు ఒప్పుకున్నారు.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, నేను ప్రత్యక్షంగా చూశాను. 450 బెడ్లను అదనంగా ఏర్పాటు చేయడం కోసం నిర్మాణం కొనసాగుతోంది. త్వరలోనే నిర్మాణం పూర్తి అవుతుంది. ఖచ్చితంగా, అన్ని సౌకర్యాలతో అప్పుడు పూర్తిగా బాగుంటుంది.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం భరించడానికి నో అబ్జక్షన్ ఇవ్వాలి. ఆ రకంగా నో అబ్జక్షన్ సర్టిఫికేట్ ఇవ్వకపోవడం వల్ల ఇది కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉండిపోయిందని మాకున్న సమాచారం. వెంటనే చెల్లించాల్సిన అవసరం లేకపోయినా, 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను భరించడానికి కన్సెంట్ కూడా ఇవ్వలేదని మాకున్న సమాచారం. ప్రతిపాదనలతోపాటుగా 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కన్సెంట్ తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపించారా?

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, ఫైర్ యాక్సిడెంట్స్‌ను నివారించడానికి నీలోఫర్ ఆసుపత్రిలో ఫైర్ ఎక్సిజెన్స్‌ను ఏర్పాటు చేస్తామని గత సంవత్సరం ఇదే హౌస్‌లో చెప్పడం జరిగింది.

ఇప్పటివరకు అటువంటి ఏర్పాట్లు చేయలేదు. ఇప్పటికైనా, ఫైర్ యాక్సిడెంట్లను నివారించడానికి ఫైర్ ఎక్సిజెన్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రశ్నకు సంబంధం లేకపోయినా ఈ సందర్భంగా ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే.... గతంలో ఇదే సమయంలో మీరు ప్రామిస్ చేశారు. ఆ ప్రామిస్ ఎందుకు చేశారో మీకు తెలుసు.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను పంపించేటప్పుడు దాని వెంట కన్సెంట్ పంపలేదు. ఒక్కొక్కసారి కేంద్రప్రభుత్వం మన కంట్రిబ్యూషన్ లేకుండానే ఇస్తుంది. ఉదాహరణకు, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ క్రింద మొన్నటివరకు నిధులను రాష్ట్ర ప్రభుత్వం కంట్రిబ్యూషన్ లేకుండానే ఇచ్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి 15 శాతం రాష్ట్ర ప్రభుత్వ కంట్రిబ్యూషన్ కావాలని ఇప్పుడు అడుగుతున్నారు. పెండింగ్‌లో ఉండడానికి కన్సెంట్ పంపకపోవడమనేది కారణం కాదు. ఖచ్చితంగా, పరుస్యూ చేసి దానిని తీసుకువస్తాము. రెండవది, ఈ మధ్య కాలంలో అంటే గత మూడు, నాలుగు నెలల నుండి నీలోఫర్ ఆసుపత్రి ఏ విధంగా అభివృద్ధి చెందినదో చూడమని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇప్పుడు చాలా చక్కగా ఉంది. ఒక బెడ్ మీద ఇద్దరు పిల్లలున్న మాట వాస్తవం. దానిని దృష్టిలో పెట్టుకొనే, 450 బెడ్లను రాజీవ్ ఎమర్జెన్సీ బ్లాక్ క్రింద అదనంగా ఏర్పాటు చేస్తున్నాము. నీలోఫర్ ఆసుపత్రిని అన్ని విధాల చాలా బెస్ట్ ఆసుపత్రిగా తీసుకురావడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మూడవది, గతంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అని ఉండేది. ఆ కమిటీకి ఛైర్మన్‌గా ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ కాని, రాజకీయ నాయకులు కాని ఉండేవారు. ఆ కమిటీ ఎప్పుడూ సమావేశం అయ్యే అవకాశం ఉండేది కాదు. అందువల్ల డెవలప్‌మెంట్ ఆగిపోయేది. ఆ ఆసుపత్రిలో పనిచేసిన వ్యక్తులను కాని, those who are interested to serve the Hospital కమిటీ ఛైర్మన్‌గా నియమించడానికి ఈ ప్రభుత్వం క్రొత్తగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. తదనుగుణంగా, అదే ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన డా. సుదర్శన్ రెడ్డిగారిని ఆసుపత్రి అభివృద్ధి కమిటీకి ఛైర్మన్‌గా వేయడం జరిగింది. ఖచ్చితంగా రాబోయే కాలంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ అసుపత్రులకు చక్కగా పనిచేసే వ్యక్తులను డెవలప్‌మెంట్ కమిటీలలో నియమించి అన్నింటిని అభివృద్ధి చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారూ, ఫైర్ ఎక్సిజెన్స్ ఏర్పాటు గురించి చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు ఇప్పుడు...

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌పై కన్సెంట్ విషయమై ఎగ్జామిన్ చేస్తామని చెప్పారు కదా.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎగ్జామిన్ చేస్తామని మంత్రి గారు చెప్పలేదు. కన్సెంట్ పంపలేదని అంగీకరించారు. 10 శాతం కన్సెంట్ లేకుండానే రావచ్చని మంత్రి గారు అభిప్రాయపడుతున్నారు. కాని, ప్రాజెక్టు రిపోర్టులను పంపించిన ఇతర రాష్ట్రాల వాళ్లు కన్సెంట్ పంపిస్తే వాళ్లకు ఈ రూ.200కోట్లు మంజూరు కావడం, గ్రౌండ్ కావడం కూడా జరిగింది. 10శాతం ఇస్తామని కన్సెంట్ ఇచ్చి ఉన్నట్లయితే మనకు కూడా రూ.180కోట్లు విడుదల అయి ఉండేవి. కాబట్టి ఇది ప్రభుత్వం తాలూకు నిర్లక్ష్య వైఖరి. 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్ భరిస్తామని వ్రాత పూర్వకంగా ఇవ్వడానికి కూడా ఇష్టం లేని పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఉంటే డబ్బు

ఎక్కడి నుండి వస్తుంది? అనుపత్రి అభివృద్ధి కోసం వస్తుందనుకున్న రూ.180కోట్లను వదిలేసుకున్నట్లే అవుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : 10 శాతం ఇస్తామని కన్సెంట్ ఇస్తే సరిపోతుంది కదా.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, చెప్పిందే చెబుతుంటారు.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ క్రింద మార్చి, 2011 వరకు రాష్ట్ర ప్రభుత్వ కంట్రిబ్యూషన్ అక్కరలేదు. వచ్చే సంవత్సరం నుండి కంట్రిబ్యూషన్ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం అడగడం జరిగింది. ఒక్కొక్క ప్రాజెక్ట్‌లో ఒక్కొక్క పద్ధతి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అడిగితే మ్యాచింగ్ గ్రాంట్‌ను భరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బంది ఏమీ లేదు. But, the proposal is pending with the Government of India. We will definitely try to get it sanctioned.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ ప్రతిపాదన 2009 వ సంవత్సరానికి సంబంధించినది. 2009 వ సంవత్సరంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా 10 శాతం కంట్రిబ్యూషన్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని ఉంది. మంత్రి గారేమో, మార్చి వరకు కంట్రిబ్యూషన్ చెల్లించనక్కరలేదని చెబుతున్నారు. ప్రతిపాదనలు పంపించే నాటికే 10 శాతం కంట్రిబ్యూషన్ ఇవ్వాలనే రూల్ ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కన్సెంట్ ఇవ్వలేదు. ఇతర రాష్ట్రాల వాళ్లు కన్సెంట్ ఇచ్చి తెచ్చుకున్నారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. ఇప్పటికైనా, 10 శాతం ఏదైతే ఉందో దానిని కంట్రిబ్యూట్ చేయడానికి కన్సెంట్ ఇస్తూ పంపిస్తారా? వచ్చే సొమ్మును ఎందుకు చెడగొట్టుకోవడం?

శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నుండి ఒకసారి కమ్యూనికేషన్ వస్తే 10 శాతం కంట్రిబ్యూషన్ భరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ఖచ్చితంగా ఈ ప్రభుత్వం భరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుండి కమ్యూనికేషన్ వచ్చిన తరువాత మేము కన్సెంట్ గురించి ఇన్‌ఫార్మ్ చేస్తాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలి కదా.

SRI DADI VEERABHADRA RAO: Sir, It is an incomplete application. 10 శాతం కంట్రిబ్యూషన్ చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తేనే, that will be treated as a complete application అని ఉంది. Otherwise, it will be an incomplete application అని ఉంది. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఎగొట్టడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తుంది కాబట్టి కన్సెంట్ ఇవ్వలేదు కాబట్టి ఇవ్వండని మరల కేంద్ర ప్రభుత్వం వ్రాయడం జరగదు. 10 శాతం కంట్రిబ్యూషన్ చెల్లించడానికి అంగీకరించలేదు కాబట్టి మేము ఇవ్వడం లేదని, 10 శాతం ఇవ్వండని వ్రాయరు. అప్లికేషన్ డిస్-క్వాలిఫై అయిపోయిందని ప్రక్కన పెడతారు. దీనిలో ప్రభుత్వం తాలూకు లోపం ఖచ్చితంగా ఉంది. దయచేసి దీనిని రెక్టిఫై చేసుకోవాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం పంపిస్తుందని ఎదురు చూడ వద్దు. ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం తాలూకు ఇచ్చే గ్రాంటును 90 శాతమైతే 90 శాతాన్ని, 85 శాతమైతే 85 శాతం గ్రాంటును తెచ్చుకోవడానికి ఇప్పటికైనా రివైజ్డ్ ప్రాపోజల్స్‌ను పంపడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రయత్నం చేస్తుందా ? లేదా?

డా. శ్రీ డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, అప్లికేషన్ పెట్టేటప్పుడు నిబంధనలు ఏమీ ఉండవు. ఉదాహరణకు, ఎన్‌డిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రధాన మంత్రి స్వాస్థ యోజన పథకం క్రింద నిమ్స్‌కు రూ.100కోట్లు ప్రకటించడం జరిగింది. దానిలో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది రూ.70కోట్లు మాత్రమే. కాబట్టి, అప్లికేషన్ పెట్టేటప్పుడు నిబంధనలు ఏమీ ఉండవు. On the oral assurance was given by Dr. Rangarajan, the Economic Advisor to Prime Minister, we had sent the proposal to Government of India. So, we are awaiting a reply from them. We are prepared to contribute our 10% share.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇది కంప్లీట్ కాలేదు. ప్రధాన మంత్రి ఆర్థిక సలహాదారు డా. రంగరాజన్ గారు స్వయంగా ఇక్కడకు వచ్చి హాస్పటల్‌ను సందర్శించినప్పుడు 10 శాతం కంట్రిబ్యూషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం భరించవలసి ఉంటుందని అధికారులతో చెబుతూ, ప్రొఫార్మా ప్రకారం కరెక్ట్‌గా నింపి 10 శాతం చెల్లిస్తామని కన్సెంట్ తెలియజేస్తూ అప్లికేషన్‌ను పంపించమని ఆయన స్పష్టంగా చెప్పడం వల్ల అప్లికేషన్‌ను పంపడం జరిగింది. అయినా, 10 శాతం నిబంధన లేదంటే ఎట్లా?

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పుడు పంపిస్తామని చెబుతున్నారు కదా.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, పంపిస్తామని మంత్రి గారు ఒప్పుకోవడం లేదు.

MR. CHAIRMAN: He agreed.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, కన్సెంట్ పంపిస్తామని మంత్రి గారు ఇంకా ఒప్పుకోవడం లేదు. పాత అధికారులను, పాత ప్రభుత్వాన్ని సమర్థించడానికే ప్రయత్నం చేస్తున్నారు తప్ప, పొరపాటయింది కాబట్టి దానిని సవరించుకుంటామని చెప్పడం లేదు. అంటే.. నూటికి నూరు శాతం గ్రాంట్ వస్తేనే రాష్ట్ర ప్రభుత్వం భరించే పరిస్థితి ఉంది. 10 శాతం మ్యాచింగ్ గ్రాంట్ భరించే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. This Government has become insolvent. పరపతి పోయిన ప్రభుత్వం అయిపోయింది. 10 శాతం భరించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందా? రూ.180కోట్లు వస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రూ.20కోట్లు పెట్టడానికి బాధ ఏమిటి? ఇప్పుడే పెట్టనక్కరలేదు. 10 శాతం భరించడానికి సిద్ధంగా ఉన్నామని ఉత్తరం వ్రాయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి బాధ ఏమిటి? ముందు కన్సెంట్ ఇవ్వమనండి.

MR. CHAIRMAN : It is an irrelevant talk. This Government is very strong.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు ప్రభుత్వం ఇన్‌సాల్వెంట్‌లో ఉందని తప్పుగా చెప్పారు. అది సత్య దూరం కాబట్టి ఆ వర్డ్‌ను విత్‌డ్రా చేసుకోమనండి. ఈ బడ్జెట్‌లో ఐదు వేల కోట్లు వైద్య, ఆరోగ్య శాఖకు ప్రభుత్వం కేటాయించడం జరిగింది. రూ.10కోట్లు లేక 10 శాతం అనేది పెద్ద మొత్తమేమి కాదు. కాని ఒక్కటే, the proposal is pending with the Government of India. Once the communication is received from the Government of India, we are ready to pay 10% of contribution. నీలోఫర్, నిమ్స్ ఆస్పత్రులను అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. దీనికి సంబంధించి ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోను వెనుకకు పోయే ప్రశ్నే లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మీరు మాట్లాడుతూ, ఇర్రెలవెంట్ టాక్ అన్నారు. నేనేమి ఇర్రెలవెంట్‌గా మాట్లాడలేదు. It is relevant. 10 శాతం భరించలేని నిస్సహాయ పరిస్థితిలో ఇన్‌సాల్వెంట్ అయిన ప్రభుత్వం ఇది. పరపతి పోయిన ప్రభుత్వం ఇది. నేనేమి ఇర్రెలవెంట్‌గా మాట్లాడలేదు. రిలవెంట్‌గానే మాట్లాడుతున్నాను. ఈ ప్రభుత్వం 10 శాతం భరించే పరిస్థితిలో లేదనే విషయం మంత్రి గారి మాటల్లో చాలా స్పష్టంగా తెలుస్తుంది.

ఉ.10.30

MR. CHAIRMAN: You can say that "Government is ours".

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వం మనదే కాదనడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుండి తెచ్చుకోవలసింది తెచ్చుకోవద్దా? insolvent అని నేను పది సార్లు అంటాను. తమరు ఏ పనిష్మెంట్ ఇస్తారో ఇవ్వండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మాకు స్పష్టమైన హామీ రావాలి సార్.

MR. CHAIRMAN: In Question Hour you can't go beyond the subject matter.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, ఈ విధంగా దీనిని వదిలేస్తే ఎలా? ..........

శ్రీ దాడి వీరభద్రరావు : ఇంత అడిగితే తప్ప సమాధానం రావడం లేదు.

MR. CHIARMAN: The Government is for the people and by the people. That is why, I spontaneously commented.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, మీరు చెప్పకముందే మేము కూర్చుంటాము. ఇంత బాధ్యతాయుతంగా ప్రతిపక్షం ఉన్నప్పుడు ప్రభుత్వం నుండి సరైన సమాధానం రావాలి కదా! చుక్కా రామయ్య గారు.......

శ్రీ డి. శ్రీధర్ బాబు ( మంథని ) : అధ్యక్షా, పెద్దలు,ఈ సభకు చెందిన ప్రతిపక్ష నేత శ్రీ దాడి వీరభద్రరావుగారి సలహాలు, సూచనలు మేము తీసుకోవాలనే ఆలోచనతోనే ఉంటాము. అయితే ఈ రోజు వారు ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. Sir, I am appealing to him that, he has to withdraw through the Chair, "Hon'ble Minister is going on saying for the last ten times". కేంద్ర ప్రభుత్వం నుండి consent వచ్చిన తరువాత మా కంట్రిబ్యూషన్ పరంగా తీసుకోవలసిన నిర్ణయాన్ని మేము వెనువెంటనే తెలియజేస్తామని మంత్రిగారు ఇప్పటికే పదిసార్లు చెప్పారు. మరి ఆ విధమైన సమాధానం చెబుతున్నప్పటికీ కూడా ప్రభుత్వం పై బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు. ఇంతవరకూ ఎప్పుడూ ఆ విధంగా జరగలేదు. వారు చాలా strong statement ఇవ్వడం జరిగింది. దానిని విత్‌డ్రా చేసుకోమని నేను కోరుతున్నాను. అన్ని తరాల వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం మంత్రిగారు చెబుతున్నప్పటికీ వారు ఈ విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదు.

శ్రీ చుక్కా రామయ్య : ఈ మౌనం దేనికి సూచకమో నాకర్థం కావడం లేదు. ఈ సభలో నిమ్స్ ఆసుపత్రి విషయమై రోశయ్య గారు హామీ ఇచ్చారు. సంవత్సరం గడిచింది. ఇంతవరకూ ఏమీ జరగలేదు. మంత్రిగారిని సమాధానం అడిగితే దాటవేస్తున్నారు.

డా. డి.ఎల్ రవీంద్రారెడ్డి : అధ్యక్షా, దానిమీద ఎన్క్వైరీ జరుగుతోంది. స్పెసిఫిక్‌గా the Government of Andhra Pradesh, through the Principal Secretary, Medical, Health & Family Welfare Department had addressed to the Government of India for sanction of Rs. 192.22 Crores. పదిశాతం ఎక్స్‌పెండిచర్ ఎక్కువ ఉన్నా భరిస్తామని మేము ఉత్తరం వ్రాశాము. We are sincere in our efforts. మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ విధంగా ఉన్నదో, ఇప్పుడు ఏ విధంగా ఉన్నదో మీరు ఒకసారి నీలోఫర్ ఆసుపత్రి చూడండి. చాలా చక్కగా ఉన్నది. బెడ్ స్ట్రెంగ్త్ సమస్య ఉన్నది. అందుకోసం మేము నేషనల్ రూరల్ హెల్త్ మినిస్టరు నిధులతో మరియు రాజీవ్ ఆరోగ్యశ్రీ కంట్రిబ్యూషన్‌తో 450 పడకల రాజీవ్ ఎమర్జెన్సీ వార్డును పూర్తి కావస్తున్నది. అప్పుడు మొత్తం వెయ్యి పడకలు ఉన్నట్లు అవుతుంది. We are making every effort to improve the standards in the Hospitals. నేషనల్ స్టేటస్ కోసం మా అంతట మేము ప్రయత్నిస్తూ భారత ప్రభుత్వం యొక్క సహాయాన్ని కూడా అడిగాము.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ! ఇన్‌సాల్వెంట్ అనే పదం చాలా పెద్దది. మనం ఎప్పుడోగానీ వాడము. ప్రపంచం మునిగి పోతున్నప్పుడు వాడతాము that is why, I spontaneously commented.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఎందుకో నేను అంగీకరించలేకపోతున్నాను. ఇన్‌సాల్వెంట్ అయిపోయే సిగ్నల్స్ ఈ ప్రభుత్వం ఇస్తోంది.

(అంతరాయం)

చిన్న పిల్లల తాలూకు విషయం చాలా ముఖ్యమైనది. మేము ఇందులో దీనిపై ఒక రిలీఫ్, రెమిడీ కోసం ప్రశ్న వేయడం జరిగింది. ఇదే ప్రశ్నను మేము సమాచార హక్కు కింద వేసి సమాధానం తెలుసుకోవచ్చు, కానీ సభలో అడిగేదెందుకు? మంత్రిగారు ఏదైనా ప్రత్యేకించి చెబుతారు,దీనికి ఏదైనా పరిష్కారం చూపిస్తారు అనే కదా! కానీ, ఆయన అన్నింటికీ నో సార్, నో సార్ అంటే ఎలా? మొదట మినిస్టరు గారు కన్సెంట్‌కు పంపించారా అంటే లేదని అన్నారు. అది కూడా పంపలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉన్నది కాబట్టే నేను ఇన్‌సాల్వెంట్ అనే పదం వాడవలసి వచ్చింది. ఇప్పటికీ నేను దాని మీదే స్టాండ్ అయి ఉన్నాను.

డా. డి.ఎల్. రవీంద్రరెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు గతంలో మంత్రిగా పనిచేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇన్‌సాల్వెంట్స్‌ను ప్రకటించి ప్రతిరోజు ఓవర్ డ్రాఫ్ట్‌కి వెళ్లేవారు. మేము ఇంతవరకూ ఒక్క ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్లలేదు.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

సార్, ఇందులో సమస్య పదిశాతం కంట్రిబ్యూషన్ కాదు సార్. Some of the proposals are pending with the Government of India. కాబట్టి నేను పర్స్యూ చేసి తప్పకుండా తెప్పిస్తామని సభ ద్వారా చెబుతున్నాను. నీలోఫర్ ఆసుపత్రిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లాలనే దిశగా ప్రయత్నం ప్రారంభమయింది. దానిని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలనే రోశయ్యగారి ప్రయత్నం వల్ల ఈ స్థాయి వరకూ వచ్చింది.

ఉ. 10.40

**<u>రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, అజీజ్‌నగర్‌లోని 145 ఎకరాలు ప్రభుత్వభూమి విక్రయం</u>**

ప్రశ్న నెం. 5400 (102)

సర్వశ్రీ
ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి , పొగాకు యాదగిరి, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన రెవిన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రంగారెడ్డి జిల్లాలోని అజీజ్‌నగర్, మొయినాబాద్ మండలాలలో వున్న 145 ఎకరాల అసైన్డ్ భూమిని పట్టాదార్లు తహసీల్దారు అనుమతితో విక్రయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు ప్రభుత్వ భూమిని హైదరాబాదు రేసింగ్, పోలో క్లబ్‌కు విక్రయించడానికి జిల్లా కలెక్టరు ఆక్షేపణ తెలిపినప్పటికీ, సంబంధిత ఆర్‌డిఓ ఇటీవలే తహసీల్దారు ఉత్తరువులను ఖాయపర్చిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఆర్‌డిఓపై, భూమిని తిరిగి స్వాధీనపరుచుకోవడానికి తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస, పట్టణ భూ గరిష్ఠ పరిమితి శాఖ మంత్రి
(శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి )

(అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(Sri Ibrahim Bin Abdullah Masqati)

جناب ابراہیم بن عبداللہ مسقطی: عالی جناب چیرمین صاحب! ابھی ہمارے منسٹر صاحب نے تینوں سوالوں کا جواب نہیں میں دیا ہے۔ میرے کہنے کا مقصد یہ ہے کہ ہمارے منسٹر صاحب کو یہ بات معلوم نہیں ہوگی یا ان کے عہدیداروں نے ان کو معلوم نہیں کرایا ہوگا۔ صاحب یہ اتنی بڑی زمین ہے تقریباً 145 ایکڑ کی جس کی قیمت 20 کروڑ کی ہے اس کو tahsildar نے بیچ دیا۔

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి ( కళ్యాణదుర్గం ) ః సార్, ఒక్క నిముషం, నాకు ఉర్దూ అర్థం కావడం లేదు, దయచేసి మీకు తెలుగు వస్తుంది కదా, తెలుగులో మాట్లాడండి.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి (హైదరాబాద్ ) ః మీరు మాట్లాడితే, మాకు అర్థం అవుతుంది, మేము మాట్లాడితే, మీకు అర్థం కాకపోతే ఎలా, తెలంగాణా జమానాలో ఉర్దూ, తెలుగు రెండూ కూడా నేర్చుకోవాలి సార్. మీరు ఇన్ని దినాల నుంచి హైదరాబాదులో ఉంటున్నారు, ఉర్దూ నేర్చుకోకపోతే ఎలా సార్? మాకు చాలా సిగ్గుగా ఉన్నది?

మిస్టర్ ఛైర్మన్ ః మస్కతి గారు, మీరు తెలుగు మాట్లాడతారని చెప్పారు... తెలుగు కూడా బాగా మాట్లాడుతున్నారు.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి ః సార్, మేము తెలంగాణాలో ఉన్నాము, దానికోసం నేను తెలుగు నేర్చుకున్నాను. సార్, ఆయన కూడా తెలంగాణాలో ఉన్నారు కదా, ఆయన కూడా ఉర్దూ నేర్చుకోవాలి. ఇక్కడ ఉర్దూ ఎక్కువగా నడుస్తుంది. మీ ఊర్లలో కూడా ఉర్దూ నడుస్తుంది. ఎక్కడ తురక వాళ్లు ఉంటారో, అక్కడల్లా ఉర్దూ నడుస్తుంది.

(సభలో సభ్యుల నవ్వులు)

సార్, తెలుగులో మాట్లాడాలంటే, ఎక్కడైనా తప్పులు వస్తాయేమోనని గుబులు పడుతున్నాను, అంతకన్నా ఏం లేదు, ఆయనకు ఉర్దూ ఎలానో, నాకు తెలుగు అలానే.

(సభలో నవ్వులు)

(Sri Ibrahim Bin Abdullah Masqati)

جناب ابراہیم بن عبداللہ مسقطی: چیرمین صاحب! میرے بولنے کا مقصد یہ ہے کہ زمین بیچ دی گئی اور خریدنے والے نے ہائکورٹ سے اسٹے آڈر لے کر آیا، اسٹے کے اندر یہ لکھا گیا کہ RDO جو فیصلہ کریگا جب تک ہم اسٹے دیتے ہیں۔ اس کے بعد یہ RDO صاحب نے 12-09-2010 میں آڈر دیا کہ زمین اس خریدنے والی کو دے دی گئی۔ اگر یہ آڈر کی کاپی منسٹر صاحب کے پاس نہیں ہے تو میں ان کو دے سکتا ہوں، اس کے بعد یہ زمین خریدنے والے کے حوالے کر دی گئی لیکن کلکٹر صاحب نے کہا کہ یہ غیر قانونی حرکت ہوئے ہے یہ زمین کو واپس لے لینا چاہئے۔ یہ دونوں tahsildar اور RDO نے مل کر کروڑ ہا روپے کی جائیداد کو بیچ ڈالا۔ ہوسکتا ہے کہ حکومت کے علم میں یہ بات ہوگی مگر اس کو avoid کرتے ہوئے تمام سوالات کے جوابات نہیں کہہ کر اڑا دیا۔

నేను మీతో ఏం ఉదారీ చేస్తున్నానంటే, ఇందులో ఇంత కుంభకోణం ఎందుకు జరిగింది? ఇందులో ఎవరు మింగేశారు, ఇది హైకోర్టులోకి కూడా వెళ్ళింది, ఆర్డీఓ ఆర్డరు ఇచ్చారు, దాని నెం. కూడా ఉంది, 1-2-09 / 2010 ఆయన ఇచ్చారు, ఇందులో భూమిని వాపసు తీసుకోమని కలెక్టరు ఆర్డరు ఇచ్చారు, కానీ ఇందులో ఏమీ చెయ్యలేదు, అలాగే పెండింగులో పెట్టేశారు. ఈ హుకూమత్ మనది, మన ప్రాపర్టీని ఇలా పోగొడితే ఎలా, కొంచెం మీరు జాగ్రత్తగా చూసుకోవాలి.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ( హైదరాబాద్ ) ః అధ్యక్షా, మంత్రిగారికి ఉర్దూ అర్థం కాలేదు కాబట్టి, కొంచెం క్లియర్‌గా చెపుతాను. గౌరవ సభ్యులు మస్కతి గారు, ఇందులో నేను కూడా సిగ్నేటరీగా ఉన్నాను కావున మాట్లాడతాను. రంగారెడ్డి జిల్లాలో అజీజ్‌నగర్, మెయినాబాద్ మండలాలలో వున్న 145 ఎకరాల అసైన్డ్ భూమిని పట్టాదార్లు తహసీల్దారు అనుమతితో విక్రయించిన విషయం వాస్తవమేనా అని అంటే మంత్రిగారు లేదని చెప్పారు. కానీ, అధ్యక్షా, ఇది వాస్తవం. అప్పుడు ఉన్న తహశీల్దారు, డిప్యూటీ స్పెషల్ కలెక్టరు ఆయన పేరు ఫణి కుమార్ అని కూడా ఉంది. ఆ రకంగా ఆయన ఆదేశాలు నెం. డి 1-2-09 / 2010లో జారీ చేశారు. ఇంత పెద్ద ఎత్తున అసైన్‌మెంట్ లాండును అమ్ముకోవడం, ఇందులో పెద్దల అండదండలు, సినీ ప్రముఖుల అండదండలు ఉన్నాయి. వీళ్ళ ప్రెషర్‌తోనే అధికారులు ఈ తతంగాన్ని చేశారు. కాబట్టి, దీనిపైన సభా సంఘం వేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, మీరు ఒకసారి ప్రశ్నను చూసినట్లయితే, Whether it is fact that 145 acres of assigned land in Aziznagar and Moinabad Mandals of Ranga Reddy District has been sold out by Pattadars with the permission of Tahsildar? దీనికి సమాధానం ఏం చెప్పాలి, అందుకని నో అని చెప్పాను. రెండవది కూడా చూడండి – Whether it is also a fact that concerned R.D.O. recently confirmed the orders of Tahsildar, though the District Collector objected for the sale of said Government land to Hyderabad Racing and Polo Club ? అది కూడా కాదన్నాను, సో, నా సమాధానంలో వాళ్ళు అడిగిన ప్రశ్నకు సమాధానం వచ్చింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఒకసారి దీని పూర్వాపరాలు చూసినట్లయితే, 146 ఎకరాల భూమిని 38 మంది పేదవారికి అసైన్ చేసిన మాట వాస్తవమే, అది కూడా సుమారు 1961వ సంవత్సరం ప్రాంతాలలో జరిగింది. ఆ తరువాత, 1966వ సంవత్సరం నుండి, 1990వ సంవత్సరం వరకు 112 ఎకరాల భూమిని ఈ అసైనీస్ అమ్మేశారు. దానికి తహశీల్దారు పర్మిషన్ ఏమీ లేదు. ఈ విషయం తెలిసిన తరువాత మొయినాబాద్ తహశీల్దారు వాటిని 2002వ సంవత్సరంలో రెజ్యూమ్ చేయడం జరిగింది. అందులో 14 మంది 112 ఎకరాల

భూమిని కొన్నవారు ఉన్నారు. ఇందులో హైకోర్టులో సుమారు 48 ఎకరాలకు సంబంధించి కేసు పెండింగ్‌లో ఉంది. ఇందులో 12 ఎకరాలకు సంబంధించిన ఇద్దరి భూములు, జాయింట్ కలెక్టరు వద్ద పెండింగులో ఉంది. పై భూములను కొన్న వారిలో మరో ఇద్దరికి సంబంధించిన భూమి చేవెళ్ళ ఆర్‌డివో దగ్గర పెండింగులో ఉన్నాయి. ఆర్‌డిఓ గారు తహశీల్దారు ఆర్డర్స్‌ని కన్‌ఫర్మ్ చేశారన్నారు, కానీ ఆయన చేయలేదు. తహశీల్దారు ఏదైతే లాండును రెజ్యూమ్ చేసి ఉన్నారో, అది తప్పని, ఎవరైతే పిటీషన్ దార్లు భూమిని కొన్నారో, అది వారికే చెందాలని, ఆర్డర్ ఇచ్చారు. అది తెలిసిన వెంటనే కలెక్టరు తహశీల్దారుకు, ఇది కరెక్టా, కదా అని ఒకసారి ఆయనను వెరిఫై చేయమన్నారు. ఇది misrepresentation of the facts. ఇది ఆర్‌డివో దగ్గరకు వెళ్ళిందని తెలుసుకుని, తహశీల్దారే రంగారెడ్డి జాయింట్ కలెక్టరు దగ్గర అప్పీల్ చేశారు. రంగారెడ్డి జాయింట్ కలెక్టర్, ఈ 12 ఎకరాలకు సంబంధించి స్టే కూడా ఇవ్వడం జరిగింది. ఈ 146 ఎకరాల భూమికి సంబంధించి, టోటల్‌గా 55 ఎకరాల 34 కుంటలు ఈ నాటికీ ప్రభుత్వ ఆధీనంలోనే ఉంది. 33 ఎకరాల భూమి అసైనీల దగ్గర, మరో 72 ఎకరాలు లిటిగేషన్లలో అంటే హైకోర్టులో గానీ, జాయింట్ కలెక్టరు దగ్గర, ఆర్‌డిఓ దగ్గర ఉంది. కాబట్టి జ్యుడీషియల్‌లో కానీ, ఖ్వాసి జ్యుడీయల్ ఏదైతే ఉందో, I assure the Hon'ble Members that we will see the Government lands which were assigned to the poor, ఆ భూములన్నీ ప్రొటెక్ట్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

## ప్రైవేటు పాఠశాలల్లో డొనేషన్ల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం. 5411 (103)

గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలోని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు వసూలు చేస్తున్న డొనేషన్లను క్రమబద్ధీకరించడానికి ఏవేని నిబంధనలు వున్నాయా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి; నియమాలను ఉల్లంఘించిన ఆయా పాఠశాలలపై నమోదు చేసిన కేసుల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రి (శ్రీ కె. పార్థసారధి)

(అ) అవునండీ.

(ఆ) (అ) 1983, ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థల (అడ్మిషన్ల క్రమబద్ధీకరణ, క్యాపిటేషన్ ఫీజు నిషేధం) చట్టంలోని 5వ విభాగం ఏదేని క్యాపిటేషన్ ఫీజు వసూలును నిషేధిస్తున్నది.

(ఆ) 2009, బాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కూడా క్యాపిటేషన్ ఫీజు వసూలును నిషేధిస్తున్నది.

(ఇ) నియమాల ఉల్లంఘనకు సంబంధించి ఎటువంటి సంఘటనులు నివేదించబడలేదు.

ఉ.10.50

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు ( హైదరాబాద్ ) ః సర్, మంత్రి గారు సమాధానం చెబుతూ, ఒక చట్టం వుంది, అందులో the Section 5 of the A.P. Education Institution Regulation of Admission and Prohibition of Capitation Fee Act, 1983 prohibits collection of any Capitation Fee అని చెప్పారు. మనకు ఒక చట్టం వున్నప్పటికీ దానిని ఎందుకు ఉపయోగిరిచడం లేదని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు ముఖ్యంగా హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో ఎన్నో స్కూల్స్ వున్నాయి. ఈ స్కూళ్ల యాజమాన్యాల వారు విద్యార్థుల తల్లితండ్రులపై విపరీతమైన వత్తిడి తీసుకొచ్చి డొనేషన్లు వసూలు చేస్తున్నారు. కొన్ని స్కూల్స్‌లో అయితే, ఉదాహరణకు, లిటిల్ ఫ్లవర్స్, ఆల్ సెయింట్స్, సెయింట్ ఆన్స్ వంటి మిషనరీ పాఠశాలల్లో అయితే కె.జి. క్లాసుకు అడ్మిషన్ స్టేజ్‌లో లక్ష నుంచి రెండు లక్షల రూపాయల మేరకు డొనేషన్లు అడుగుతున్నారు.

అంత అమౌంట్ దేనికని అడిగితే, బిల్డింగ్ ఫండ్ అని, కంప్యూటర్ ల్యాబ్ ఫండ్ అని, కంప్యూటర్ ఫీజు అని, ఐఐటి ఫౌండేషన్ కోర్సుకని చెప్పి పేరెంట్స్ మీద వత్తిడి తీసుకొస్తున్నారు. ఇన్ని చట్టాలు మనకున్నప్పటికీ పాఠశాలల యాజమాన్యాల వారు ఓపెన్‌గా డొనేషన్లు వసూలు చేస్తున్నారు. ఇంతకు ముందు అడ్మిషన్స్ టైమ్‌లో, ఒక స్కూల్‌లో సుమారు 2, 3 సెక్షన్లు వుండి, 30 నుంచి 40 మంది విద్యార్థులు వరకూ వుండేవారు. కాని ఈ రోజు ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్, జి, హెచ్ వరకూ సెక్షన్లు పెరుగుతున్నాయి. దాని వల్ల తరగతిలోని విద్యార్థులకూ ఇబ్బందే, ఆ టీచర్‌కూ ఇబ్బందే.

మనకు ఇన్ని చట్టాలు వున్నప్పటికీ ఎందుకు అమలు చేయలేకపోతున్నారు ? అడ్మిషన్ అయిన రెండు మూడు నెలలకు అడ్మిషన్ ఫీజని, ట్యూషన్ ఫీజని, అమౌంట్స్ పెంచుకుంటూ పోతున్నారు. అదే కాకుండా టీచర్స్ బర్త్‌డే అని, బ్రదర్స్ బర్త్‌డే అని వసూలు చేసి, బర్త్‌డేలు సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ రకమైన విధానం వల్ల మిడిల్ క్లాస్ పేరెంట్స్‌కు చాలా ఇబ్బందికరంగా వుంది. ఇక ట్రాన్స్‌పోర్ట్ విషయానికి వస్తే, పేరెంట్స్ తమ పిల్లల్ని ఆటోలో పంపితే నెలకు రూ.500 అవుతుంది. కాని స్కూల్ బస్సులో పంపితే నెలకు రూ.1500 కాని, రూ.2000 కాని వసూలు చేస్తున్నారు. స్కూల్ ట్రాన్స్‌పోర్ట్ తప్పనిసరని చెబుతున్నారు. పైగా ఆ స్కూల్ బస్సులు కండిషన్‌లో వుండడం లేదు. పిల్లల లైఫ్ డేంజర్‌లో వుంటోంది. వీటినన్నిటినీ మానిటర్ చేయడానికి ఒక బాడీని రూపొందించే ప్రయత్నం చేస్తారా ? ఇందులో డిఇఒ గారిని ఇన్‌వాల్వ్ చేయవద్దు. ఎందుకంటే, వారికి పరిపాలనాపరమైన సమస్యలు ఎక్కువగా వుంటాయి కాబట్టి any body should monitor all these aspects. దాని గురించి ఆలోచన చేస్తుందా ఈ ప్రభుత్వం ?

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు( కృష్ణా, గుంటూరు ) ః 2009 లో ఐఏఎస్ ఆఫీసర్స్ లవ్ అగర్వాల్ కాని, లేక నవీన్ మిట్టల్ కాని ఫీజులకు సంబంధించి ఒక కమిటీని వేసారు. ఆ కమిటీ చేసిన సిఫిర్సులు ఏమిటి, వాటిని సభ ముందుంచాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ ( మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ) ః ఈ సభలోనే గతంలో చాలా సార్లు హామీ ఇచ్చారు, కాని అవి అమలు జరగలేదని అందరికీ తెలుసు. కాని సమాధానంలో ఉల్లంఘన ఏమీ లేదని అంటే ఎట్లా ? ఎక్కడో మారు మూల వుండే స్కూల్‌కు మనం పదిమందిమి సడెన్‌గా వెళదాము. అడ్మిషన్ కావాలని అడుగుదాము. మంత్రి గారిని కూడా రమ్మనండి, మేమూ వస్తాము. అడ్మిషన్‌కు బహిరంగంగా డొనేషన్ అడగకపోతే చూడండి. మన వెంట మీడియాను కూడా తీసుకువెళదాము. మరి అటువంటి పాఠశాలల యాజమాన్యాల మీద మీరు చర్యలు తీసుకోవడం లేదంటే, వారితో ప్రభుత్వం మిలాఖత్ అవుతోందా ? మిలాఖత్ లేకపోతే మినాఖత్ చేయండి.

శ్రీ కె. పార్థ సారథి ( పెనమలూరు ) ః గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు చెప్పిన సూచన బాగానే వుంది కాని ఇప్పుడు అకడమిక్ ఇయర్ ఎండింగ్ కాబట్టి ఇప్పుడు వెళితే బాగుండదు.

డా. కె. నాగేశ్వర్ ః హైదరాబాదు సికిందరాబాదు జంట నగరాలలో చాలా స్కూల్స్‌లో అడ్మిషన్లు ఇప్పుడే జరుగుతాయి, ఇంకా జరుగుతున్నాయి.

శ్రీ కె. పార్థ సారథి ః సర్, వారు చెప్పినట్లుగా మాకు మిలాఖత్ ఏమీ లేదు. వారు చెప్పినట్లుగా ఏదైనా డేట్ ఫిక్స్ చేసి వెళదామని అంటే నేను రెడీ.

డా. కె. నాగేశ్వర్ ః మీరు డేట్ ఫిక్స్ చేసుకుని వెళితే వాళ్లు జాగ్రత్తలు తీసుకుంటారు. మనం ఇప్పుడే వెళదాము. మీరు వెళదామంటే నేను ఇప్పుడు రెడీ.

శ్రీ కె. పార్థ సారథి ః సర్, పాఠశాలల్లో అడ్మిషన్లకు సంబంధించి, క్యాపిటేషన్ ఫీజుల నిషేధం గురించి 1983లో ఒక యాక్ట్‌ను తీసుకురావడం జరిగింది. అందులో సెక్షన్ 5 ప్రకారం క్యాపిటేషన్ ఫీజులను నిషేధించడం జరిగింది. అందులో క్యాపిటేషన్ ఫీజులను కాని, లేక ఇంకా ఇతరత్రా ఎటువంటి రూపంలోనైనా డబ్బులు వసూలు చేయకూడదని పేర్కొనడం జరిగింది. దానిని దృష్టిలో వుంచుకుని, విచక్షణా రహితంగా వసూలు చేస్తున్న అమౌంట్స్‌ను కంట్రోల్ చేయడానికి జిఓ నెం.91 ద్వారా మళ్లీ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది.

దాని ప్రకారం ప్రతి జిల్లాలో ఒక కమిటీని వేసి, అందులో జిల్లా కలెక్టర్, డిఇఒ, జిల్లా ఆడిట్ ఆఫీసర్‌లను సభ్యులుగా వేసి, ఆ కమిటీ అనుమతిని ప్రతి పాఠశాలా విధిగా పొందాలనీ, కమిటీ నిర్ణయించిన మేరకు మాత్రమే ఆయా పాఠశాలలు ఫీజులు వసూలు చేయాలని, ఒకవేళ అంత కంటే ఎక్కువగా ఫీజులు వసూలు చేసినట్లయితే ఆ స్కూల్ గుర్తింపు రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అన్ని అధికారాలు వుంటాయని నిర్ణయించడం జరిగింది.

కాని దురదృష్టవశాత్తు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో కోర్టు కేసులు చాలా ఎక్కువ వున్నాయి. ఇది కూడా ఒక కోర్టు కేసు. దీని మీద కోర్టులో స్టే ఇచ్చారు. ఈ కమిటీకి ఎటువంటి పవర్ లేకుండా స్టే ఇచ్చారు. కాబట్టి ఈ నోటిఫికేషను మీద ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేకపోతోంది. 2009లో విద్యా హక్కు చట్టం వచ్చింది. దాని ప్రకారం క్యాపిటేషన్ ఫీజులను నిషేధించడం జరిగింది. క్యాపిటేషన్ ఫీజులను విద్యార్థుల తల్లితండ్రుల

నుంచి వసూలు చేసినట్లయితే, దానికి 11 రెట్లు పెనాల్టీని వసూలు చేసిన వారిపై వేయవచ్చు. తప్పకుండా ప్రభుత్వం దాని మీద చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా వుంది. విద్యా హక్కు చట్టం మీద జిఓ నెం 42 తీసుకొచ్చాము. దాంట్లో కూడా క్యాపిటేషన్ ఫీజులను నిషేధిస్తూ ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. దాని మీద కూడా కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చారు. అందువల్ల ఇందులో ప్రభుత్వం మిలాఖత్ ఏమీ లేదు. మిలాఖత్‌కు అర్థం తెలుసు కాని, మినాఖత్‌కు నాకు అర్థం తెలియదు.

పేదవారికి విద్యనందించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని తీసుకొచ్చి, ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను కల్పించాలనే ప్రయత్నం చేస్తోంది. ప్రతి కార్పొరేటు కాలేజీలో 25 శాతం సీట్లను బలహీన వర్గాలకు, ఇతర అణగారిన వర్గాలకు ఇవ్వాలని ప్రభుత్వ వుద్దేశ్యం . ఈ యాక్ట్ ప్రకారం ప్రతి సంవత్సరమూ స్కూల్స్‌కు ఏదైతే ఒక గవర్నింగ్ బాడీ వుంటుందో, ఆ బాడీ ఈ కమిటీకి ప్రతి నెలా అకౌంట్స్ కూడా సమర్పించాలి. ప్రభుత్వం అన్ని నిబంధనలు ఏర్పరచింది కాని కోర్టు ఉత్తర్వుల వల్ల వాటిపై చర్యలు తీసుకోలేకపోతున్నాము.

గౌరవ సభ్యులు ప్రభాకర రావు గారు మాట్లాడుతూ ఫాదర్స్ డే అని, సిస్టర్స్ డే అని డబ్బులు వసూలు చేస్తున్నారని, స్కూల్ ట్రాన్స్‌పోర్ట్ బాగాలేదని చెప్పారు. ట్రాన్స్‌పోర్ట్ అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువచ్చి, ఏ ఏ స్కూల్స్‌లో నిబంధనల ప్రకారం వెహికిల్స్ లేవో, వాటిని సీజ్ చేయమని చెప్పడం జరుగుతుంది.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు : సర్, , హైదరాబాదు పబ్లిక్ స్కూల్ చాలా మంచి స్కూల్, మన మంత్రి దామోదర్ రాజ నరసింహ గారు చదివిన స్కూల్. టెంత్ క్లాస్ పిల్లలు డ్రగ్స్ తీసుకుంటున్నారని ఈ రోజు పేపర్లో వచ్చింది. ఒక పేరెంట్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి మేనేజ్‌మెంట్ వారు డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారని చెప్పారు. The Hyderabad Public School is one of the important Schools. ఇటువంటి సంఘటనలు అక్కడ జరగడం చాలా విచారకరం, బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ కె. పార్థ సారధి : నేను టివిలో చూసాను. చాలా బాధాకరమైన విషయం . గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నారంటే చాలా విచారకరమైన విషయం . ఇది పోలీసు శాఖకు సంబంధించిన విషయం . అట్లాగని మేము చూస్తూ ఊరుకోము. తప్పకుండా ఆ స్కూల్ మీద విచారణ జరిపించి లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకుని, వారి మీద చర్యలు తీసుకుంటాము. అన్ని స్కూల్స్‌లోనూ ఇటువంటి సంఘటనలు రిపోర్ట్ అవుతున్నాయి కాబట్టి విద్యాశాఖాపరంగా చర్య తీసుకోవడానికి నిబంధనలను రూపొందిస్తాము.

## <u>రాష్ట్రవ్యాప్తంగా కంప్యూటర్‌విద్యను బోధిస్తున్న స్కూల్స్ వివరాలు</u>

L.C.Q.No. 104 ( 5302)

Sri Chukka Ramaiah
Sri Dachuri Rami Reddy
Sri Ponguleti Sudhakar Reddy

Will the Minister for Secondary Education be pleased to state:

a) The number of Educational Institutions in which Computer (ICT) Education is being implemented in the State;

b) Whether the Government has reviewed at any time the way in which ICT Education is being implemented;

c) Whether it has been brought to the notice of the Government that ICT Education is being effectively implemented with Free Software in Government management in the State of Kerala; and

d) The impediments being faced to implement Kerala type of ICT Education policy in our State ?

HON'BLE MINISTER FOR SECONDARY EDUCATION: (SRI K.PARTHASARADHI)

a) 6,300 High Schools.

b) Yes, Sir.

c) No. Sir.

d) Does not arise.

ఉ. 11.00

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మంత్రి గారు ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి చాలా ప్రగతిశీలమైన సంస్కరణలు తీసుకు వస్తున్నప్పుడు నేను ఆశపడి ఈ ప్రశ్న వేశాను. వారి మీద ఏ ఆశలు పెట్టుకుని ప్రశ్నలు వేశానో అవి నీరు గార్చారని మాత్రమే నేను చెప్పగలను. కంప్యూటర్ విద్యను ప్రవేశ పెట్టింది అందరి కంటే మొదట మన రాష్ట్రమే. కానీ ఈనాడు అన్ని రాష్ట్రాల కన్నా గుజరాత్ మొదటి స్థానంలో వుంది. తరువాత హిమాచల్ ప్రదేశ్ రెండవ స్థానంలో ఉంది. తరువాత వారి అనుభవాన్ని చూసి కేరళలో సంస్కరణలు తెచ్చుకుని నాలుగవ స్థానంలోకి వచ్చింది. కంప్యూటర్ విద్యను మొదటగా ప్రవేశ పెట్టింది మన రాష్ట్రంలోనే కానీ అందరి కన్నా వెనుకబడి పోయామనే నా ఆదుర్దా. నేను దానికి కావలసిన alternative document ఇస్తాను. దానిని తీసుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని నేను అడుగుతున్నాను. రెండవ విషయం ఫ్రీ సాఫ్ట్‌వేర్‌ను కూడా మీరు ఉపయోగించుకుని దాన్ని అమలు పరచినట్లైతే, కంప్యూటర్ ట్రైనింగ్ టీచర్లకు మనం రూ.1500 ఇస్తున్నాము. ఇంకా ఎక్కువ జీతం ఇచ్చి విద్యా ప్రమాణాలను పెంచే అవకాశం ఉందని మీరు గుర్తిస్తున్నారా? గుర్తించినట్లైతే దాని గురించి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారా అని నేను అడుగుతున్నాను.

శ్రీ కె.పార్థసారథి : మొదటి ప్రశ్న ఆల్టర్నేటివ్ డాక్యుమెంట్ అని చెప్పారు. రెండవ ప్రశ్న అర్థం కాలేదు.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మన దగ్గర ఇతర రాష్ట్రాల్లో ఫ్రీ సాఫ్ట్‌వేర్ మూవ్‌మెంట్ అని ఒకటి వచ్చింది. వారు ఫ్రీ సాఫ్ట్‌వేర్‌ను సప్లై చేస్తున్నారు. దాన్ని ఉపయోగించుకుని మనం కూడా డబ్బు మిగుల్చుకుని ఆ డబ్బుతో కంప్యూటర్ ట్రైనింగ్ ఇచ్చే వారి జీతాలు పెంచినట్లైతే విద్యా ప్రమాణాల క్వాలిటీ పెంచే అవకాశం ఉంటుందనే మాటను నేను చెప్పదలచుకున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ ఛైర్మన్ : లక్ష్మణరావు గారూ ఇప్పటికే ఉ.11.00 గంటలు దాటింది. మీరు ఒక పద్ధతికి అలవాటు పడితే నేను కూడా ఆ పద్ధతిలోనే ఉంటాను. మిగతా ప్రశ్నలు కూడా ఇంపార్టెంటే కదా!

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు : ఒక్క మాట చెబుతాను సార్. అధ్యక్షా, 6300 పాఠశాలల్లో కంప్యూటర్స్ ఇంట్రడ్యూస్ చేశారు. అందులో పనిచేసే ఇన్‌స్ట్రక్టర్స్‌కు నెలకు రూ.1800 మాత్రమే జీతం ఇస్తున్న మాట వాస్తవ మేనా? దాన్ని పెంచే అవకాశం ఉందా అని నేను తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.పార్థ సారధి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చుక్కా రామయ్య గారు చెప్పినట్లు మా ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలు గానీ, విద్యా ప్రమాణాలు గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ నీరుగార్చము. అవకాశం ఉన్నంతలో విద్యా ప్రమాణాన్ని, విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాం. కంప్యూటర్ ఎడ్యుకేషన్ మొదటగా ప్రవేశ పెట్టింది మన రాష్ట్రంలోనే. మన రాష్ట్రంలో బూట్ (Build Own Operate and Transfer) సిస్టమ్ పద్ధతిలో కంప్యూటర్ విద్యను ప్రవేశ పెట్టాం. మన రాష్ట్రంలో దాదాపు 7 కంపెనీలకు ఈ కాంట్రాక్ట్ ఇచ్చి 7 సంవత్సరాల్లో వాళ్లే మొత్తం ఎస్టాబ్లిష్ చేసే విధంగా కంప్యూటర్ లేబరొటరీస్ కానివ్వండి, కంప్యూటర్స్ కానివ్వండి, కంప్యూటర్ రూమ్సు కానివ్వండి వాళ్లే ఏర్పాటు చేసి, ఫ్యాకల్టీని కూడా వాళ్లే ఏర్పాటు చేసి రన్ చేయవలసిన విధానం మనం అవలింబించాం. ఈ సాఫ్ట్‌వేర్ కోసం టెండర్లు పిలిచి మైక్రోసాఫ్ట్ అధీకృత ఏజెంట్ నుంచి రూ.25 కోట్లతో సాఫ్ట్‌వేర్ కొని ఇంప్లిమెంట్ చేస్తున్నాం. తరువాత 2000 స్కూళ్లల్లో ప్రవేశ పెట్టినప్పుడు సాఫ్ట్‌వేర్‌ను (ఏపిటిఎస్) గవర్నమెంటు సంస్థ నుంచే కొన్నాం. కేరళలో ఎటువంటి మోడల్ తీసుకున్నారో నాకు తెలియదు. నావద్ద ఉన్న సమాచారం మేరకు ఇవన్నీ కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేసిందనేది నా వద్ద ఉన్న వ్యక్తిగత సమాచారం. ఇంకా అఫిషియల్ సమాచారం రాలేదు. ఏదైతే లేబరేటరీస్ గానీ, రూమ్సు ఏర్పాటు చేయడం గానీ, కంప్యూటర్లు కొనడం గానీ అవన్నీ ప్రభుత్వమే చేస్తుంది. మన రాష్ట్రంలో బూట్ సిస్టమ్ పెట్టి మొత్తం ఏడు సంవత్సరాల్లో వాళ్లే ప్రాజెక్టును పూర్తి చేయాలి. పెద్దలు చుక్కా రామయ్య గారు alternative document ఇస్తామన్నారు. వారిచ్చే డాక్యుమెంటు తీసుకుని పరిశీలించి తప్పకుండా దాంట్లో బెటర్ సజెషన్స్ ఉంటే ఇంప్లిమెంట్ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

గౌరవ సభ్యులు లక్ష్మణరావు గారు మాట్లాడుతూ నెలకు రూ.1800 మాత్రమే ఇస్తున్నారని చెప్పారు. ఇది ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది. కానీ ఈ బూట్ సిస్టమ్‌లో ప్రభుత్వం ఫ్యాకల్టీ మెంబర్స్‌కి నేరుగా జీతాలు ఇచ్చేదేమీ ఉండదు. ఏవైతే ఏడు కంపెనీలు కాంట్రాక్ట్ సాధించుకున్నాయో వాళ్లు ఫ్యాకల్టీ మెంబర్స్‌కి ఇవ్వాలి. కాకపోతే వాళ్లు కూడా మినిమమ్ వేజెస్ చట్టాన్ని అమలు చేయాలి కాబట్టి మేము ఆ కంపెనీతో సంప్రదించి వీళ్ల వేతనాలు పెంచడానికి కావలసిన చర్యలన్నీ తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా.కె.నాగేశ్వర్ : సార్, రామయ్య గారు ఫ్రీ సాఫ్ట్‌వేర్ గురించి అడిగారు.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, వారు ఉచితంగా సాఫ్ట్‌వేర్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. మనం ఆ డబ్బును మిగిలించుకుని ఆ టీచర్ల జీతాలు పెంచినట్లైతే క్వాలిటీ విద్య వచ్చే అవకాశం ఒకటి ఉంది. తరువాత బిఎస్సీ కంప్యూటర్స్ పాసైన టీచర్లు కొంత మంది డిఎస్సీలో సెలక్ట్ అయ్యారు. అట్లాంటి వారిని కంప్యూటర్ సర్వీసెస్‌లో ఉపయోగించుకుంటే కంప్యూటర్ విద్యలో ప్రమాణాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి దీన్ని కూడా మీరు గుర్తిస్తున్నారా లేదా అని అడుగుతున్నాను.

డా.కె.నాగేశ్వర్ : అధ్యక్షా, ఇంతకు ముందు మంత్రి గారు చెప్పారు, మేము రూ.25 కోట్లు చెల్లించి మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ వాడుతున్నాం అని. భారతదేశంతో సహా చాలా దేశాల ప్రభుత్వాలు ఫ్రీ సాఫ్ట్‌వేర్‌కు షిఫ్ట్ అవుతున్నాయి. ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్‌లో ఫ్లెక్సిబులిటీ ఎక్కువ ఉంటుంది. నేను మా ఇంట్లో కంప్యూటర్ లో కూడా ఫ్రీ సాఫ్ట్‌వేర్‌ను వాడుకుంటున్నాను. చాలా దేశాలు, చాలా ప్రభుత్వాలు మారుతున్నాయి. ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్‌లో మనకు ఖర్చు ఉండదు. ఖర్చు తగ్గిపోతుంది. మ్యానోవర్‌బులిటీ తక్కువ ఉంటుంది., ఫ్లెక్సిబులిటీ ఎక్కువ ఉంటుంది. మీరు ఒక కమిటీని వేయండి. విద్యా శాఖే కాదు, రాష్ట్ర ప్రభుత్వ ఆపరేషన్స్ మొత్తాన్ని ప్రొప్రయిటరీ సాఫ్ట్‌వేర్ నుంచి ఫ్రీ సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్‌కు షిఫ్ట్ అయితే బాగుంటుంది. మంత్రి గారు ఈ టెక్నాలజీ మీద మరింత అధ్యయనం పెంచుకోవడానికి ఒక కమిటీ వేయమని చెప్పండి. మంత్రి గారిని ఇప్పుడే చెప్పమని అనడం లేదు. దయచేసి దీని మీద ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ వేయండి. మా సూచన ఎంతో ప్రయోజన కరం.

MR.CHAIRMAN: I am not allowing Ramaiah garu, మీరు డాక్యుమెంటు ఇచ్చినప్పుడు క్షుణ్ణంగా మాట్లాడవచ్చు. ఇప్పుడేమి మాట్లాడతారు?

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మంత్రి గారు రూ.25 కోట్లు ఖర్చయింది అని చెబుతున్నారు. బూట్ కంపెనీ వాళ్లు మాకు డబ్బు రాలేదని అంటుంటే మీరు రూ.25 కోట్లు ఇచ్చామని అంటున్నారు.

శ్రీ కె.పార్థసారధి : అధ్యక్షా, మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్‌ను ఆరెంజ్ బైట్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మైక్రోసాఫ్ట్ అధీకృత డీలర్ దగ్గర మేము సాఫ్ట్‌వేర్ కొన్నాం. ఏడు కంపెనీలు ఏవైతే ఉన్నాయో ఆ కంపెనీలు ఈ బూట్ సిస్టమ్‌ను రన్ చేస్తున్నాయి. సభ్యులు ఫ్రీ సాఫ్ట్‌వేర్ అన్నారు. తప్పకుండా అది బెటర్‌గా ఉంటుందనుకుంటే మాకు ఎటువంటి అభ్యంతరం ఉండక పోవచ్చు. తప్పనిసరిగా ఒక కమిటీ వేసి దాని ఉపయోగాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

అధ్యక్షా, మొన్న మన హౌస్‌లో ఇంటర్, టెన్త్ పరీక్షలు చక్కగా నిర్వహించాలని యునానిమస్‌గా ఒక తీర్మానం చేశారు. దానికి ప్రత్యేకంగా ప్రభుత్వం తరఫు నుంచి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మీ అందరి సహకారంతో ఇంటర్ పరీక్షలన్నీ సజావుగా జరుగుతున్నాయి. ఇక ముందు కూడా సజావుగా జరిపిస్తారని మనవి చేస్తూ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

మిస్టర్ ఛైర్మన్ : రోశయ్య గారూ మీరు కూడా ఒక మాట చెప్పండి.

డా.కె.రోశయ్య ( నామినేటెడ్ ) : అధ్యక్షా, అదృష్టవశాత్తూ తీర్మానం చేసిన రోజు నేను కూడా సభలో వున్నాను. ఆ డ్రాఫ్టింగ్ నేను కూడా చూచాను. చాలా సంతోషం. ఇలాంటి మంచి వాతావరణం వస్తే రాష్ట్ర భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుంది. పిల్లల భవిష్యత్తును గురించి అందరం ఆందోళన చెందుతున్నాం. వారి ఆందోళనను దృష్టిలో పెట్టుకుని ఈ తీర్మానం చేయడం జరిగింది. కనుక ఈ సభా తీర్మానాన్ని ప్రభుత్వం గౌరవించి అదే రకంగా నడుస్తున్నందుకు చాలా సంతోషం.

ఉ.11-10

**పొలంబడి కార్యక్రమం సక్రమ అమలు**

Question No.105(5057)

Sarvasri Kandula Lakshmi Durgesh Prasad, Gundumala Thippe Swamy and Gidugu Rudra Raju, M.L.Cs.,

Will the Minister for Agriculture be pleased to state;

a) Whether it is a fact that polambadi programme pertaining to crop cultivation method is not being properly implemented in the State:

b) If so, the reasons therefore and the details of the funds released and the programmes taken up under the said scheme; and

c) The measures being taken to effectively implement the said scheme ?

HON'BLE MINISTER FOR AGRICULTURE: (Deputized SRI D.SRIDHAR BABU)

a) No Sir,

b) The following releases and expenditure particulars are made under various schemes during 2010-11.

(Rs. In lakhs)

| Sl.No. | Scheme | Release (Rs.) | Expenditure (Rs.) |
|---|---|---|---|
| 1. | Work Plan (Rice) | 321.25 | 308.19 |
| 2. | ISOPOM MAIZE | 105.53 | 102.93 |
| 3. | ISOPOM PULSES | 7.88 | 7.74 |
| 4. | ISOPOM (OIL SEEDS) | 226.81 | 226.81 |
| 5. | MM II COTTON | 76.59 | 76.59 |
| 6. | NSP | 84.98 | 84.98 |
| | Total: | 823.04 | 807.24 |

c) For effective conduct of Polam Badi programme the extension functionaries i.e., Assistant Directors of Agriculure, Mandal Agricutural Officers and Agriculture Extension Officers are conducting the programme at Division and Mandal levels in each season. The following measures are also taken for effective implementation of the scheme.

1) Pre-seasonal refresher Training course cum Workshop was organized at State level for Mater trainers on 16-17$^{th}$ June, 2010.

2) The Master trainers conducted refresher training to the Assistant Director of Agirculture, Mandal Agricultural Officers and Agriculture Extension Officers at district level during months of June and July, 2010.

3) For effective monitoring of the programme and timely inspection of Polambadi at District levels, the Deputy Directors of Agriculture/Assistant Director of Agriculture, One Agricultural Officer and one Senior Assistant to monitor the programme in the district.

4) For effective monitoring of the programme and timely inspection of Polambadi at District levels, the Deputy Directors of Agriculture/Assistant Directors of Agriculture are allotted 2-3 Divisions/Sub-Divisions.

5) Suitable guide lines for implementing the programme has been communicated to all the districts Joint Director of Agriculture from time to time.

6) Regular monthly reviews are being conducted at State Level for successful implementation of Polambadi with all District Joint directors of Agriculture.

శ్రీ కె.లక్ష్మీ దుర్గేశ్ ప్రసాద్ (తూర్పుగోదావరి) ః అధ్యక్షా, పొలంబడి కార్యక్రమం అనేది చాలా వినూత్నమైన కార్యక్రమం. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలోని రైతులకు విజ్ఞానాన్ని సముపార్జించి, అధిక దిగుబడి సాధించడానికి చేసే ప్రయత్నంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటికి కూడా పై స్థాయిలో జరుగుతున్న ఆలోచనా విధానం గానీ, కార్యక్రమాల రూపకల్పన గానీ కింది స్థాయిలోకి వెళ్లకపోవడం, క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ధిదారులైన రైతులకు చేరకపోవడం వలన రైతులు పొలంబడి తాలూకు ప్రయోజనాలను ఉపయోగించుకోలేకపోతున్నారనేది వాస్తవమా, కాదా? రెండోది, ఈ మధ్య కాలంలో రైతులకు, అధికారులకు మధ్య సరైన సంబంధాలు లేకపోవడంవలన పిఠాపురం నియోజకవర్గంలోని సుమారు 800 ఎకరాలలో, నత్రజని ఎక్కువగా వాడడంవలన పంట నాశనమైన మాట వాస్తవమా, కాదా? పొలంబడి కార్యక్రమాలు కింది స్థాయిలో అమలు కావడంలేదనేది వాస్తవమా, కా దా? ఈ విషయాల గురించి తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్‌బాబుః అధ్యక్షా, గౌరవసభ్యులు దుర్గేశ్ గారు మాట్లాడుతూ పొలంబడి వినూత్నమైన కార్యక్రమని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టి సాగులో గానీ, రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించడానికి, రైతులను చైతన్యపరచే కార్యక్రమాలలో భాగంగా దేశంలోనే మన రాష్ట్రం ముందు భాగాన ఉంది. గత ఆరు సంవత్సరాల కాలంలో చూస్తే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానంగా సాగు విషయానికి సంబంధించి క్షేత్ర స్థాయిలో రైతులకు ఉపయోగపడే ప్రధానమైన కార్యక్రమంగా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం అమలును చూస్తే 2003-04 సంవత్సరలో రాష్ట్రంలో 4800 మెట్రిక్ టన్నుల పెస్టిసైడ్స్ మన రైతులు వినియోగిస్తే, ప్రస్తుత సంవత్సరంలో పెస్టిసైడ్స్‌ను చాలా తక్కువ స్థాయిలో ఉపయోగించే విధంగా అవగాహన తీసుకరావడంతోబాటు దానిని 855 మెట్రిక్ టన్నులకు తగ్గించడం జరిగింది. దానిలో భాగంగానే ఈరోజు పెస్టిసైడ్స్ వినియోగం తగ్గించడంతోబాటు సాగు చేసే ప్రతి ఎకరానికి దిగుబడి వ్యయం తగ్గించడానికి పొలంబడి కార్యక్రమం బాగా ఉపయోగపడింది. ఈ విషయాలు ఎందుకు చెబుతున్నానంటే 2008-09 సంవత్సరంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఎకరానికి 3,599 రూపాయలు సాగు వ్యయం తగ్గించడం జరిగింది. 2009-10 సంవత్సరంలో రూ.3836/-లు అధికంగా రైతులకు ప్రతి ఎకరానికి వచ్చే ఏర్పాట్లు జరిగాయి. 2010-11 సంవత్సరంలో ఖరీఫ్ పూర్తి అయి రబీ సీజన్ కూడా మొదలైన తరుణంలో ఇప్పటివరకు మాకు అందిన గణాంకాల ప్రకారం ఎకరానికి రూ.3750/-లు ప్రయోజనం అందించడం జరిగింది. పొలంబడి కార్యక్రమంలో రైతులకు అయ్యే వ్యయాన్ని అనగా పెస్టిసైడ్స్ విషయంలో గానీ, పంట దిగుబడిలో గానీ, పంట ఉత్పత్తిలోగానీ బాగా ఉపయోగపడింది. ఆ విషయాన్ని గౌరవ సభ్యులు కూడా ఒప్పుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. వారు చెప్పినట్లుగా, పిఠాపురం నియోజకవర్గంలో నత్రజని ఎక్కువ స్థాయిలో ఉపయోగించడం ద్వారా పంట పొలాలు పాడయ్యాయని చెప్పారు. ఆ విషయమై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, లోపం ఏ కోణంలో జరిగినా, పొలంబడి కార్యక్రమంలో భాగంగా ఏమైనా తప్పు జరిగిందా, క్షేత్ర స్థాయిలో ఉన్న ఇబ్బందులను కూడా తెలుసుకొని ఇంకోసారి అలా జరగకుండా ఉండే విధంగా చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. పొలంబడి కార్యక్రమంద్వారా రైతులకు లాభం కలిగించే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని తెలియజేస్తున్నాను. ఇలాంటి సందర్భాలలో వారడిగిన ప్రశ్నలకు సమాధానం మేమెంత చెప్పినా గానీ పొలంబడి విషయంలో ఎఫెక్టివ్ మానిటరింగ్ గురించి చెబుతున్నాను. పొలంబడి ద్వారా వ్యవసాయపరంగా జరుగుతున్న కార్యక్రమాల మేం పూర్తిగా అధికార యంత్రాగాన్ని పెంపొందించేందుకు ప్రయత్నం చేశాం. వ్యవసాయ శాఖలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను పూర్తి స్థాయిలో నియమించడంతోబాటు పూర్తిగా క్షేత్రస్థాయిలో అవసరమైన సిబ్బందిని నూటికి నూరు శాతం నియామకం చేసి

రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేసిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విషయాలతో బాటు ఇంకా ఏమైనా సలహాలు, సూచనలు చేసినా, సాగుబడి పెంచడానికి, సాగు ఖర్చులు తగ్గించడానికి సభ్యులు మంచి సూచనలు చేస్తే వాటిని కూడా పరిశీలిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.తిప్పేస్వామి ( అనంతపుర్ ) : అధ్యక్షా, పొలంబడి కార్యక్రమం చాలా చక్కటి కార్యక్రమం. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా గత కొన్ని సంవత్సరాలనుంచి క్షేత్ర స్థాయిలో అవసరమైన సిబ్బందిని భర్తీ చేశారు. ఆదర్శ రైతులను నియమించడంతోబాటు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను కూడా భర్తీ చేశారు. కానీ రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమాలు చక్కగా రూపొందించి సదుద్దేశంతో చేస్తున్నారు కానీ అందుకు అనుగుణంగా ప్రీట్రైనింగ్ అనగా శిక్షణ నిర్వహిస్తామని చెబుతున్నారు కానీ, ఇదంతా హైదరాబాదుకు మాత్రమే పరిమితమవుతున్నది. నేను ఒక రైతుగా చెబుతున్నాను. ఈ శిక్షణ తరగతులను, వర్క్‌షాపులను హైదరాబాదులో పెడుతున్నారు గానీ క్షేత్ర స్థాయిలో వాటిని నిర్వహించడంలేదు. ఆ తరగతులలో తెలియజేసేది రైతాంగానికి అందడంలేదు. రాష్ట్ర స్థాయిలో ఏమేమి వర్క్‌షాప్స్, శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారో వాటిని గ్రామ స్థాయిలో, క్షేత్ర స్థాయిలో రైతులకు అందే విధంగా చేయండి. అప్పుడే రైతులు మంచి ఫలితాలు పొందుతారు. తద్వారా అధునాతన టెక్నాలజీని, విధానాలను, పద్ధతులను పాటించి మన రాష్ట్ర రైతులు ఎక్కువ దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి క్షేత్ర స్థాయిలో బాగా అమలుజరిగేటట్లు మానిటరింగ్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి (గుంటూరు ) : అధ్యక్షా, పొలంబడి కార్యక్రమంలో ఎక్కువ ఉత్పత్తి సాధించాలనే ధ్యేయంతో చెబుతున్నాం గానీ రసాయనిక ఎరువులు, పురుగు మందులు విరివిగా వాడడంవలన భూమి నిర్జీవమై, నిర్వీర్యమైపోయి కొన్ని సంవత్సరాల తర్వాత సాగుకు పనికిరాకుండా పోయే పరిస్థితి వస్తుంది. దానిగురించి రైతులకు సేంద్రీయ ఎరువుల వాడకం గురించి అలాగే ఎకోలాజికల్, బయోలాజికల్ బ్యాలెన్స్ పోగొట్టుకొన్న ఈ సమయంలో మనం వాటి వాడకాన్ని తగ్గించడానికి సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవాలి. కర్నూలు జిల్లాలో ఒక మహిళ పంచకవి పేరుమీద పురుగుమందును తయారుచేసి చుట్టుపక్కల పది గ్రామాలలో పురుగుమందులు వాడకుండా పంచకవినే వాడే విధంగా నిర్ణయించుకున్నారు. అలాగే హార్వెస్టింగ్ గురించి కూడా పొలంబడిలో ప్రవేశపెట్టవలసిన అవసరముందని కోరుతున్నాను. మంత్రిగారు ఈ విషయాలపై తీసుకోబోయే చర్యలు చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.లక్ష్మీ దుర్గేశ్ ప్రసాద్: అధ్యక్షా, ఇక్కడ ఎందుకు ఈ ప్రశ్న పదే పదే అడగవలసి వస్తుందంటే సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్‌లో మనం కింది స్థాయిలోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది. కానీ కింది స్థాయిలో చేయవలసిన కార్యక్రమాలను అధికారులు చేయడంలేదు. అది చాలా స్పష్టంగా కనపడుతున్నది. ఆశయం, ఆలోచన మంచిదే, కానీ ఆచరణలోకి తీసుకెళ్లలేకపోతున్నాం. ఆచరణలోకి తీసుకరావడానికి మరింత సమర్థవంతంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయగలమా? బడులలో డ్రాపవుట్స్ పెరిగినట్లు పొలంబడిలో కూడా డ్రాపవుట్స్ పెరిగిపోయాయి. ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్‌లో అవగాహన సదస్సులు ఏర్పాటుచేయవలసిన బాధ్యత ఉంది. అలాగే పొలంబడిలో కూడా డ్రాపవుట్స్ తగ్గించేందుకు దృష్టి సారించాలని కోరుతున్నాను.

ఉ.11.20

శ్రీ డి.శ్రీధర్‌బాబు : అధ్యక్షా ! గౌరవ సభ్యులు సర్వశ్రీ తిప్పేస్వామి, కృష్ణారెడ్డి, దుర్గేష్‌గార్లు వారి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ రోజు గౌరవ సభ్యులు తిప్పేస్వామిగారు మాట్లాడుతూ కేవలం రాష్ట్ర స్థాయిలో ప్రీ సీజనల్ పునశ్చరణ కార్యక్రమం భాగంలో శిక్షణకోర్సు వర్క్‌ను కేవలం హైదరాబాద్‌కు పరిమితం చేశామన్న మాట వాస్తవం కాదు అది సత్యదూరమైంది. మాస్టర్ ట్రైనీస్ ఎవరైతే ఉంటారో వారితోపాటు ప్రతి సంవత్సరం జిల్లా స్థాయిలో వ్యవసాయ సంచాలకులతోపాటు మండల వ్యవసాయ విస్తరణఅధికారులకు, శిక్షకులకు పునశ్చరణ శిక్షణ నిర్వహిస్తున్నారు. వీరితోపాటు ఆదర్శ రైతులను ఒక ప్రొఫెషనల్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా తయారుచేయడానికి పూర్తి స్థాయిలో ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అయినప్పటికీ, ఇంకా మెరుగైన రీతిలో వారి ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతోంది. కృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ ఈ రోజు ఫర్టిలైజర్స్ ఎక్కువగా ఉపయోగిస్తున్నారని అన్నారు. దానిని మేము కూడా ఒప్పుకుంటున్నాము. రైతాంగ సోదరులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంబించే ఆలోచన చేయాలనే ఉద్దేశ్యంతో చాలా పెద్ద స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాము. అలాగే పొలంబడితోపాటు రైతు చైతన్య యాత్రలు, ఇతర ఎక్స్‌టెన్షన్ సర్వీసుల ద్వారా, రీసెర్చ్ యాక్టివిటీని కేవలం లేబరేటరీకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నందువల్ల కొద్దిపాటి మార్పు వస్తున్నప్పటికీ, ఇంకా మెరుగైన మార్పు రావాలని కోరుతున్న వారిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ డిపార్టుమెంట్ వారు ముందుంటున్నారు. అయినప్పటికీ ఫర్టిలైజర్స్ ఉపయోగం ఎక్కువగా చేస్తున్నమాట వాస్తవమే. ఫర్టిలైజర్స్ తక్కువస్థాయిలో ఉపయోగించాలని, లేకపోతే రాబడితోపాటు పంటపొలాలకు ఏ విధమైన ఇబ్బందులు వస్తాయో తెలియజేస్తున్న కార్యక్రమంలో గౌరవ ప్రతిపక్ష సభ్యులు వారి పాత్రను కూడా ఉపయోగించుకోవాలి. ఫర్టిలైజర్స్ విషయం రాగానే ప్రతిపక్ష సభ్యులవారు కూడా ఫర్టిలైజర్స్ అందుబాటులో ఉండాలని పెద్ద పెద్ద నిరసనలు, ధర్నాలు చేస్తున్నారు. అలాగాకుండా రైతులను ప్రోత్సహించే దిశలో వారి ప్రయత్నాలు ఉండేలా చూడాలని, దీనిపై ఆలోచన చేయాలని వారిని కోరుతున్నాము. బయో ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ ఉపయోగించే కార్యక్రమంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుండి ఇంకా పెద్ద స్థాయిలో క్రింది వరకు కూడా తీసుకెళ్ళడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వీటితోబాటు బయో ఏజంట్స్, నీమ్ ఆయిల్ ఉపయోగించే విషయంలో రైతాంగ సోదరులకు అవగాహన పెంచే కార్యక్రమం చేస్తున్నాము. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేబడుతున్న ప్రధాన కార్యక్రమమైన సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను క్రింది స్థాయిలో తీసుకువెళ్తున్నప్పటికీ ఇంకా ఎక్కువ స్థాయిలో కాన్సంట్రేటెడ్ వే లో తీసుకువెళ్ళాల్సిన అవసరం ఎంతైనా ఉంది కనుక అలా తీసుకెళ్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాము. అలాగే పిఠాపురం దగ్గర ఒకటి, రెండు గ్రామాలకు చెందిన రైతాంగ సోదరులు నైట్రోజన్‌ను పెద్ద స్థాయిలో ఉపయోగించడం జరిగిందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఇది కేవలం పొలంబడికి మాత్రమే సంబంధించినదైతే అంత పెద్ద స్థాయికి సాగులోకి వచ్చేది కాదు. ఇది పొలంబడికి సంబంధించిన అంశంగా కాకుండా దానిపై తప్పకుండా పరిశీలన చేసి సవరణ చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: **LCQ Nos. 5342 (106)** and **5271 (107)** are postponed at the request of the Members. Now, we will take Question No. 108.

శ్రీ రఘువీరా రెడ్డి : అధ్యక్షా ! నేను నెం.108 ప్రశ్నకు సమాధానం పంపినప్పుడు పూర్తి సమాచారం ఇవ్వలేకపోయాము. తరువాత సమాధానాన్ని కొంచెం సవరించాము దయచేసి పెద్దలు దీనిని గమనించాలని కోరుతున్నాము.

బ్రాహ్మణి స్టీలుకు ప్రభుత్వభూమి కేటాయింపు

ప్రశ్న నెం.108 (5240)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు
శ్రీ జల్లి విల్సన్
ఎం. ఎల్.సి.లు.,

**గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస, పట్టణ భూ గరిష్ఠ పరిమితిశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

ఎ) కడప జిల్లాలోని జమ్మలమడుగులో స్టీలు ప్లాంటును నెలకొల్పడానికి అనేక ఎకరాల ప్రభుత్వ భూమిని మెస్సర్స్ బ్రహ్మణీ స్టీల్ కంపెనీకి ప్రభుత్వం కేటాయించిందనే విషయం వాస్తవమేనా ; అయితే, ఆ వివరాలేమిటి?

బి) సదరు కంపెనీ, స్థానిక ప్రజలు ఉపాధి పొందే అవకాశం లేకుండా ప్లాంటు నిర్మాణాన్ని నిలిపివేసిందనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ;

సి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ;

డి) ప్రభుత్వ రంగంలో స్టీలు ఫ్యాక్టరీని నిర్మించడానికి ఏదేని ప్రతిపాదన వున్నదా ?

## గౌరవనీయ రెవిన్యూ, సహాయ మరియు పునరావాస శాఖా మంత్రి
## (శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి )

ఎ) అవునండీ. 8-6-2007 తేదీగల రెవిన్యూ (అసైన్. IV) శాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం. 785 ద్వారా, ఎకరా ఒక్కింటికి రూ. 18000-00 విలువ చెల్లింపుపై 10,760 ఎకరాల 66 సెంట్ల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని మెసర్స్ బ్రహ్మణీ ఇండస్ట్రీస్ లిమిటెడుకు కేటాయించడమయింది. 9-6-2007 తేదీన భూమి వాస్తవిక స్వాధీనతను అప్పగించడమయింది.

బి) తాత్కాలికంగా పని ఆగింది.

సి) పరిశ్రమ శాఖ pursue చేస్తోంది.

డి)	అట్టి ప్రతిపాదనలేవీ ప్రభుత్వం దగ్గర లేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా ! ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్.

MR. CHAIRMAN : That is why, I have admitted.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : పర్మిట్ చేశారు కానీ, లాటరీ తీసినా సీరియల్‌లో 20 రోజులు, 40 రోజులలో ఎప్పుడో ఒకప్పుడు రావాలి కదండీ, రావు. దురదృష్టవశాత్తు మా క్వశ్చన్స్ ఎప్పుడూ లాస్టే వస్తుంది. I don't want to comment it again. Whatever it is, ఇంపార్టెన్స్‌ను బట్టి అప్పుడప్పుడు ఛాన్స్ ఇస్తున్నారు, ఇందాక కూడ ఇచ్చారు. దయచేసి మళ్ళీ ఇమ్మని కోరుతున్నాము. ఇది బ్రాహ్మణీ స్టీల్స్‌కు సంబంధించిన అంశం. ఔట్ సైడ్ అండ్ ఇన్‌సైడ్ ది హౌజ్ ఇది మంచి డిస్కసింగ్ పాయింట్. బ్రాహ్మణీ స్టీల్స్ వారు ఎకరం రూ.18000 చొప్పున 10760 ఎకరాలు కొన్నారు. ఇవాళ వర్కు ఆగిపోయింది. టెంపరరీగా ఆగింది అంటున్నారు. దయచేసి కరెక్టు చేసినందుకు సంతోషమే. టెంపరరీ అని ఎవరు చెప్పారు? మీరిచ్చినటువంటి దాంట్లో డిపాజిట్స్ ఎక్కడుంది? కొన్ని లక్షల టన్నుల ఖనిజాన్ని అక్కడ నుండి చాలా వరకు లిఫ్ట్ చేశారు. దీనివల్ల అక్కడ రోడ్లు పాడయ్యాయని ఈ హౌజ్‌లో కూడ డిస్కస్ చేశాము. ఫ్యాక్టరీ పెట్టడానికైనా అక్కడ ఓర్ ఎంతవరకు మిగిలిందో తెలియదు. ఇది కేప్టివ్ మైన్ అంటున్నారు. కేప్టివ్ మైన్ అనే పేరు మీద ఆ మైన్‌ను ఫ్యాక్టరీ పెట్టడానికి ఉపయోగించుకోకుండా దొడ్డిదారిన టన్ను రూ.పదివేలు, రూ.పదిహేనువేల చొప్పున అమ్ముకోవడంతో కొన్ని వేల కోట్ల రూపాయలయ్యింది. ఆ డబ్బు ఎట్లా చిలవలు పలవలుగా ఉందో ఇప్పుడు అన్ని స్టోరీస్ తెలుస్తాయి.

MR. CHAIRMAN : Please put your supplementary now.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా ! సప్లిమెంటరీ రావాలంటే ఇవన్నీ తెలియాల్సిన అవసరం వస్తోంది. నేను ఎవరి పేర్లు కూడ చెప్పడానికి ఇష్టపడడం లేదు. దీనిని ప్రత్యేకంగానే చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే మంత్రిగారు కూడా అదే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందనేది నా అభిప్రాయం. పేద వాడికి ఎకరం ఇమ్మంటే ఇవ్వలేరు. ఎక్కడైనా ఆక్రమిస్తే కేసులు పెడ్తారు. పట్టాలిమ్మంటే ఇవ్వరు. ఇళ్ళు కాల్చేశారు. లేకపోతే కోర్టులలో వ్యవహారం చేస్తారు. ఇన్ని ఎకరాల భూమి బ్రాహ్మణికి ఇచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అయ్యి అయిదవ సంవత్సరం వస్తోంది. 2008లో రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేస్తున్న తరుణంలో ఆ శంకుస్థాపన ప్లాట్‌ఫాం మీదనే ఎవరికైతే మీరు భూమి ఇచ్చారో వారు ''మేము ఇక్కడ ఫలానా అప్పుడు ఫ్యాక్టరీలో ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తాం, పదివేల ఉద్యోగాలిస్తాం, లక్ష మందికి ఇన్‌డైరెక్టు ఎంప్లాయిమెంట్ ఇస్తామని, ఇంకా ఏదో చాలా యాక్టివిటీస్ చేస్తాం, స్వర్గాన్ని దింపిస్తామని'' చెప్పారు.

MR. CHAIRMAN : Please put your supplementary. It is already 11.30 a.m.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా! ఇవాళ అక్కడేమీ జరగలేదు. ఏ పర్పస్ కోసం భూమి తీసుకున్నారో దాని కోసం వినియోగించబడలేదు, ఉద్యోగాలు ఇవ్వలేదు. కేప్టివ్ మైన్‌గా అక్కడున్నటువంటి ఓర్ ఉపయోగించుకోలేదు. ఇవాళ దానిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. మీరు ఇచ్చినటువంటి పర్పస్ నెరవేర్చకుండా దుర్వినియోగం చేయడానికి allow చేస్తున్నారు. ఏదో కొంచెం తాత్కాలికంగా పని ఆగిందంటున్నారు. ఏమి ఆన్సర్ అది. నాకు తెలిసినంతవరకు దాని నుండి ఎన్ని సంవత్సరాలకు

బయటపడాలో? మీ సెంట్రల్ గవర్నమెంట్ వారే తరువాత అనేక విధాలుగా నోటీసులిస్తున్నారు. నాలుగు సంవత్సరాలైనా ఫ్యాక్టరీ పెట్టే పర్పస్ ఎప్పుడైతే నెరవేర్చలేదో ఆ భూమి ఎందుకు వెనక్కు తీసుకోవడంలేదు? తీసుకోవడానికి ఇష్టపడడం లేదా ? లేక దానిని ముట్టుకోవడానికి మీకేమైనా భయమా? వివరాలు చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూస్తున్నారు. Very much pertinent about this. ఈ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే ఈ భూమిని వాపస్ తీసుకోవాలి. అది అట్లానే ఉంది, బాగానే ఉందని, ఏం కాలేదని మళ్ళీ చెప్పడం న్యాయం కాదు. వాళ్ళు ఎంప్లాయిమెంట్ ఇవ్వకుండా మోసం చేశారు. వారిపై చీటింగ్ కేసు పెట్టాలి. అక్కడి నుంచి ఖనిజాన్ని లిఫ్ట్ చేసి, దుర్వినియోగం చేసి, లక్షల టన్నులు అమ్ముకున్నపుడు దానిని వెనక్కు తెప్పించుకోవడానికి గానీ, లేకపోతే రాయల్టీ వసూలు చేయడానికి గానీ మీరు ఏం ప్రయత్నం చేస్తున్నారో దయచేసి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సరైన రిప్లై ఇవ్వమని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టర్ గారూ..

ఉ.11.30

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవి చేసేదేమిటంటే మొదటి ప్రశ్న మాత్రం రెవెన్యూ డిపార్టుమెంటుకి సంభందించినటువంటి ప్రశ్న. మిగిలిన 3 ప్రశ్నలు పరిశ్రమశాఖకు సంబంధించినటువంటివి. పరిశ్రమలశాఖకు సంబంధించిన మంత్రిగారు మిగిలిన 3 ప్రశ్నలకు సమాధానం ఇస్తారు. ల్యాండుకి సంబంధించి నేను మనవి చేసేదేమిటంటే, ల్యాండు మీద ఏమీ pledge చేయలేదు. ఒక ప్రాథమిక సమాచారం ఇవ్వాలనేటువంటి ఉద్దేశంతో I am trying to share with the Hon'ble Member. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారు ఇచ్చినటువంటి ఇన్ఫర్మేషన్ ఏమిటంటే, రూ.1350 కోట్లు అక్కడ ఇప్పటికే ఇన్వెస్ట్ చేశారనీ, కాంపౌండు వాల్ నిర్మించారని. స్ట్రక్చర్స్ కూడా అక్కడ చాలామటుకు జరిగినాయని, చైనా నించి మిషనరీని కూడా ఇంపోర్టు చేసుకున్నారని. ఎలక్ట్రిసిటీ, వాటర్ కూడా అక్కడవరకువచ్చిందని. కానీ తాత్కాలికంగా ఆపడానికి కారణం అక్కడ ఎస్కవేషన్ ఆగిపోయింది. దీనికి సంబధించినటువంటి, ఎంఒయు చేసుకున్నటువంటి విషయం, between M/s Brahmani Steels Ltd and the Industries Department దీనికి సంబంధించినటువంటి వివరాలు రేపు ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు ఇస్తారు. భూమి మాత్రం అన్యాక్రాంతం కాలేదు. భూమి pledge చేసి ఏమీ తీసుకోలేదు. ఎంఓయులో కూడా 10 సంవత్సరములో ఇది పూర్తి చేస్తామనే నిబంధన కూడా ఉంది. ఇండస్ట్రీస్ మినిస్టర్ సమాధానం చెపుతారు. But, one thing I can assure the Hon'ble Members, ఇది ఏ ఉద్దేశ్యానికైతే ఇచ్చి ఉందో ఆ ప్రాంతంలో వేల మందికి ఉద్యోగావకాశాలు కావాలి, ఆ ప్రాంతం అభివృద్ధి కావాలనే లక్ష్యంతో, దీనిని పర్స్యూ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఒక బ్యాంకుకి గవర్నమెంటు ఇచ్చినటువంటి ల్యాండుని మార్టిగేజ్ చేసి రూ.350 కోట్లు తీసుకున్నట్లుగా మాకు సమాచారం ఉంది. తరువాత మరొక బ్యాంకు నుంచి రూ.100 కోట్లు తీసుకోవడానికి ఎల్ఓసి కూడా పొందారు. మొత్తం రూ.450 కోట్ల రూపాయలు. అంటే రూ.20 కోట్లు గవర్నమెంటు కి పే చేసి మొత్తం ల్యాండు తీసుకున్నారు. అలాగే సుమారు 3000 ఎకరాలని Airport కోసమని చెప్పి ల్యాండు ఎలాట్ చేయడం జరిగింది. Airport, స్టీల్ ప్లాంట్ రెండూ కూడా 2008 కల్లా కంప్లీట్ చేస్తామని చెప్పడం, ఎంఒయులో కూడా అదేవిధంగా ఉండడం జరిగింది. ఈ రెండూ ఎంఓయు ప్రకారంగా

మెటీరియలైజ్ అవ్వలేదు. 2008 లో పూర్తి చేస్తామన్నారు, తరువాత 2009 అన్నారు అప్పుడు కూడా అవ్వలేదు. మూడు డేట్లు ఇచ్చారు ఈ మూడు డేట్స్ లో కూడా ఫెయిలై వర్కు ఆపుచేశారు. ఉన్నటువంటి టెంపరరీ ఉద్యోగస్తులను కూడా రిమూవ్ చేయడం జరిగింది. కొత్త ఎంప్లాయిమెంటు లేదు. తరువాత దాన్ని జిందాల్ కంపెనీకి అమ్మకానికి పెట్టారు. జిందాల్ కంపెనీతో టెర్మ్స్ కుదరక లక్ష్మీ మిట్టల్‌తో, అమ్మకానికి నెగోషియేట్ చేశారు. ఈరోజు జర్మనీ కంపెనీతో నెగోషియేట్ చేయడం జరుగుతుంది. గవర్నమెంటు ఇచ్చినటువంటి ల్యాండుని ఆ పర్పస్‌కి ఉపయోగించుకోకుండా తిరిగి రియల్‌ఎస్టేట్‌కి అమ్మేటటువంటి ప్రయత్నం చేస్తున్నారు. దీనిని అరికట్టవలసిన పరిస్థితి ఉంది. వాళ్ళు చేయలేకపోతే ల్యాండు ఎలాట్ చేసింది రెవెన్యూ డిపార్టుమెంటు కాబట్టి ఎప్పుడైతే వాళ్ళు ఫెయిల్ అయ్యారో వేరే వాళ్లకి అమ్మేటటువంటి పరిస్థితి లేకుండా తిరిగి స్వాదీనం చేసుకోవాలి. తరువాత ఎవరైనా, ఏ కంపెనీ వాళ్ళయినా వచ్చి అలాట్‌మెంటు కోసం అడిగితే అప్పుడు ఇవ్వండి. ల్యాండు మార్టిగేజ్ చేసినట్టుగా మాకు సమాచారం లేదని మంత్రిగారు చెప్పారు. ఎంఒయులలో కూడా వాళ్ళు మార్టిగేజ్ చేసుకోవచ్చని condition allow చేస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరమైనటువంటిది. మొత్తం లోన్లు తెచ్చుకొని దాన్ని అమ్మేటటువంటి ప్రయత్నం చేయడం, చాలా అడ్వాన్‌టేజ్ తీసుకున్నారు. ఆర్థికంగా లాభపడడం కోసం చేస్తున్నారు తప్ప పరిశ్రమలు పెట్టడం కోసం కాదు. అన్ని రకాలుగా violate చేశారు కాబట్టి మీరు ఈ స్టీల్‌ప్లాంటుకి, airport కి కేటాయించినటువంటి ల్యాండుని రెండిటినీ కూడా రద్దుచేస్తారా లేదా ? తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందా?

MR. CHAIRMAN: I am not allowing anybody. I have allowed the Leader of Opposition….. Still the question was allowed.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, పెద్దలు అపోజిషన్ లీడర్లు లేవనెత్తినటువంటి అంశము, భూమి మార్టిగేజ్ చేయబడింది అని. నా దగ్గర ఉన్నటువంటి ఇన్ఫర్మేషన్ ప్రకారం మార్టిగేజ్ చేయలేదు. నేను ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్టుమెంటు, అడ్మినిస్ట్రేషన్ నుంచి తెప్పించుకున్నటువంటి ఇన్ఫర్మేషన్ ప్రకారం ల్యాండు మార్టిగేజ్ చేయలేదు. ల్యాండు వేరేవారికి అమ్మే అవకాశం లేదు. అటువంటివి అనుమతించడం జరగదు. ఏ పర్పస్ కోసమైతే ఈ ల్యాండు అలోకేట్ చేయబడిందో దానికే ఉపయోగించాలని క్లియర్‌గా నిబంధన కూడా వుంది. 2008 పూర్తి అవుతుందనే విషయంలో I will have to verify. ఇప్పుడు పూర్తి వివరాలు లేవు. 2007 లో వాళ్లకు భూమి ఇస్తే 2008 లోనే దీనిని ప్రారంభం చేస్తాము, ప్రొడక్షన్ తీసుకువస్తాము అంటే నాదగ్గర అటువంటి ఇన్ఫర్మేషన్ లేదు, కానీ నాకున్న బేసిక్ ఇన్ఫర్మేషన్ They have obtained all the licences. అందుకోసం కన్‌స్ట్రక్షన్ స్టార్ట్ చేశారు. ఇంతవరకు రూ.1350 కోట్లు పెట్టారు. కానీ airport కి సంబంధించి 4000 ఎకరాల భూమి అని చెప్పారు. దానికి వాళ్ళు లైసెన్సులకి సంబంధించి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్సుల కోసం చూస్తున్నారు. The rest of the things మరొక సారినేను వారిని కోరేదేమిటంటే, భూమి అన్యాక్రాంతం కాకుండా చూసేటటువంటి భాద్యత రెవెన్యూ డిపార్టుమెంటుది. దీనికి తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇండస్ట్రీ విషయంలో ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు రిప్లై ఇస్తారు.

MR. CHAIRMAN: He is very clear that the land cannot be divided. Mr Jupudi Prabhakara Rao garu, please put your question….

SRI PUVVADA NAGESWARA RAO: Sir, if I am not satisfied, I have to tell you and you will have the remedy for it.

MR. CHAIRMAN: but, I am satisfied with his reply.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, మీకు ఆవేదన కలగాలనే అభిప్రాయంతో కాదు. There is a procedure. అ ప్రొసీజర్‌ని ఫాలో కమ్మని చెపుతున్నారు. మరిన్ని విషయాలు అడగడానికి మాకు అవకాశం ఇవ్వడంలేదు. టైం అయిపోయింది. I know the difficulties. మీరు సభని నడపాల్సిందే, నడిపించడానికి మేము సహకరించాలి. కానీ ఆంధ్రదేశ ప్రజలందరూ కూడా చూస్తున్నారు. What we are doing exactly, here is a case. గవర్నమెంటుని చీట్ చేసి వేల కోట్ల రూపాయలు సంపాదించుకోని, ఎంప్లాయిమెంటు జరగలేదు, మళ్ళీ మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఉ.11.40

ప్రభుత్వం ఇచ్చిన భూమి వేరే వాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుంది. ఫ్యాక్టరీ పెడతానన్న వాళ్లు ఇప్పుడు థర్డ్ పార్టీతో మాట్లాడుకుంటున్నారు. అక్కడకు లక్ష్మి మిట్టల్ గారు వచ్చి వెళ్లారు. వాళ్లతో మాట్లాడుకొని వేరే రకంగా డబ్బును దానిలో డంప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటి వరకు ప్రహరీ గోడ తప్ప ఏ రకమైన నిర్మాణాన్ని చేపట్టలేదు. వాళ్లు రూ.300కోట్లు ఖర్చు పెట్టారో లేక రూ.1300 కోట్లు ఖర్చు పెట్టారో మాకైతే తెలియదు. యాక్చ్యువల్‌గా, ఫ్యాక్టరీ స్థాపనకు సంబంధించి ఏ విధమైన పెట్టుబడులు పెట్టలేదు. అక్కడ దుర్వినియోగం జరుగుతుంది కాబట్టి ఆ భూమిని ప్రభుత్వం వెనుకకు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మూడు, నాలుగేళ్లు అయినా ఫ్యాక్టరీని స్థాపించకుండా ఆ భూమిని అలాసే ఉంచారు. ప్రభుత్వం ఇచ్చిన భూమితో అక్కడా, ఇక్కడా పరపతిని సంపాదించుకోవడానికి వారికి అవకాశం ఇస్తే, మరింతగా దోపిడీ చేయడానికి, మోసం చేయడానికి ఆస్కారం ఉంది. ఇప్పటికైనా ఆ భూమిని వెనుకకు తీసుకుంటారా? ఒప్పందాన్ని రద్దు చేసుకుంటారా? లేకపోతే నేను ప్రొటెస్ట్ చేస్తాను. ఒక్క నిమిషంలో మంత్రి గారిని సమాధానం చెప్పమనండి. ఒక్క నిమిషంలో నేను కూడా చెబుతాను. లేకపోతే అప్పటిదాకా నేను వదలిపెట్టను. అల్టిమేట్‌గా ప్రొటెస్ట్ చేయడానికి మాకు అవకాశం ఇవ్వాలి కదా.

మిస్టర్ ఛైర్మన్ : ప్రొటెస్ట్ చేయండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, I am the man. అడుగుతున్నాను కాబట్టి మరొకసారి చెప్పించండి. ప్రభుత్వం ఇచ్చిన భూమిని వెనుకకు తీసుకుంటారా అని అడుగుతున్నాను. మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఫ్యాక్టరీ పెట్టడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. దుర్వినియోగం అవుతుంది కాబట్టి కన్ఫిస్కేట్ చేసి భూమిని స్వాధీనం చేసుకోమనండి. చేసుకుంటామని ప్రభుత్వాన్ని చెప్పమనండి.

MR. CHAIRMAN: I am not allowing, enough is enough. ఇది పరిశ్రమల శాఖకు సంబంధించింది కాబట్టి ఆ శాఖ మంత్రి గారు కూడా ఉన్నప్పుడు చర్చిద్దామని మంత్రి గారే చెప్పారు కదా.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, దీనిపై ప్రభుత్వం నుండి సంతృప్తికరమైన సమాధానం రాలేదు. రూ.350కోట్లు వాళ్లు అప్పు తీసుకున్నారని మాకున్న సమాచారం. మంత్రి గారేమో అటువంటిదేమీ లేదంటున్నారు. దాని మీద ఎగ్జామిన్ చేయాల్సిన అవసరం ఉంది. అమ్మడానికి కూడా వారికి అనుమతి ఇవ్వమని మంత్రి గారు చెబుతున్నారు కాని, అనుమతులను ఇవ్వకుండా ఉండడానికి అవసరమైన చర్యలను ఈ ప్రభుత్వం ఏమీ తీసుకోవడం లేదు. లావాదేవీలు జరుగుతున్నట్లు ప్రతిరోజు వార్తాపత్రికలలో వస్తున్నాయి. ఎవరో

వచ్చి చూడడం, అమ్మకాలు జరగడం ఇవన్నీ కూడా జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అమ్మడానికి వీలు లేదని నిబంధన విధిస్తూ ప్రభుత్వం ఏ రోజు కూడా నోటీసులు జారీ చేయలేదు. ఏ విధమైన చర్యలు ఈ ప్రభుత్వం తీసుకోలేదు. వాళ్లు చేస్తుంది ఏమిటంటే.. కంపెనీ పేరు మార్చకుండా కొంతమంది డైరక్టర్లను మాత్రం డిలేట్ చేస్తుంటారు. కొత్తగా కొంతమంది డైరక్టర్లు వచ్చి చేరుతుంటారు. ప్రభుత్వ రికార్డులలో కంపెనీ పేరు అలానే ఉంటుంది కాని ఓనర్ షిప్ మాత్రం మారిపోతుంది. దీనిని బట్టి పాత కంపెనీయే కదా, కంపెనీ పేరు ఏమి మారలేదనే అభిప్రాయం ప్రభుత్వానికి కలుగుతోంది. కాని, టోటల్‌గా ఓనర్ షిప్ మాత్రం మారిపోతుంది. సేల్ ట్రాన్సాక్షన్స్ జరిగిపోతున్నాయి. లాభాలు సంపాదించుకుంటున్నారు. కాబట్టి ఇటువంటి అమ్మకాలు జరగకుండా ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది? వీటన్నింటి పై డీటైల్డ్‌గా పరిశీలించాల్సిన అవసరం ఉంది. అక్కడ ఏమి పనులు జరిగాయనే దాని మీద మా కంటె రెవెన్యూ మంత్రి గారికే ఎక్కువ తెలుసు. కాకపోతే, మంత్రి గారు అధికారులు పేపర్‌పై వ్రాసి ఇచ్చిన సమాచారాన్ని సభకు తెలియజేస్తారు. మామూలుగా చెప్పమంటే, ఆయన ఇంకా ఎక్కువ చెప్పగలరు. వీటన్నింటిని పరిశీలించడానికి హౌస్ కమిటీని వేయమని కోరుతున్నాము. క్యాప్టివ్ మైనింగ్ క్రింద వాళ్లు ఎంత వాడారు? స్టీల్ ప్లాంట్ అని పేరు చెప్పి మొత్తం క్యాప్టివ్ మైనింగ్‌ను లాగేశారు. రాష్ట్ర ప్రభుత్వం తాలూకు రికమండేషన్స్‌లోనూ, నోట్ ఫైల్ లోనూ, తరువాత కేంద్ర ప్రభుత్వానికి పంపించిన రికమండేషన్స్‌లోనూ, అన్నింటిలో కూడా క్యాప్టివ్ మైనింగ్ కోసమే అనుమతిస్తున్నామని చెప్పడం జరిగింది. అలాగే, మైలవరం ప్రాజెక్టుకు నీటిని కూడా ఇవ్వడం జరిగింది. ఇంత దుర్వినియోగం జరిగిన తరువాత దీనిని లోతుగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. దీనిలో నిజానిజాలను నిగ్గు తేల్చడానికి తగిన అవకాశం ఇవ్వాలనీ, హౌజ్ కమిటీని వేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా..

MR. CHAIRMAN: Seetaramulu Garu, I am not allowing.

శ్రీ యన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు మైన్స్‌కు సంబంధించిన అంశాలను లేవనెత్తారు. వీటికి సంబంధించి పూర్తి సమాచారం రావాలంటే, అర్థవంతమైన చర్చ జరగాలంటే, పరిశ్రమల శాఖకు సంబంధించిన మంత్రి గారు సభలో ఉంటే బాగుంటుంది. అప్పుడే ఫస్ట్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్ వస్తుంది కాబట్టి ఆ విధంగా సజెస్ట్ చేయడం జరిగింది. Even otherwise, it is already posted for tomorrow. ఏ ఉద్దేశ్యం కోసం భూమిని అలాట్ చేయడం జరిగిందో ఆ పర్పస్ కోసమే వాడబడుతుందని మరొకసారి స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఇతరత్రా ఆ భూమి అన్యాక్రాంతమయ్యే సమస్యే లేదు. ప్రజాస్వామ్యంలో ఒక మంత్రిగా సభలో హామీ ఇచ్చిన తరువాత అది ఖచ్చితంగా అమలవుతుంది. ఒకవేళ కాకపోతే సమావేశాలు ఉన్నాయి కాబట్టి అడగవచ్చని గౌరవ సభ్యులకు చెప్పదలచుకున్నాను.

రెండవది, గతంలో విశాఖ పట్టణంలో విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ వచ్చిన తరువాత అక్కడ స్థితిగతులు మారిపోయాయి. అటువంటి పవిత్రమైన ప్రయత్నం అక్కడ చేయడం జరిగింది. అక్కడున్న ఇబ్బందుల జోలికి, ఇతరత్రా ఉన్న విషయాల జోలికి పోదలచుకోలేదు. ఆ ప్రాంతం నుండి వచ్చినటువంటి వారం కాబట్టి మనందరి ప్రయత్నం ఎటు తిరిగినా అక్కడ పరిశ్రమ రావాలి. స్థానికులకు ఉద్యోగవకాశాలు రావాలి. ట్రాన్సాక్షన్స్ జరగాలి. ఆ ప్రాంతం అభివృద్ధి చెందాలి. దాని కోసం మనందరం కలిసి ప్రయత్నం చేస్తే బాగుంటుందని పెద్దలు వీరభద్రరావు గారిని కోరుతున్నాను. As far as the land is concerned, again and again I am assuring that ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో గౌరవ సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, పువ్వాడ నాగేశ్వరరావు, చేరుపల్లి సీతారాములు తమ తమ స్థానాలలో నిలబడి ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

MR. CHAIRMAN : Nageswara Rao Garu, I have allowed you to protest.

(అంతరాయం)

Sri Puvvada Nageswara Rao: Sir, What is this? అర్డర్‌లో మేము లేము. I am under protest. మీతో ప్రొటెస్ట్ చేస్తామని చెప్పాను.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, ప్రొటెస్ట్ చేయమని చెప్పినా చేయలేదు కదా.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మంత్రి గారు అన్సర్ చేస్తున్నారని మీరే చెప్పారు కదా.

MR. CHAIRMAN: He has repeated and you have also repeated.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఏ ఉద్దేశ్యం కోసం భూమిని తీసుకున్నారో ఆ ఉద్దేశ్యం కోసం వాడలేదు. క్యాప్టివ్ మైనింగ్ క్రింద ఉన్నదంతా మైనింగ్ చేశారు. రూల్సును అతిక్రమించారు. వేరే కంపెనీలతో లాలూచి పడి ఆ భూమిని థర్డ్ పార్టీకి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నా, ఈ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కళ్లు ఉండి కూడా చూడడానికి ఇష్టపడడం లేదు. మంత్రిగారికి తెలిసిన సమాచారాన్ని కూడా సభకు చెప్పడానికి ఇష్టపడడం లేదు. అతిక్రమణలను నిజంగా ఆపడానికి ప్రయత్నం చేస్తామని చెప్పడం లేదు. ఈ అంశాన్ని పరిశ్రమల శాఖతో క్లబ్ చేసి సంబంధిత మంత్రి గారు ఉన్నప్పుడు నేను మరల వస్తాను, జాయింట్‌గా చర్చిద్దామని చెప్పమనండి అప్పుడు మేము అంగీకరిస్తాము. అలా కాకపోతే, మేము ప్రొటెస్ట్ చేస్తాము. అవసరమైతే, ముఖ్యమంత్రి గారిని వచ్చి ఆన్సర్ చేయమని చెప్పండి. It is a common responsibility. ఫ్యాక్టరీ పెడితే మా ఏరియా డెవలప్ అవుతుందని మంత్రి గారు అంటున్నారు. మాకు కూడా అభివృద్ధి కావాలని ఉంది కాబట్టే ఫ్యాక్టరీ పెడతామంటే ఆనాడు ఒప్పుకున్నాం. లేకపోతే ఆనాడే అడ్డు చెప్పేవాళ్లం. ఫ్యాక్టరీ పెడతామని చెప్పినటువంటి వ్యక్తి దురదృష్టవశాత్తు చనిపోయారు. ఇప్పుడు అధికార పార్టీలో ఉన్న వారికి దీనిపై ఎవరికి కమిట్‌మెంట్ ఉందో, లేదో అందరికి తెలుసు. రాష్ట్ర ప్రజలను మరొకసారి మోసం చేయడానికి చేసే ప్రయత్నం ఇది. ఈ నెల 29 వ తేదీతో ఈ సమావేశాలు ముగుస్తాయి. మరల వచ్చే సమావేశాల లోపు ప్రభుత్వానికి చాలా ఇబ్బందులు వస్తాయి. Since, the Government is not ready.

MR. CHAIRMAN: I know that task also.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ప్రభుత్వ భూమిని ప్రయివేట్ వాళ్లకు ధారాదత్తం చేయడానికి ప్రయత్నం చేసి, ప్రభుత్వ భూములను రక్షించడానికి తీసుకోవలసిన ప్రయత్నం చేయడం లేదు కాబట్టి, వేల మందికి ఉద్యోగాల కల్పన చేస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా, ఉన్న టెంపరరీ ఉద్యోగులను పీకుతున్నా సరే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది కాబట్టి, నిరసనగా నేను ప్రొటెస్ట్ చేస్తూ, వాకౌట్ చేస్తున్నాను.

(ఆ సందర్భంలో సీపీఐ పార్టీ సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

MR. CHAIRMAN: Seetaramulu Garu, I am not allowing.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మైక్ లేకుండా ఎలా మాట్లాడాలి?

MR. CHAIRMAN: No mike. సీతారాములు గారూ, దీనిలో మీ పేరు లేదు. నాగేశ్వరరావు గారి పేరు ఉంది కాబట్టి ఆయన ప్రొటెస్ట్ చేశారు. ఎల్. ఓ.పీ గారి పేరున్నది.

శ్రీ జూపూడి ప్రభాకరరావు( నామినేటెడ్ ) : అధ్యక్షా, ఇప్పటికి నా ప్రశ్న గురించి మూడు సార్లు లేచి కూర్చున్నాను. ఏమిటి సార్ ఇది?

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, పది వేల మందికి ప్రత్యక్షంగానూ, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగాలు ఇస్తామన్నారు. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ఇచ్చినా పర్పస్ నేరవేరనప్పుడు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. మూడు, నాలుగు సంవత్సరాలు గడచినా పర్పస్ నెరవేరక పోయినా సరైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సుముఖంగా లేదు కాబట్టి నిరసనను తెలియజేస్తూ, వాకౌట్ చేస్తున్నాను.

(ఆ సందర్భంలో సీపీఎం పార్టీ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు గారు సభ నుండి బయటకు వెళ్లిపోయారు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, వీటన్నింటిలో కూడా అధికార దుర్వినియోగం జరిగింది. క్యాప్టివ్ మైనింగ్ మిస్-యూజ్ జరిగింది. భూమిని సరైన విధంగా ఉపయోగించుకోలేదు. వీటన్నింటి మీద లోతుగా పరిశీలన చేయడానికి హౌస్ కమిటీని వేయమని ప్రభుత్వాన్ని కోరాను.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ, హౌస్ కమిటీ వేయడానికి మంత్రి గారు ఒప్పుకోలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకున్నారా? లేదా అనే దాని గురించి చెప్పలేదు. ఆయన యస్ అనలేదు. నో అనలేదు. పెండింగ్‌లో పెట్టారు. పెండింగ్‌లో పెట్టిన దానికి ఒక డెసిషన్ ఇస్తే బాగుంటుంది. హౌస్ కమిటీని వేస్తే, అప్పుడు అందరం వెళ్లి చూస్తాము. దీనిలో ఉన్న అంశాలను పరిశీలన చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి హౌస్ కమిటీని వేయమని చెప్పండి సార్. ప్రభుత్వాన్ని అడగండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఫ్యాక్టరీకి కేటాయించిన భూమికి సంబంధించి ఏ విధమైన అతిక్రమణలు జరగలేదని, అతిక్రమణలు జరగడానికి అవకాశం ఇవ్వబోనని రెవెన్యూ శాఖ మంత్రిగా చాలా కేటగారికల్‌గా సభకు చెప్పడం జరిగింది.

ఉ. 11.50

గౌరవ సభ్యులు మైన్స్‌కు సంబంధించి, ఓబులాపురం మైన్స్ వేరే వాళ్లకు ఇస్తున్నారని అడగడం జరిగింది, అయితే అది ఇండస్ట్రీస్ మినిస్టరుగారైతే సరిగ్గా చెప్పగలుగుతారు. సభ్యులకు సరైన సమాధానం వస్తుందని నేను భావిస్తున్నాను. Let me confine only for the land. ల్యాండ్‌కు సంబంధించి అయితే సభా సంఘం వేయవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. మరి రూ.300, 400 కోట్ల పనికి సంబంధించి ప్రస్తుతం నా దగ్గర సమాచారం లేదు. అలాంటిది ఏదైనా ఉంటే, I will ask my officers to get the detailed information.

శ్రీ దాడి వీరభద్రరావు : దీనిపై హౌజ్ కమిటీని వేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు రాని కారణంగా మా నిరసన వ్యక్తం చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

MR. CHAIRMAN: Jupudi Prabhakar Rao Garu, Please put your question.

<u>రాష్ట్రంలో ఐ ఐ ఐటికి నిధుల కొరత</u>

L.C.Q. No. 5009 (109)

SRI JUPUDI PRABHAKAR RAO,
SRI CHUKKA RAMAIAH, MLCS.

Will the Minister for Higher Education & Technical Education be pleased to state:

a) Whether it is a fact that the IIITs in the State are facing paucity of funds;

b) Whether it is also a fact that the seats in triple ITs are likely to be reduced in the ensuring academic year also; and

c) The steps being taken for the proper maintenance of IIITs?

MINISTER FOR HIGHER EDUCATION AND TECHNICAL EDUCATION
(SRI C. DAMODAR RAJA NARASIMHA)

a) Yes, Sir.

b) No, Sir.

c) Recruitment for teaching faculty positions for engineering program is being done, further action is being taken to speed up the construction of buildings such as academic blocks, boys and girls hostels, engineering departments and to run strong academic program in six disciplines of engineering.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (హైదరాబాద్) ః అధ్యక్షా, డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు మన రాష్ట్రంలో చాలా ప్రెస్టీజియస్‌గా చేపట్టిన కార్యక్రమం ఈ ట్రిపుల్ ఐటి. అయితే, ఇటీవల సీట్ల సంఖ్యను కుదిస్తున్నారు. ఆయా కళాశాలలలో మౌలిక వసతులు ఇవ్వడం లేదు, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం మీద ఆధారపడుతున్నట్లు, కేంద్రం పట్టించుకోకపోవడంతో ఈ పర్పస్ డిఫీట్ అవుతున్నది. నేను మంత్రిగారిని అడిగేదేమంటే ఫ్యాకల్టీలకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వస్తున్నది. కొన్ని కళాశాలలో టీచింగ్ స్టాఫ్ ఉన్నా, సరైన ల్యాబరేటరీలు లేకపోవడం, వాటిని కట్టడం కోసం ప్రయత్నిస్తున్నా ప్రభుత్వం నుండి బడ్జెట్ రావడం లేదు. ఇవన్నీ పత్రికలలో, మీడియాలో వస్తున్న వార్తలు. ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు తెచ్చే కార్యక్రమం ఇది. ఎంతోమంది మేధావులను, ఇంజనీర్లను తయారుచేసే ఈ కళాశాలలపై మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య ః ట్రిపుల్ ఐటి, విద్యార్థుల ఉద్యమంతో వచ్చినదని మనవి చేస్తున్నాను. పేద విద్యార్థులలో ఎన్నో ఆశలు కల్పించిన ఈ ఇనిస్టిట్యూషన్‌కు దళితులు, వెనుకబడిన కులాలవారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంనుండి వచ్చిన విద్యార్థులు ఉన్నారు. ముందు ప్రతి సంవత్సరం రెండువేల మంది విద్యార్థులను తీసుకుంటామని చెప్పి, ఇప్పుడు వెయ్యిమందిని మాత్రమే తీసుకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం యొక్క స్పష్టమైన వైఖరిని తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. వచ్చే సంవత్సరం నుండి రెండువేలమందిని తీసుకుంటారా? తీసుకోరా అనేది తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

రెండవ విషయం ఏమంటే, ఇది మొత్తం ఆరు సంవత్సరాల కోర్సు. ఇప్పటికి మూడు సంవత్సరాల కోర్సు జరిగింది. ఇందుకు సంబంధించి ఎంతవరకూ ప్లానింగ్ జరిగింది? ఎంత సొమ్ము కట్టవలసి ఉన్నది అనే విషయాలను చెప్పవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. దీనిపై రకరకాల వదంతులు వినిపిస్తున్నాయి. మొదటి రెండు సంవత్సరాలు ప్రైవేటు యాజమాన్యంకు ఇస్తున్నారనే విషయం పేపర్లలో వచ్చింది. వాస్తవమేనా? ఒకవేళ అలా జరిగితే మొత్తం స్కీం దెబ్బతింటుంది. ఇది రెండు సంవత్సరాల కోర్సు కాదు. ఆరు సంవత్సరాల కోర్సు. 2 + 4 కోర్సు కాదని నేను మనవి చేయదలచాను.

శ్రీ సి.దామోదర రాజనర్సింహ ( ఆందోల్ ) ః అధ్యక్షా, ట్రిపుల్ ఐటి అనేది చాలా ప్రెస్టిజియస్ ఇన్‌స్టిట్యూషన్. మూడు ప్రాంతాలలో దీనిని మొదలు పెట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టు కాస్ట్ సుమారు రూ.1500 కోట్లు. ఇందులో ఇప్పటివరకూ రూ. 600 కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. కొద్దిగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమే. కానీ అంతార్జాతీయ ప్రమాణాలు కాపాడాలనే ఉద్దేశంతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంప్లీట్ కాని విషయం దృష్టిలో ఉంచుకుని ఈ విధంగా చేయడం జరుగుతోంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తయిన తరువాత సీట్లు పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ప్రైవేటు వారికి హాండోవర్ చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned for 15 minutes Tea Break.

(Then the House adjourned at 11.55 a.m.)

మ. 12.20

(THE HOUSE REASSEMBLED AT 12.20 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, సభలో ఎస్ఎన్క్యూలు, కాల్ ఎటెన్షను, 311 క్రింద కొన్ని ...

మిస్టర్ ఛైర్మన్ : ఈ రోజు క్వశ్చన్ అవర్ సుమారుగా రెండు గంటలసేపు జరిగింది. ఇంకా కాల్ అటెన్షన్ పెట్టుకుంటే, షార్ట్ డిస్కషన్ ఉండదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, సభలో ఎక్స్పీరియన్స్డ్ మెంబర్లు ఉన్నారు, వాళ్లు కొన్ని పద్ధతులు నేర్చుకున్నారు, మీ నాయకత్వంలో మేమందరం పనిచేస్తున్నాము, వీటిల్లో ఏవేవి ఉంటాయో సభ్యులందరికీ అర్థమవుతుంది. సెషన్ అంతా జరిగినా, ఒక్క కాల్ అటెన్షన్ వేయకపోయినా, 311 క్రింద అసలు ఏమీ తీసుకోకపోయినా, మీరు అప్పుడప్పుడు స్పెషల్ మెన్షన్ క్రింద అంటూ ఉంటారు, జీరో అవర్లో మేమంతా మిమ్మల్ని రద్దు చేయమని అన్నా, మీరు నడిపిస్తున్నారు, మాకేమో మొదట్లో కొంత ...

MR. CHAIRMAN : Everybody says that discussions are going on.

SRI PUVVADA NAGESWARA RAO : Yes, discussions are going on మనం ఇక్కడ పనిచేయడానికి వచ్చాము, ఈ హౌస్ బాగా రన్ చేయాలి, ఇందులో బిజినెస్ ట్రాన్సాక్షన్స్ రన్ అవ్వాలి.

MR. CHAIRMAN : You are taking TA, DA. Now, Petition by Seetaramulu Garu.

## పిటీషన్

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, నల్గొండ మండలంలో కేసరాజు పల్లి అనే గ్రామంలో నాటు సారా విపరీతంగా తయారు చేస్తున్నారు. ఆ గ్రామంలో అక్రమంగా బెల్టుషాపులు నడుపుతున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి సారా త్రాగి అనారోగ్యానికి గురై, అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుని, సుమారు 40 మంది వరకు చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారుల వద్దకు తీసుకువెళ్ళినా, ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. 22-11-2010న గ్రామ పంచాయతీ ఒక తీర్మానం చేసింది, ఇందులో అక్రమంగా బట్టీలు పెట్టే వాళ్ళు ఎవరు? అక్రమ సారాను, గుడుంబాను అమ్ముతున్న వ్యాపారులు, అక్రమంగా బెల్టు షాపులు నడుపుతున్న వాళ్లు – వీరందరికీ సంబంధించిన వివరాలను గ్రామ సభలు ఒక తీర్మానం చేసి, దానిని అధికారులకు ఇచ్చినా, వారి మీద ఇంతవరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆ గ్రామంలో నాటుసారా యధేచ్ఛగా తయారు చేస్తున్నారు, అమ్ముతున్నారు. అంతేకాకుండా చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా ఈ నాటు సారా ప్రాకి, చాలా ఇబ్బందికర పరిస్థితులు ఈ గ్రామాలలో ఉంటున్నాయి. కాబట్టి వెంటనే దీనికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. ఈ పిటీషనును నేను తమకు ఇంతకుముందే ఇచ్చేశాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇందులో ఉన్న కన్టెన్షన్ రెండు వాక్యాలు, ఉపన్యాసం ఎక్కువ.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఇది చాలా పెద్ద ఇష్యూ సార్, ఐదు సంవత్సరాలలో 40 మంది చనిపోయారు. సర్కారు మద్యపాన నిషేధం అమలు జరగాలని...

MR. CHAIRMAN : Your petition will be taken-up in the Committee.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, నిరంతరం...

MR. CHAIRMAN : One minute Sir, Item No.II all the papers are deemed to be laid on the Table.

**PAPERS LAID**

1. A copy of the 40th Annual Report of the Andhra Pradesh State Trade Promotion Corporation Limited for the year 2009-2010, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

2. A copy of the Annual Report of the Andhra Pradesh Commission for Backward Classes for the year 2009-2010, as required under Section 15 of the A.P. Commission for Backward Classes Act, 1993.

MR. CHAIRMAN : Item No.III, Short discussion on Prices by Sri Puvvada Nageswara Rao. Let me complete the Agenda by one by one.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ప్రభుత్వం ఎన్ని రకాల చర్యలు చేపట్టినా, నిత్యాజీవితావసర వస్తువుల ధరలు అన్నీ పెరుగుతున్నాయి. ఫుడ్ ప్రొడక్ట్స్ తక్కువయినాయని, కొరత వచ్చిందని, మేము కంట్రోలు చేశాము అన్నారు. మూడు సంవత్సరాల క్రితం గోడౌన్లలో బియ్యము, గోధుమలు పాడైపోయి, కుళ్ళిపోయిన పరిస్థితి వస్తే, వాటిని తీసుకు వెళ్ళి బయట పారపోయవలసిన పరిస్థితి వస్తే, దాని మీద పబ్లిక్ ఇంట్రెస్ట్ మీద సుప్రీంకోర్టులో లిటిగేషన్ వేయడం జరిగింది. ఎందుకంటే, భారతదేశంలో అన్నార్తులు, ఆకలితో అలమటించే వారు ఉన్నారు, వీరికి పంచిపెడితే బాగుంటుందని మా అభిప్రాయం. ఎవరూ తిండి లేకుండా చనిపోవడానికి వీలులేదు. గోడౌన్లలో సరుకులు అధికంగానే ఉన్నాయి కదా, వాటిల్లో వేస్టేజీ ఎక్కువగా పోతోందని నివేదికలు తెప్పించుకుని కూడా చూడడం జరిగింది. ఏ గవర్నమెంట్ అయినా, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెట్టి ఆలోచిస్తున్నామనీ, కాకపోతే లోపభూయిష్టంగా జరుగుతోందనీ, దాని మీద విమర్శించడం జరుగుతూంటుంది. ఏ ప్రభుత్వం అయినా ఒక రెగ్యులేటరీ సిస్టమును పెట్టవలసిందే. దానిమీద వీలైనంతవరకూ విజిలెన్సు చూడవలసిందే. ఎవరైనా తప్పుడు మార్గాలను అన్వేషించినట్లయితే, శిక్ష వేయవలసిందే. ఆ శిక్షలు కూడా తక్కువగా ఉంటున్నాయి. వీటిమీద అక్రమాలు చేసే వారు స్వేచ్ఛగా, యథేచ్ఛగా సంపాదించుకోవడానికి అవకాశం ఉంది. Middle men are earning నేను మీకు చెప్పేదేమిటంటే, రెండు కోట్ల ఒక లక్ష వరకూ కార్డులు ఇచ్చారు. ఇందులో, నిజంగా ఇంతమంది పేదవాళ్లు ఉన్నారా లేదా అనే దానిమీద చాలా నివేదికలు వచ్చాయి, ఇందులో బోగస్ కార్డులు ఉన్నాయని అన్నారు. ఇన్ని ప్రభుత్వాలు వస్తున్నాయి, పోతున్నాయి కానీ, ఇందులో మళ్ళీ పేదవారికి సుమారు 24 లక్షల వరకూ కార్డులు ఇచ్చారు, మళ్ళీ వాటిల్లో కొన్ని తీసేశారు, మళ్ళీ ఎలెక్షన్లు వస్తే, వాటిల్లో కొన్ని రేషన్ కార్డుల వారిని తొలగించడం, all this is going on. గత 20 సంవత్సరముల నుంచి అనగా చెన్నారెడ్డి గారి కాలం నుంచి నాకు బాగా

గుర్తుంది, దీని మీద ఒకసారి అసెంబ్లీలో చర్చ కూడా జరిగింది. అప్పుడు జానీ గారు కూడా ఉన్నారు, బియ్యం రేటుకు సంబంధించి చర్చ చేస్తే, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చేది ఎంత కాలం అంటే, ఒక అర్థ రూపాయి పెంచుకోమని యాదృచ్ఛికంగా అన్నారు. నన్ను మా పార్టీ వారు, ఇతరులు కూడా అప్రీషియేట్ చేశారు. కానీ ఈ రోజు బయట మార్కెట్‌లో కేజీ రూ.28లకు బియ్యం అమ్ముతుంటే, మంత్రిగారు సంతోషంగా దొరుకుతున్నాయని చెపుతున్నారు. గతంలో కేజీ రూ.38ల నుంచి రూ.28లకు తగ్గడం ఆయనకు సంతోషమే. కానీ కిలో రూ.28లకు బియ్యాన్ని అమ్మవలసిన అవసరం ఉందా? మా చెంగలరాయుడు గారు చెప్పే మాటల్లో ఎంత ధాన్యం కొంటే ఎంత బియ్యం ఉన్నాయి, వాటిని ఎంతకు అమ్మవచ్చు మొదలైన విషయాలు చెబుతారు. నిన్న ఆయన ఒక ఎక్స్‌పరిమెంట్ చేశామని చెప్పారు. I am very happy. అటువంటి ఎక్స్‌పర్‌మెంట్లు ప్రతి నియోజకవర్గానికి ఎవరో ఒకరు బయల్దేరి, ఇస్తూ ఉంటే, అక్కడ పేదవారికి ఇంతకంటే ఇంకా తక్కువకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. గతంలో గ్రీన్ రివల్యూషన్, తరువాత వచ్చిన రివల్యూషన్ల వలన మన దేశంలో ఉత్పత్తి పెరిగింది. కానీ, ధరలు తగ్గవలసిన రేటుకు తగ్గడం లేదు. రూ.100ల ధాన్యం బస్తా దాదాపు 10 రెట్లు పైగా పెరిగింది. నా చిన్నతనంలో బియ్యాన్ని రూ.50 పైసలుకు, 40 పైసలుకు కూడా కొనడం జరిగింది. కానీ, తతిమా రేట్లు ఎలా పెరిగాయి? ఎరువుల బస్తా ధరలు కూడా బాగా పెరిగాయి. నా చిన్నతనంలో, నేను కూడా వ్యవసాయం చేశాను, 50 కేజీల ఎరువుల బస్తా ధర రూ.20లు. కానీ, ఈ రోజున అదే బస్తా రూ.400లు, 500లు. ఈ మధ్య నేను వ్యవసాయం కూడా చేయడం లేదు, మరి ఇప్పుడు రేట్లు ఎలా ఉన్నాయో అడగలేదు, వీటి గురించి సమాధానం చెప్పవలసిన మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు.

మ.12.30

మరి సమాధానం చెప్పవలసిన మంత్రి గారు కూడా ఇక్కడే వున్నారు. భారత దేశమంతా పెరిగింది కాబట్టి ఇక్కడా పెరిగిందట. అయితే దేశమంతా వీరి వల్లనే పెరిగింది. ఏదీ కూడా పెరగడమే కాని తగ్గడం లేదు. కన్‌జమ్షన్ తగ్గడం లేదు. బీరు, బ్రాందీల రేట్లు ఎక్కువగా పెంచేసారు. వాటర్ బాటిల్ రూ.12 లకు అమ్ముతున్నారు. అవి కూడా పెరుగుతున్నాయి. బయట కొంచం తక్కువ రేటుకు ఇస్తే స్టార్ హోటళ్లలో ఎక్కువ రేటుకు ఇస్తున్నారు. విజయ పాలు అర లీటర్ రూ.18/- లకు అమ్ముతున్నారు. పాల రేట్లు, నీళ్ల రేట్లు, పప్పుల రేట్లు అన్నీ పెరుగుతున్నాయి, అట్లాగే కొనుక్కొంటున్నాము. త్రాగేవాడికి అదీ పెరుగుతోంది.

The whole thing is increased. ఆ ప్రొడక్షన్ చేసిన రైతు బాగు పడ్డాడా అంటే లేదు. కేవలం 20 శాతం మంది మాత్రమే ఆ బెనిఫిట్‌లో వున్నారు. ఎవరైతే రియల్ ఎస్టేట్ బూమ్ వచ్చి, రోడ్లకు దగ్గరలో వుండి, టౌన్స్‌కు దగ్గరగా వున్న తమ భూములను అమ్ముకున్నారో వారి స్థితిగతులలో మార్పులు వచ్చాయి. మిగతా వారి పరిస్థితులలో మార్పులు లేవు. వారు కొనేవన్నీ పెరిగాయి. సిమెంట్ ధర పెరిగింది, బస్తా రూ.250 అయింది. మాన్యూర్, పెస్టిసైడ్స్ అన్నీ పెరిగాయి. పురుగు మందులు డబ్బా రూ.1100, రూ.1500, రూ.2000 వుంది. ఎంత కావాలంటే అంతా ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుకునేందుకు ఇండస్ట్రీలకు అవకాశం ఇస్తున్నారు.

మీరు, మేము అందరం అట్లా అలవాటు చేసాము. టూత్ పేస్ట్, టూత్ పౌడర్ వచ్చిన రోజులలో టూత్ పేస్ట్ ముప్పావలా, సబ్బు అర్థ రూపాయి చొప్పున అమ్మబడేవి. ఈ రోజు కాల్గేట్ టూత్ పేస్ట్ రూ.40 అయింది.

అంటే ఎన్ని రెట్లు పెరిగింది ? 100 రెట్లు పెరిగింది. ఆ ప్రకారంగా ధాన్యం కాని, మిర్చికి సంబంధించి కాని రైతుకు గిట్టుబాటు ధర పెరిగిందా అంటే లేదు. వారు తక్కువ రేటుకు అమ్మవలసిన పరిస్థితి వచ్చింది. గవర్నమెంటు ఇంటర్‌వీన్ అయింది, రైతులు తక్కువ రేటుకు అమ్ముకున్నారు. ప్రొడక్షన్ ఎక్కువ అయిపోతోంది, గొడౌన్స్‌లో ఎక్కువ స్టాక్ పెడితే ఎలుకలు తింటాయి, ఎలుకలు తినే కంటే మనుషులు తినడం మంచిదని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది.

ఇన్ని వేల కోట్ల రూపాయలు మీరు బ్యాంకుల ద్వారా అప్పులు ఇస్తున్నారు, రైతులు ఎప్పుడూ అప్పులు చేస్తూనే వున్నారు. వారి పరిస్థితులలో మార్పులు లేవు. వేతన జీవుల పరిస్థితీ అంతే, ఎవరో లంచాలు తినే వారు తప్ప. సివిల్ సప్లయ్స్ శాఖలో వుండే వారి ఆదాయం ఊహించడానికి లేదు. మనం అందరినీ అనడానికి లేదు. 20, 25 శాతం మంది సిన్సియర్‌గా వుండే వారు వున్నారు. పేద వారున్నారు, మిడిల్ క్లాస్‌లో వున్న వారున్నారు. డబ్బు వున్నవారిలో కూడా కొంతమంది సిన్సియర్‌గా వున్న వారున్నారు. ఒక ప్రిన్సిపుల్ కోసం అట్లా వున్న వారున్నారు.

ఈ రెండు రూపాయలకు కిలో బియ్యం రీసైక్లింగ్‌కు పోతున్నాయి. You know it, we know it and everybody knows it, అవే బియ్యాన్ని బయట మార్కెట్‌లో వేరే రేటుకు అమ్ముతున్నారు. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తోంది ? ఎవరి వాటా వారికి వస్తోంది. రెండు కోట్ల కార్డులు అట్లానే వుంటాయి. వాటి జోలికి వెళ్లాలంటే మీకు భయం . కాని వాటిని తగ్గించి మీరు నిజమైన పేదలకు ఇవ్వాలి. అట్లా ఇవ్వమని మిమ్మల్ని కోరుతున్నాము. ఇంతకు ముందూ చెప్పాము, కృష్ణారావు గారు వున్నపుడూ చెప్పాము, రేపు ఎవరు వచ్చినా చెబుతాము. మేము ఎవరికీ భయపడే ప్రశ్నే లేదు. పేద వారికి అవకాశం కల్పించాలి.

ఎక్సైజు డిపార్ట్‌మెంట్ దగ్గర కాని, సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ దగ్గర కాని, మొత్తం డబ్బంతా వారి దగ్గరే వుంటుంది. మీరు పట్టుకుంటే హైదరాబాదులోనే రూ.10000 కోట్లు పట్టుకోవచ్చు. కాని పట్టుకోరు. అందుకు ధైర్యం కూడా వుండాలి కదా. మిడిల్‌మెన్‌ను, కరప్షన్ చేసే వారినీ పట్టుకోవడంలో మీరు వైఫల్యం చెందారు. రైతులకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. మీరు నిత్యావసరాల ధరలు త గ్గించామని చెబుతున్నారు. కాని ఇంకా తగ్గించవచ్చు. చెంగల్‌రాయుడు గారు చెప్పినట్లుగా తగ్గించవచ్చును. మనకు ఇన్ని గొడౌన్స్ వున్నాయి కదా. మరి ఇవన్నీ ఎక్కడకు పోతున్నాయి ? You have failed to control మీకు కంట్రోల్ చేయడానికి అవకాశాలు వున్నాయి, అయినా సరే కంట్రోల్ చేయడం లేదని చెబుతున్నాను.

బ్లాక్ మార్కెటింగ్‌తో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మంచి టైమ్‌లో కృత్రిమ కొరత వుంది. ఈ సంవత్సరం పోయిన సంవత్సరం వున్నంత కృత్రిమ కొరత లేదు కాని, ఎరువులకు సంబంధించి వుంది. రైతుకు కావలసిన ఎరువులు తీసుకోవాలంటే లైన్‌లో నిలబడితే సాయంత్రానికి అర బస్తా దొరుకుతుంది. అట్లా నెల రోజుల పాటు లైన్‌లో నిలబడే అవకాశం ఎక్కడుంటుంది ? పైగా 5, 6 ఎకరాలకు వేయాలంటే ఒకేసారి వేయాలి. అందువల్ల రైతులకు కావలసిన ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించే విషయంలో వారు వైఫల్యం చెందారు.

గవర్నమెంటు కారణాలు చెప్పడమేమిటి? దేశమంతా పెరుగుతున్నాయి, మన రాష్ట్రంలోనూ పెరుగుతున్నాయని చెప్పడమేమిటి ? దేశమంతా పెరుగుతుంటే మీ దగ్గరా పెరుగుతుంటే ఇక మీరెందుకు? It

is your responsibility. రూ.500 కోట్ల నిధి పెడుతున్నాము, రైతు దగ్గర కొనేటపుడు సబ్సిడీ ఇస్తామని అంటున్నారు. ఏమవుతున్నాయి మన సబ్సిడీలు ? ఎందుకు ధరలు పెరుగుతున్నాయి ? కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. పెట్రోలియం ఉత్పత్తుల రేట్లు పెరుగుతున్నాయి. మేము చెప్పాము, అడ్మినిస్ట్రేటివ్ రేట్లు మీరు పెంచుతున్నారు. పెట్రోలియం, డీజిల్ రేట్లను చూస్తే, ప్రతి రూపాయిలో 30 పైసలు టాక్స్ రూపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం పెంచినపుడు మీరెట్లా పెంచుతారు ?

వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు గ్యాస్ మీద రూ.50 కన్‌సెషన్ ఇస్తే మేము సంతోషించాము. మరి వారు కిరసనాయిల్‌కు, డీజిల్‌కూ ఎందుకు ఇవ్వలేదు ? రూ. 70 కోట్లు రూ.100 కోట్లు ఆదాయం వస్తోంది మీకు. చాలా స్టేట్ గవర్నమెంట్లు రెస్పాన్సిబిలిటీ తీసుకున్నాయి. మనం ఇష్టం వచ్చినట్లు టాక్సులు పెంచి రేట్లు పెంచడానికి స్కోప్ ఇవ్వడం జరుగుతోంది. షుగర్ రేటు ఎక్కువగా వుంటోంది, షుగర్ కేన్ పండించే వాడికి ఆ పంట పండించే పరిస్థితి లేదు. వారికి గిట్టుబాటు ధర లేదు.

కరప్షన్, మిడిల్‌మెన్, ఫేవరిటిజమ్, ఓట్ల కోసం కార్డులు ఇచ్చే పద్ధతి మీరు పెట్టుకున్నంత కాలం, ఈ రేట్లు ఈ విధంగా పెరుగుతూనే వుంటాయి. ఈ గవర్నమెంట్ ఏదో ప్రయత్నం చేస్తున్నామని చెబుతున్నది. కాని సక్సెస్ అవుతున్నట్లుగా లేదు. బయట మార్కెట్లలో పరిస్థితి మీరు చెబుతున్నట్లుగా లేదు. అన్ని రేట్లూ పెరుగుతున్నాయి. పెరగనిదేమిటంటే, వేతన జీవుల పరిస్థితి. వ్యవసాయ కార్మికుడికి మీరు రోజుకు రూ.120 ఇస్తున్నారు. అదే గొప్ప అంటున్నాము. రూ.120 లకు పని చేయడానికి ఒప్పుకుంటారా ?

మ.12.40

రోజా వెయ్యి రూపాయలు చూస్తే తప్ప, రోజా పది వేల రూపాయలు చూస్తే తప్ప రోజా లక్ష రూపాయలు చూస్తే తప్ప బ్రతక లేని వాళ్లు ఉన్నారు. వీళ్లు సొసైటీలో తింటున్నారు, బ్లాక్‌మనీ క్రియేట్ అవుతున్నది. లక్షల కోట్ల రూపాయలు పోతున్నాయి. హసన్ అలీ లాగా పట్టుకోదలచుకుంటే చాలా మందిని పట్టుకోవచ్చు. In every city you will get some people. బ్లాక్ మార్కెట్‌లో డబ్బు వుంటే కేటరింగ్ సర్వీసెస్ వస్తాయి. వంద రూపాయలు, వెయ్యి రూపాయలు, పధ్నాలుగు వందల రూపాయలు ......... నోవాటెల్ హోటల్‌కి వెళితే ఒక్కొక్క మీల్‌కి పధ్నాలుగు వందల రూపాయలు తీసుకుంటారు. ఆ డబ్బులు ఇచ్చేవాళ్లు కూడా ఉన్నారు. Things are going wrong. కాబట్టి ఇదంతా బ్లాక్‌మనీయే. అది ఉన్నంత కాలం ధరలు కూడా పెరుగుతున్నాయి. లేనివాడు ఇబ్బంది పడుతుంటాడు, ఆందోళన చేస్తుంటాడు. వాడి మీద కాల్పులు జరుపుతారు లేదంటే నాలుగు తంతారు. లేదా అరెస్ట్ చేసి స్టేషన్‌లోకి తీసుకు వచ్చి పెడతారు. అప్పుడు మీకు మాకు తగవు వస్తుంది. దురదృష్టవశాత్తూ ప్రభుత్వం ఎందుకో ధర ల కంట్రోల్ మీద పెట్టాల్సినంత సిన్సియర్ ఎఫర్ట్ పెట్టడం లేదు. అట్లాగే నీడ్ అవుట్ చేయడంలో వైఫల్యం చెందారు. మిడిల్‌మెన్‌ని కంట్రోల్ చేయడంలో వైఫల్యం చెందారు. తినేవాళ్లను ఆపుచేయడంలో వైఫల్యం చెందారని నా అభిప్రాయం. ప్రభుత్వం ఫెయిల్ అవుతున్నది. ప్రజలకు కోపం వస్తే నాకు తెలిసి మూడు గవర్నమెంట్లు పడిపోయాయి. షీలాదీక్షిత్ కూడా ఆ కేసులో వచ్చినామే. ఆ తరువాత పరిపాలన బాగుంది. పరిపాలన బాగలేకపోతే ఉల్లిపాయకు కళ్లెంబడి నీళ్లు వస్తే ఆ నీళ్లు కూడా వస్తాయి. వచ్చే ఓట్లు రాకపోతే ప్రభుత్వం దిగిపోతుంది. మీరు ఎక్కడో వుంటారు, మేము ఎక్కడో వుంటాము. అందుకని ప్రజలు ఇవాళ కాకపోయినా రేపైనా శిక్షించడం ఖాయం. దానికి మీరు సిద్ధంగా వుండమని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (తూర్పుగోదావరి) : అధ్యక్షా, ఈరోజు ధరల పెరుగుదలపై శాసనపరిషత్‌లో మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ప్రప్రథమంగా నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, దేశంలో ఉన్న పరిస్థితులను చూసినట్లైతే ముఖ్యంగా ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం ఎంత శాతం పెరుగుతున్నదో మనం చూస్తున్నాం. ఎందువలన ధరలు ఆకాశాన్నంటుతున్నాయో కారణాలను కూడా మనం వెదకాలి. ఉత్పత్తి ప్రాంతాలు ఎక్కడైతే ఉన్నాయో ఆ ప్రాంతాల్లో సీజనల్ రుతు పవనాలు సకాలంలో రాకపోవడం వలన, తగిన వర్షపాతం లేకపోవడం వలన, లేదా వాతావరణం అనుకూలంగా లేకపోవడం వలన రావలసిన ఉత్పత్తి రాకపోవడం ఒక కారణం. స్వాతంత్ర్యం రాక ముందు మన దేశ జనాభా 38 కోట్లు అని చెబుతూ వుంటారు. కానీ ఈనాడు సుమారుగా 120 కోట్ల దగ్గరగా వచ్చిన పరిస్థితి కూడా ఒక కారణమని మనం ఈ సందర్భంగా గుర్తించాలి. పెద్దలు చెప్పినట్లుగా పది, ఇరవై సంవత్సరాలకు ముందు వ్యవసాయం చేయడానికి కావలసిన ఇన్‌పుట్స్ ఏవైతే ఉన్నాయో వాటి ధరలు ఈరోజుకున్న ధరలతో చూస్తే కూడా చాలా వ్యత్యాసం ఉంది. దాని వల్ల ఈ ఇబ్బందులున్నాయని అర్థం చేసుకోవచ్చు.

ధరల పెరుగుదల అనేది ఆంధ్ర రాష్ట్రానికే కాదు, ఆహార ద్రవ్యోల్బణం వలన యావత్ ప్రపంచం ఈ సమస్యను ఎదుర్కొంటున్నది. ఈ విధమైన సంక్షోభం వున్నప్పుడు అణగారిన వర్గాలకు గానీ పేద,బడుగు జీవులకు గానీ ఆహార భద్రత కల్పించాల్సిన పరిస్థితి ఆ రాష్ట్రం మీద ఉంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో ఒక మనిషికి సాధారణంగా అవసరమైన నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందుబాటులోకి తేవలసిన బాధ్యత ఆ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉండాలని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ అణగారిన వర్గాలకు ఆహార భద్రత కల్పించాలనే ఒక ఆశయంతో ఒక సదుద్దేశంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకం, కిలో పామాయిల్ ఆయిల్‌ని ముప్పై రూపాయలకు ఇవ్వడం, కందిపప్పు కిలో యాభై రూపాయలకు ఇవ్వడం, కిరోసిన్‌ను గానీ, పంచదారను గానీ సబ్సిడీకి ఇవ్వడం గానీ చేస్తున్నాయి. కానీ ఎంత కాలం ఈ విధంగా ఇస్తాం? ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో ఉన్న ఉత్పత్తిని పెంచినప్పుడు, ఈ దేశంలోని ఉత్పత్తిని పెంచినప్పుడే ఈ ప్రజానీకానికి ఆహార భద్రత కల్పించగలం తప్ప లేకపోతే కష్టం. ఎంతో కాలం మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం గానీ సబ్సిడీల మీద ఇవ్వడం గానీ భారమవుతుంది. దానికి ఒక్కటే సాధనం. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి మనం చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. వ్యవసాయ రంగానికి, నీటిపారుదల రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా నిత్యావసర వస్తువులైనటువంటి బియ్యానికి గానీ, కందిపప్పుకు గానీ ఎంతో ప్రోత్సాహం ఇవ్వడం గురించి ఈ సందర్భంగా చెప్పుకోవాలి.

2008 వ సంవత్సరం జూన్‌లో కిలో కందిపప్పు రేటు వంద రూపాయలకు కూడా వెళ్లిన సంఘటనలు చూశాం. అప్పుడే రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సామాన్యుడికి అందుబాటులో ఇవన్నీ ఇవ్వాలనే ఆశయంతోనే వారికి సబ్సిడీతో కిలో కందిపప్పు యాభై రూపాయలే ఇవ్వడం ఎంతైనా హర్షణీయమని, అభినందనీయమని ఈ సందర్భంగా చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సుమారు 43 వేల రేషన్ షాపులున్నటువంటి ఈ రాష్ట్రంలో అందరికీ నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు ఇవ్వాలనే ఆశయంతో చేస్తున్న కృషి చాలా

ప్రశంసనీయమైనప్పటికీ కూడా ఇంకా చేయవలసింది వుందని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఈ ధరలను ఏ విధంగా అదుపు చేస్తుందో వారి చిత్తశుద్ధిని కూడా ఒకసారి ఆలోచన చేయాలి. ముఖ్యమంత్రి గారు కావచ్చు, మంత్రి గారు కావచ్చు, రాష్ట్ర మంత్రి వర్గం అంతా కూడా ఈ రాష్ట్ర ప్రజానీకం అంతా కూడా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయనే ఆవేదనతో ఎన్నో సందర్భాల్లో వారి ఆవేదనను వ్యక్తం చేసిన సందర్భాలున్నాయి. ప్రభుత్వంలో చిత్తశుద్ధి వుంటే ఖచ్చితంగా నిత్యావసర వస్తువులు రాష్ట్ర ప్రజానీకానికి ఇవ్వగలిగిన పరిస్థితి ఉంది. కానీ సివిల్ సప్లైస్ సంస్థలోని ప్రజా పంపిణీ వ్యవస్థలో జరుగుతున్న కొన్ని లోపభూయిష్టమైన విషయాల వల్ల అది లక్ష్యాన్ని చేరుకోలేక పోతుందనే విషయాన్ని కూడా మనం గుర్తు చేసుకోవాలి.

సివిల్ సప్లైస్‌కు సంబంధించి నిఘా విభాగాలున్నాయి. ఎక్కడైతే లోటుపాట్లున్నాయో ఆ లోటుపాట్లను సరి దిద్దాల్సిన అవసరం ఉంది. మిల్లర్స్, ట్రేడర్స్ సరకులను వారి గోదాముల్లో ఉంచి సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకుండా చేయడం వల్ల ఈ దుస్థితి వచ్చిన పరిస్థితుల్లో రాష్ట్ర యంత్రాంగం గానీ, పోలీస్ యంత్రాంగం గానీ...... ఒక విషయం ఇక్కడ చెప్పాలి. ఈ పౌర సరఫరా విభాగాలకు సంబంధించిన యంత్రాంగాన్ని చూసినట్లైతే పోలీస్ విభాగానికి, సివిల్ సప్లైస్‌కు సంబంధించిన విజిలెన్స్ విభాగానికి ట్రాన్స్‌ఫర్ అవడానికి ఎంతో మంది కృషి చేస్తారు. దీనికి కారణం ఏమిటో, మర్మమేమిటో మనందరికీ తెలుసు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో వున్నటువంటి సివిల్ సప్లైస్ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తే, ఎక్కడైతే hoarding చేస్తున్నారో, ఎక్కడైతే అనధికారికంగా నిల్వలు ఉంచుతున్నారో వాళ్లందర్నీ పట్టుకుని పేపర్‌కు ఈడ్చి నడిరోడ్డు మీద తీసుకు వెళ్లిన నాడు నిత్యావసర వస్తువుల ధరలు ఖచ్చితంగా అదుపులో వుంటాయని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. కానీ ఆ చర్యలు తీసుకోవడంలో ఎక్కడో లోపాలున్నాయి, ఎక్కడో లాలూచీ ఉందనే భావన ఈ రాష్ట్ర ప్రజానీకానికి, ఇక్కడున్న ప్రతి ఒక్కరికీ తెలుసని నేను భావిస్తున్నాను. ఒక సామాన్యుడు తినడానికి కనీసం బియ్యం, కందిపప్పు, చింతపండు ఇవి కూడా అందలేని పరిస్థితులు వుంటే అది ఎంత దౌర్భాగ్యం, అది ఎంత దయనీయం అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ.12.50

ఈ రాష్ట్ర ప్రభుత్వం గురించే కాదు, యావత్ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ఇదే విధమైన పరిస్థితి ఉంది. మా ప్రభుత్వమే కాదు, ఇంకా ఏ ప్రభుత్వం ఉన్నా ఇదే జరుగుతుంది. ఈ రాష్ట్రంలో గానీ, దేశంలోగానీ పేదవారికి కనీసం తిండి పెట్టలేని పరిస్థితి ఉన్నప్పుడు ఆ ప్రభుత్వం మనుగడ సాగించలేదని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. అధికారంలో ఉండే ప్రభుత్వం కచ్చితంగా బ్లాక్‌మార్కెటింగ్‌కు, స్మగ్లింగ్‌కు పాల్పడేవారిని నడి రోడ్డు మీదకు ఒకసారి తీసుకువచ్చినట్లయితే మరలా అటువంటి పనులకు పాల్పడకుండా ఉంటారు. ఒక సారి అలా చేసినట్లయితే అటువంటి ఆలోచనలు ఉన్నవారికి కూడా భయం కలిగించే విధంగా ఉంటుంది. లేకపోతే, ఇదే ధోరణి కొనసాగినట్లయితే రాబోయే రోజుల్లో సామాన్యుడు కనీసం తిండి కూడా తినలేని పరిస్థితి వస్తుంది. ఏది ఏమైనప్పటికీ కూడా విజిలెన్స్ యంత్రాంగంతోబాటు నిత్యావసర సరకుల అక్రమ తరలింపు నిరోధానికి అనేకమైన కమిటీలను వేశారు. ఈ సభద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక విషయంలో మెచ్చుకొంటున్నాను. ఈ అంశంపై సమర్థవంతరగా పర్యవేక్షణ చేస్తున్నందుకు మంత్రుల బృందాన్ని అభినందిస్తున్నాను. జిల్లా స్థాయిలో గానీ, మండల స్థాయిలో గానీ నిఘా విభాగాలు సరిగా పనిచేయడంలేదనే భావన మన రాష్ట్ర ప్రజలలో ఉంది. వారందరూ చురుకైన పాత్ర వహించడంద్వారా అవినీతి రహితంగా వ్యవహారం చేసినట్లయితే కచ్చితంగా నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి.

ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా పౌరసరఫరాల శాఖ మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు తెస్తున్నాను. మంత్రివర్గ ఉపసంఘంలోని సభ్యులు ప్రతి రోజూ ఉల్లిపాయలు, కూరగాయల ధరల విషయంలో కచ్చితంగా నిర్భయంగా, చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉంది. అపుడే నిత్యావసర సరకులన్నీ సరసమైన ధరలకు ప్రజలకు అందులోకి వస్తాయని అంటున్నాను. ఇంతకు ముందు కొందరు మిత్రులు మాట్లాడుతూ చెప్పారు. నేను కూడా కమిటీలో సభ్యునిగా ఇటీవల నాసిక్ వెళ్లాను. అక్కడ ఒక బండిమీద ఉల్లిపాయలు అమ్ముతున్న వ్యక్తిని ఉల్లిపాయల రేటు గురించి అడగగా ఒక్క రూపాయని చెప్పాడు. ఇక్కడ ఉల్లిపాయలు కిలో పది నుంచి పదిహేను రూపాయలకు గానీ దొరకడంలేదు. దీని గురించి ఒక సూచన చేయదలచుకున్నాను. మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు, పౌరసరఫరాల శాఖాధికారులలో చిత్తశుద్ధితో, అంకిత భావంతో పనిచేసే కొద్ది మంది అధికారులను ఎంపికచేసి వారిని అక్కడ ప్రత్యేకంగా నియమించి, ప్రతి రోజూ ధరలను మానిటర్ చేసినపుడే ధరలు అదుపులో ఉంటాయి. ఒకసారి రేట్లు పెరిగిన తర్వాత అదుపు చేయడం చాలా కష్టమవుతుంది. ప్రతి సంవత్సరం మనకు కావలసిన నిత్యావసర సరకులను అనగా ఉల్లిపాయలు, టొమాటోలకు గానీ కనీస మద్దతు ధర ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకోవడంద్వారా రాష్ట్ర ప్రజానీకానికి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి ఆ విధంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ప్రత్యేకంగా అవసరముంది.

అదే విధంగా మన రాష్ట్రానికి అవసరమైన మొత్తంలో కేవలం 25 శాతం మాత్రమే కంది పండిస్తున్నారు. 75 శాతం కందిపప్పును మహారాష్ట్రతోబాటు పొరగు రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంది. ప్రతి సంవత్సరం మన రాష్ట్ర అవసరాలకు కావలసిన మొత్తాన్ని ముందుగా నిర్ధారించి అందుకు అనుగుణంగా ప్రణాళికలు తయారుచేసుకొని ముందుగానే కావలసిన పరిమాణంలో తెప్పించుకోవడంద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా, కొరత లేకుండా చూసుకోవచ్చు. గతంలో విశాఖపట్నం జిల్లా వెళ్లినపుడు అరకు ప్రాంతాన్ని సందర్శించాను. అక్కడ గింజ తీసిన చింత పండు కేవలం ఏడు రూపాయలకు లభ్యమవుతోంది. కానీ వినియోగదారులకు కిలో 70 రూపాయలకు తక్కువ దొరకడంలేదు. తేడా మొత్తం ఎక్కడికి వెళుతోంది? ఎవరు లాభం పొందుతున్నారు? సేకరించినవారికి సరైన ధర దొరకడంలేదు, వినియోగదారులకు తక్కువ ధరకు దొరకడంలేదు. ఈ తేడా చాలా ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. చింతపండును సేకరించి కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ చేసుకొని వినియోగదారులకు సరసమైన ధరలకు అందించలేమా? ఇవన్నీ మనసులో పెట్టుకొని సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవాలి. నేను చేస్తున్నది క్రిటిసిజం కాదు, కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమని చెబుతున్నాను. నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే పౌరసరఫరాల శాఖాధికారులందరూ చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేస్తే రాష్ట్ర ప్రజానీకం చాలా సుఖవంతమైన జీవనం గడుపుతారని తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలోని కోస్తా ప్రాంతంలో ప్రతి సంవత్సరం వరదలు, తుపానులులాంటి అనేక సమస్యలు వస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఆ ప్రాంత రైతాంగం బాధలు పడుతుంటారు. ఒక సంవత్సరం పంట దిగుబడి బాగా వస్తే నాలుగు సంవత్సరాలు అధిక వర్షాలు, వరదలు, తుపానుల వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బడ్జెట్‌లో రైతులను ఆదుకోవడం కోసం ప్రత్యేకంగా వెయ్యి కోట్ల రూపాయలతో ఒక నిధిని ఏర్పాటుచేసినచో వారికి ఊరట కలిగించినట్లవుతుంది. అవసరం ఏర్పడినపుడు మనం మిల్లర్ల మీద ఆధారపడవలసిన అవసరం లేదు. మన రాష్ట్ర బడ్జెట్ రూ.1,28,542 కోట్లు అయినా కనీసం వెయ్యి కోట్ల రూపాయలు రైతుల కోసం అలకేట్ చేయకపోవడం సిగ్గుచేటని చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో ఆ ప్రాంతంలో వచ్చే విపత్కర

పరిస్థితుల్లో ఆ మొత్తం నుంచి తీసుకొని ఆ ప్రాంత సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుంది. అదే విధంగా నిత్యావసర వస్తువులకోసం రూ.500 కోట్లు అలకేట్ చేయడంద్వారా అవసరమైన సమయంలో ఖర్చు చేసి రాష్ట్ర ప్రజానీకాన్ని, ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాల వారికి సముచితమైన రీతిలో సరసమైన ధరలకు నిత్యావసర వస్తువులను ఇవ్వడంలో ఎంతైనా ఉపయోగకరంగా ఉంటుంది. తద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు రావడమే గాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రివర్గానికి మంచి పేరు, తక్కువ ఖర్చుతో వస్తుందని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. నిఘా విషయంలో మంత్రిగారు ఒక విషయాన్ని ప్రత్యేకంగా గుర్తుంచుకోవాలి. అవినీతిని అంతమొందించే విధంగా చర్యలు తీసుకొన్నచో పరిస్థితి అదుపులో ఉంటుందని చెబుతున్నాను. నిఘాను పటిష్టం చేసి సమర్థులైన అధికారులను నియమించినచో ధరలు అదుపులో ఉంటాయని కూడా చెబుతున్నాను. వ్యాపారులతో అవినీతి అధికారులు లాలూచి పడడం ద్వారా రాష్ట్ర పరపతికి, గౌరవానికి నష్టం జరుగుతుంది కాబట్టి ఈ శాఖలో సరైన చర్యలు తీసుకోవడంద్వారా మీకు మంచి పేరు వస్తుంది, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఇటువంటి మంచి చర్యలు తీసుకొంటే మరలా రాష్ట్ర ప్రభుత్వానికి మంచి భవిష్యత్తు ఉందని ఆశిస్తున్నాను. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణః (ఖమ్మం) అధ్యక్షా, సభలో సభ్యులు నిండుగా లేరు, మంత్రులు మాత్రం ఇద్దరే ఉన్నారు. సభలో మంత్రులు ఉండాలి కదా! శాఖ మంత్రి కాక మరొక మంత్రి మాత్రమే ఇక్కడ ఉండడం ఈ సభను అవమానించినట్లే. మంత్రులే సభకు రాకపోతే, మంత్రులే సభను నిర్లక్ష్యం చేస్తే సభలో ఇంకెవరుంటారు?

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, తమరు జోక్యం చేసుకోవాలి. మంత్రుల హాజరు చాలా అన్యాయంగా ఉంది. నాన్-సీరియస్‌గా సభ జరిగితే దానికి అర్థం లేదు. చర్చ జరిగే సమయంలొ మంత్రులు ఉంటే, దాని ప్రభావం కూడా ఉంటుంది. మంత్రివర్గం మీద ప్రభావం ఉంటే ధరలు తగ్గించడానికి అవకాశం వస్తుంది. నాన్-సీరియస్‌గా ప్రభుత్వం ఉంటే చర్చకు ఏమి న్యాయం జరుగుతుంది? ధరలకు సంబంధించిన విషయంలో ఇప్పటిదాకా మాట్లాడిన పెద్దలు చాలా ముఖ్యమైన, విలువైన విషయాలు చెప్పారు. ధరలపై ప్రభుత్వం సభకు సమర్పించిన నోట్‌లో ధరల పెరుగుదల ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమై లేదు, దేశం వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ధరలు పెరుగుదల ఉందని అంటున్నారు. నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దేశంలో నిత్యావసర సరకుల ధరల పెరుగుదల ప్రభావం వలన, దేశ ప్రజల్లో తీవ్రమైన ఆందోళన కొనసాగుతున్నది. కొన్ని దేశాల్లో ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు, ప్రభుత్వాలు పడిపోతున్నాయి. ప్రభుత్వాధినేతలు దేశాలు విడిచి వెళ్లిపోతున్నారు, పారిపోతున్నారు. ఆ పరిస్థితి మన రాష్ట్రంలో, మన దేశంలో కూడా రావాలనా? అటువంటి పరిస్థితి కోరుకుంటున్నారా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా ధరలు పెరిగిపోతున్నాయని చెప్పి చేతులు దులుపుకోవడం కాకుండా, ధరలను నియంత్రించడానికి, తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటో నిర్దిష్టంగా చెప్పాల్సిన అవసరముంది. ఆ విధమైన ప్రయత్నం చేయాల్సిన అవసరముందని నేను మీకు తెలియజేస్తున్నాను. ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా పేద ప్రజలకు చౌకధరలకే నిత్యావసర వస్తువులను అందించే ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు, కానీ ఏమి జరుగుతున్నది? ఇదివరకు చౌకధరల దుకాణాల ద్వారా కార్డుపై కిలో చక్కెర ఇస్తే ఇపుడు అర కిలో మాత్రమే ఇస్తున్నారు.

మ.1.00

అధ్యక్షా ! కందిపప్పు పోయినసారి రూ.35కి ఇస్తే ఇప్పుడు రూ.50 చేశారు, అరకిలో మాత్రమే ఇస్తున్నారు. అరకిలో కట్ చేశారు. అంటే షుగర్ కట్, మంచినూనె కట్, పప్పు కట్. ఎన్నికల ముందు ఇస్తున్నట్లు వాగ్దానం చేస్తారు. ఎన్నికల అయిన తర్వాత కట్ చేస్తారు. కిరోసిన్ కూడా కట్ చేశారు. అసలు గోధుములు ఇవ్వనే ఇవ్వడం లేదు. ఆ ఇచ్చేటటువంటి పప్పుగానీ, ఇతరత్రా సామానులు గానీ ఏవీ కూడా నాణ్యమైన వస్తువులుగా అనిపించడంలేదు. బయట షాపులోని పప్పు క్వాలిటీదైతే, రేషన్ షాపులోని పప్పు థర్డ్ క్వాలిటీది. క్వాలిటీ కూడా డిఫరెంట్‌గా ఉన్నటువంటి పరిస్థితి ఉంది. మేం చూశాము కల్తీ ఉంది. పెద్ద పప్పు, చిన్న పప్పు రెండు కలిపి రేషన్ షాపులలో ఇస్తున్నారు. అది ఎక్కడ ఏ విధంగా జరుగుతోంది పరిశీలించాలి. ఎన్నికల ముందు ఒక మాట చెప్పి, ఎన్నికల తర్వాత మరొకమాట చెబుతున్నారు. దీనివల్ల ప్రజలకు ఏం న్యాయం జరుగుతుంది? ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ఎన్నికల తర్వాత కూడా అదే ప్యాకేజీని ఇంప్లిమెంట్ చేస్తే ప్రజలు హర్షిస్తారు.

పేదలకు ఉపయోగపడే ఒక 14 నిత్య జీవితావసర వస్తువులను చౌకధరల దుకాణాల ద్వారా అందించాలని, దానివల్ల బయట మార్కెట్‌లో రేట్లు నియంత్రించడానికి, కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుందని మేం ప్రభుత్వానికి చాలా సార్లు సూచనలు చేశాము. కానీ ఆ సూచనలేవీ అమలు జరగడంలేదు. కొన్ని ఆహార పంటల ఉత్పత్తిలో తగ్గుదల కూడ ధరల పెరుగుదలకు కారణమని ప్రభుత్వం చెబుతోంది. ఉత్పత్తి తగ్గినపుడు ధరలు పెరుగుతాయంటే, ఉత్పత్తి పెంచితే కొనే వాడు ఉండడు కదా.

కందిపప్పు రూ.100 వరకు పెరిగినపుడు అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు రాజశేఖరరెడ్డిగారు నేను రూ.30కు కందిపప్పు ఇస్తామని, కందులు పండించే రైతులకు కావలసిన ప్రోత్సాహం, కావలసినటువంటి సహకారం, మద్దతుధర కల్పిస్తామని చెప్పారు. ఈ సారి వర్షాల ఎగుడుదిగుడు ఫలితంగా కంది చెట్లు వేస్తే కాపు రానే రాలేదు. ప్రభుత్వం ప్రోత్సహిస్తుందనే ఆశతో రైతు పంట వేస్తే పట్టించుకునే నాథుడే లేడు. ఎంత బుద్ధితక్కువ రైతన్నా మళ్ళీ కందుల్ని వేస్తాడా? రైతులకు భరోసా ఇచ్చినపుడు ఆ పంటకు న్యాయం జరిగిందా, లేదా, ఆ రైతుని ఏ విధంగా ఆదుకోవాలో ఆలోచించి ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకుంటే ఒకసారి పంట పండకపోయినా రైతు రెండవసారి ధైర్యంచేసి పంటవేస్తాడు. ఇలా చేయకపోవడంవల్ల కంది పంటే లేకుండా పోయింది. అదేవిధంగా కూరగాయలు, పండ్లు గిట్టుబాటు ధరలు లేక పండించిన రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఒక్క కందిపప్పు విషయంలోనే కాకుండా అన్ని రకాల ఆహారధాన్యాల విషయంలో కూడా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.

అధ్యక్షా ! రైతులు వ్యవసాయం చేయడానికి ఇష్టపడడం లేదు ఇతర మార్గాలు ఆలోచిస్తున్నారని మన వ్యవసాయశాఖ మంత్రి రఘువీరా రెడ్డిగారు కౌలుదారులకు సంబంధించిన ఒక చట్టం ముసాయిదా ఇచ్చారు. దానికి కారణమేమిటి? రైతులు ఇతర మార్గాలు ఆలోచిస్తే పంట పండించేదెవరు? మనకు ఆహారధాన్యాలు దొరికేదెక్కడ? అందుకే ప్రభుత్వం ఖచ్చితంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ప్రోత్సాహాన్ని అందించాల్సిన అవసరం ఉంది. ఏదో ఆపద కాలంలో మొక్కులు మొక్కి తరువాత వదిలేస్తే రైతులు పంటలు పండించడానికి సిద్ధంగా లేరు. అందువల్ల రైతులకు తగిన రక్షణ కల్పించాలని నేను ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ఫుడ్‌కమిటీలన్నారు. ధరలు కంట్రోలు చేయడానికి ఫుడ్‌కమిటీలు పద్ధతి ప్రకారం నడుస్తున్నాయంటున్నారు. కానీ అవి పనిచేయడం లేదు. జిల్లా ఫుడ్‌కమిటీల సమావేశం అసలు జరగనే

జరగడం లేదు. మండల కమిటీలు లేనేలేవు. మనం అనుకున్నదేమిటి జిల్లా నుండి గ్రామాల దాకా ఫుడ్ కమిటీలు ఉండాలి, పర్యవేక్షణ చేయాలి దానివల్ల కొంత ఉపయోగం జరుగుతుందని సూచనలు చేస్తే పట్టించుకునే నాధుడే లేడు. మండలాలకు అధికారులు రావడంలేదు. మండల పరిషత్తులు తీర్మానాలు చేస్తే హాజరయ్యేవారు కానీ, పట్టించుకునేవారు లేరు. ఫుడ్ కమిటీలు ఇన్‌యాక్టివ్ అయ్యాయి. ఫుడ్ కమిటీలను యాక్టివ్ చేయించి వాటిని పనిచేయించే ప్రయత్నం చేస్తే ఉపయోగం ఉంటుంది.

ప్రభుత్వం ఇచ్చిన ధరల పట్టికకు, బయట దొరికే వాటికి చాలా తేడాలున్నాయి. కొన్ని ధరలు ప్రభుత్వ ధరల పట్టిక విధంగా ఉంటే, కొన్ని ధరలు ఉండడం లేదు. సరుకులన్నీ కల్తీ చేస్తున్నారు. ఈ కల్తీని అరికట్టే నాధుడు లేడు. దొంగ తూకాలు, కల్తీ పెద్ద ఎత్తున జరుగుతోంది. వీటి విషయంలో ప్రభుత్వం ఏ విధమైన బాధ్యత తీసుకుంటుంది? పర్యవేక్షణ లేకపోవడం వల్ల కూడా ఇట్లాంటి పనులు జరిగే పరిస్థితి ఉంది. అదేవిధంగా నిల్వలను వెలికితీసుతన్నామని ప్రభుత్వం చెబుతోంది. అసలు ఇప్పటివరకు ఎన్ని నిల్వలు వెలికితీశారు? ఎంతమందిని సస్పెండ్ చేశారు లాంటి లెక్కలు ప్రభుత్వం ఇవ్వనటువంటి పరిస్థితి ఉంది. నిల్వలు వెలికితీసి, సీజ్ చేసి రెండు నెలల తర్వాత వారిది వారికిచ్చేస్తున్నారు. అంటే అధికారులు మరియు అక్రమ వ్యాపారులు ఇద్దరూ కుమ్మక్కై అయ్యి ఇలాంటివి చేస్తున్నారు. ఇన్‌ఫార్మర్ల వ్యవస్థ ఉండాలని, వాళ్ళకు ప్రోత్సాహమిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అసలు ఇన్‌ఫార్మర్లు అధికారులు, నాయకులే అయిన తరువాత ఈ ధరలు ఎట్లా తగ్గుతాయి? ఇలాంటి పరిస్థితులలో ఇన్‌ఫార్మర్ల వ్యవస్థ ఎలా ఉంటుంది? ప్రభుత్వం ఏ రకమైన న్యాయం చేస్తుంది? ఇన్‌ఫార్మర్ వ్యవస్థ పెట్టడం కాదు. అధికార యంత్రాంగాన్ని సక్రమంగా పనిచేయనివ్వండి. ఒకవేళ అక్రమ వ్యాపారస్థుల్ని పట్టుకుని వాళ్ళమీద చర్యలు తీసుకున్నా వారికి రక్షణ ఇవ్వకుండా, సహాయం చెయ్యకుండా మన నాయకుల్ని ఆపమనండి అప్పుడు కంట్రోలు కావడానికి అవకాశం ఉంటుంది. అలాంటి చర్యలు తీసుకోకుండా వట్టిమాటలు చెప్పడం వల్ల ప్రయోజనం లేదు.

అధ్యక్షా ! రైతు బజార్లు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వం చెబుతోంది. రైతు బజార్లు సక్రమంగా పనిచేయడం లేదు. ఇక్కడ ఏమేం వస్తువులున్నాయి? ఏ ఏ ధరలకు ఇస్తున్నారో చెప్పాలి. మేం మిల్లు యజమానులను అడిగాం, కొన్ని బియ్యం తెస్తాం. కొంత పప్పు శ్యాంపిల్స్ తెస్తాం అని ప్రభుత్వం అంటోంది. ఒక బియ్యం బస్తా, ఒక పప్పు బస్తా, ఒక 50 కిలోలు నూనె శ్యాంపిల్ పెడుతున్నారు. అవి అయిపోయిన తర్వాత వెళితే స్టాకు లేదనే బోర్డు ఉంటుంది. రైతు బజార్లలో రైతులు కూరగాయలు అమ్మడం లేదు, వేరే వ్యాపారస్థులు అమ్ముకుంటున్నారు. పేరుకు మాత్రమే రైతు బజార్లు. కానీ దళారుల బజార్లుగా కొనసాగుతున్నాయి. ధరలు ఇష్టం వచ్చినట్లుగా అమ్ముతున్నారు. ఈ వస్తువుకు ఇంత ధర ఉండాలని చెప్పాలి కదా. కానీ ఉండడం లేదు. ఏ వస్తువు ఎంత ధరకైనా అమ్ముకోవచ్చు. ఎలాంటి రిస్ట్రిక్షన్ లేని పరిస్థితి ఉంది. ధరలు నియంత్రించడానికి, కంట్రోల్ చేయడానికి ఇన్‌స్పెక్షన్ చేసి తప్పులు చేసినవాళ్ళపై చర్యలు తీసుకోవాలి. కానీ చర్యలు తీసుకోవడం లేదు. అధికార యంత్రాంగం ఏం చేస్తోంది? ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల పేరుతో వ్యాపారస్థులకు తమ లాభమే తప్ప ప్రజలను పట్టించుకోరు. అధికారులకు లంచం గురించి తప్ప ఇంకేదీ పట్టదు.

ప్రభుత్వ విధానాలలో మార్పు రాకుండా ధరలు కంట్రోలు చేయడం సాధ్యం కాదు. నిత్య జీవితావసర వస్తువుల ధరల కంట్రోలింగ్‌కు ఫ్యూచర్ ట్రేడింగ్ సిస్టమ్ నిబంధన చాలా ప్రమాదకరమైందని దీనిని ఉపసంహరించుకోమని ఎన్నిసార్లు చెప్పినా అమలుచేయలేదు. ఈ మధ్యన కేంద్ర ప్రభుత్వం ముగ్గురు

ముఖ్యమంత్రులతో కమిటీ వేశారు. వాళ్ళు కూడా ఇదే సిఫార్సు చేసినట్లు పత్రికలలో చూశాము. ధరలు పెరిగిన కొద్దీ పేద ప్రజలు తినేది తగ్గిస్తున్నారు. మాంసం ధరం రూ.280, రూ.300గా ఉంది. వారానికి ఒకసారి తినేవాడు నెలకొకసారి తింటాడు. అలాగే కోడిగ్రుడ్లు రోజూ ఒకటి తినేవాడు వారానికి ఒకటి తినే పరిస్థితి. పండ్లు, కూరగాయలు వారానికి ఒకసారి తెచ్చుకునేవాడు రెండు నెలలకు ఒకసారి తెచ్చుకునే పరిస్థితి. ధరలు పెరగడం వల్ల తినే ఆహారాన్ని తగ్గించుకుంటున్నారు. దీనివల్ల పౌష్టిక ఆహార లోపం కలిగి అనేక రోగాలు వచ్చి ఆరోగ్యానికి సంబంధించి డబుల్ ఖర్చులు రావడానికి అవకాశం ఉంది. అందువల్ల ధరల తగ్గుదల చాలా ప్రధానమైన అంశం. జీతాలు పెంచుకుంటూ పోతే కాదు ధరలు తగ్గించే చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.1.10

శ్రీ చుక్కారామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, నేను పెద్ద ఎకానమిస్ట్‌ని కాను. నాకు అనుభవాలున్నటువంటి రెండు, మూడు విషయాలు మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఒకటి, గ్రామాలలో గుడిసెల్లో ఉండే వాళ్ళు చాలా మంది రెండు రూపాయలు కిలో చొప్పున బియ్యాన్ని కొనుక్కొని తింటున్నారు. కానీ వారి తిండికి మన తిండికి తేడా వుంది. మనం అన్నం తక్కువ తింటాము ఇతర పదార్థాలు ఎక్కువ తిని కడుపు నింపుకుంటాం. వాళ్ళు ఎక్కువ తింటారు. కానీ పేదలు మాత్రం కేవలం అన్నమే తినగలుగుతారు. కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని రెండు రూపాయలకు ఇచ్చే బియ్యం సరిపోవడం లేదు. కనీసం 35 కెజీలు ఏర్పాటు చేస్తేనే మంచిదని నేననుకుంటాను. రైసే వారి ప్రధానమైన భోజనం కాబట్టి వేరే పదార్థాలు తినేటువంటి అవకాశాలులేవు. మీరు ఉదార స్వభావంతోని గ్రామాలలో ఉన్నటువంటి పేద ప్రజలకు 35 కేజీలు బియ్యం సప్లై చేయాలి.

తెలంగాణాలో ఉన్నటువంటి ఒక ప్రత్యేకమైన పరిస్థితి. మాదగ్గర బియ్యం ఎంత వాడతారో గోధుమలు కూడా అంతే వాడతారు. వరంగల్లు మరియు నల్గొండ జిల్లాలలోని పేద ప్రజలకు గోధుమలు ఇవ్వట్లేదు. తెలంగాణా ప్రాంతములో గోధుమలు కూడా తింటారు కాబట్టి బియ్యంతో పాటూ గోధుమలు కూడా మీరు ఇప్పించగలిగితే పేదలకు కొంత సహాయం చేసినవారవుతారు.

మిమ్మల్ని ప్రత్యేకంగా కోరేది కిరోసిన్ కు సంబంధించిన విషయము. గ్రామాలకు వెళితే చాలా మంది కిరసనాయిలు కోసం ఇబ్బంది పడుతున్నారు. దయచేసి గ్రామాలలో కిరసనాయిలు అందుతున్నదా లేదా తెలుసుకోండి. నేను మొన్న ఉట్నూరు గ్రామాన్ని సందర్శించినపుడు చూశాను, గిరిజన తండాలలో నివసిస్తున్న గిరిజనులు కిరసనాయిలు సకాలంలో అందక చాలా ఇబ్బంది పడుతున్నారు. బ్లాక్ మార్కెట్ లో ఎక్కువ ధరతో కిరసనాయిలు కొనలేకపోతున్నారు. కాబట్టి నాయొక్క విజ్ఞప్తి ఏమిటంటే ప్రభుత్వం వెంటనే ఈ విషయమై తగిన చర్య తీసుకొని గిరిజన తండాలకు కిరసనాయిలు అందించే ఏర్పాటు చేయండం.

వరంగల్లులో బాయిల్డ్‌రైస్ జమచేసి పెడుతున్నారు కానీ అక్కడ బాయిల్డ్ రైస్ ఎవరు తింటారు? బాయిల్డ్‌రైస్ ఎక్కడైతే ఎక్కువ తింటారో అక్కడ నిలువ చేయండి. వ్యాపారమే దృష్టి కాదు ప్రజలకు అన్నం పెట్టడం దృష్టి లో పెట్టుకోండి. దీనివల్ల ఆహార పదార్థాలు నిలువచేయడానికి సరైన హోర్డింగు వసతి లేక పోవడం

వల్ల చాలా రకాల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కాబట్టి వెంటనే ప్రభుత్వం సరైన హోర్డింగు వసతి ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

చివరగా అన్నిటికన్నా ప్రధానమైనది, వ్యాపారస్తులతోని ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేయడానికి సరైన మిషనరీ వ్యవస్థను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయండి. వారు, వారియొక్క కార్యకలాపాలు చూస్తూ వారి మిషనరీలతోని సంప్రదింపులుచేస్తూ ధరలు సామాన్యుడికి అందుబాటులో ఉండేట్లు చేయండి. ధరలు అదుపులో ఉంచండని మాత్రమే నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (కృష్ణా) : అధ్యక్షా, శ్రీధర్‌బాబు గారు బాగా చదువుకున్న వారు. వారిచ్చిన నోట్ కి సంబంధించి, గౌరవ సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారూ మరియు సీతారాములు గారు కూడా కోట్ చేశారు. ధరలు అనేవి ఆంధ్రరాష్ట్రంలోనే కాదు, భారత దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయినవి. కాబట్టి ఇక్కడ ధరలు పెరిగినవి అని చెప్పినారు. మరి కేంద్ర ఆర్థిక మంత్రి ప్రణబ్‌ముఖర్జీ గారు పార్లమెంటులో గత నెలలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా ఆమాట అనలేదు.

ఇండస్ట్రియల్ సెక్టార్‌కు సంబంధించినంతవరకు ధరల కంపారిజన్ లో ఆ ఇంపాక్ట్ ఉందన్నారు కానీ essential commodities సంబంధించిన దాంట్లో ఆ ఇంపాక్ట్ దీనిమీద ప్రభావం ఉందని ఆయన అనలేదు. ఇక్కడ వంకాయలకి, బీరకాయలకి world economy ఏరకంగా సంబంధమో నాకు అర్థం కావడంలేదు. మీకు బ్రహ్మాండమయిన నెట్‌వర్క్ ఉంది ఈ నెట్‌వర్క్ అనేక సంవత్సరాలనుండి పబ్లిక్ డిస్ట్రిబ్యూటింగ్ సిస్టమ్ ఎస్టాబ్లిష్ అయింది. ఎక్కడనుంచి ఏమి తెచ్చుకోవాలి అనే తపన ఉంది తప్ప, ప్రపంచ ఎకానమీని తెచ్చి దీంట్లో ఇమిడ్చి మాట్లాడటం నాకు అర్థం కాలేదు. ఆ నోటు ఎలా ఇచ్చారో నాకు ఎక్స్‌ప్లయిన్ చేయమనండి. వంకాయ ధర అమెరికాలో పెరిగిందా, రష్యాలో బంగాళాదుంపల ధర పెరిగిందా వారిని చెప్పమనండి. సివిల్ సప్లైస్ ఆఫీసర్లు ఇక్కడే ఉన్నారు. ఒక డాలర్‌కి మించి ఈ ఐదు సంవత్సరాలలో essential commodities అమెరికాలో, జపాన్ లో రష్యాలో, చైనాలో అడగమనండి అదేమీ లేకుండా ఆ మాట అందులో పెట్టి ప్రపంచ మాంద్యం వల్ల ఇక్కడ ధరలు పెరగడం ఏమిటండీ ? అలాంటి మాటలు వద్దు. నేటివ్ లీడర్‌గా, మంత్రిగా మీరు చెప్పేది చెప్పండి. అమెరికాలో ఇన్ని డాలర్ల ఎకానమీ ఈ ఐదు సంవత్సరాలలో ఫుడ్ ప్రైసెస్ పెరిగాయో చెప్పమనండి. ఒక్క ధర అక్కడ పెరగడం లేదు. ఇక్కడ ఎందుకు పెరుగుతుంది అంటే డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ లో మనకు కొంత ఇబ్బంది ఉంది. ఇంపోర్టు పల్స్ లో కొంత ఇబ్బంది ఉంది. నేటివ్ మంత్రి గా చెప్పండి కానీ ఆఫీసర్లు రాసినటువంటి మాటలు ఇక్కడ చెపితే ఏరకంగా రిలవెంటో నాకు అర్థం కావడంలేదు. Let us not go like that. మనం we are all citizens. Let them evolve a proper system. ఏరకంగా అమెరికాలో ఉన్నారు ఏరకంగా ఇండియాలో ఉంటున్నాము. 60 ఏళ్ళు రష్యాలో గోర్బచెవ్ రాకముందు ఒక్క సెంటు రైస్ పెరగలేదు ఎట్లా ఉందా ఎకానమీ. కాబట్టి మంత్రిగారిని నేను కోరేది మీ ఆలోచనలతోటి మీరు మాట్లాడండి మీరిక్కడ చదువుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరగడం వల్ల ధరలు పెరిగాయంటే ఎలా ? అక్కడ సిస్టమ్ వేరు.

మిస్టర్ ఛైర్మన్: వెంకట్రావుగారు, ఇప్పుడు ప్రతి వాళ్ళు ఎక్స్‌పర్టులు కారు, లీడర్లు ప్రతి వాళ్ళు they are linking with globalization. అందరూ ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్ అనంటున్నారు కాబట్టి వారంటున్నారు.

శ్రీ పాలడుగు వెంకట్రావు: కానీ ప్రణబ్ ముఖర్జీ గారు అనలేదు సార్. దయచేసి మంత్రిగారు మీరు నేటివ్ ఆలోచనలు పెట్టండి ఆరకమైన ఆలోచనలతోటి మీరు సమాధానం చెబితే ప్రజలకు ఉపయోగపడటానికి అవకాశం ఉంది.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మనకు ఎక్కువ సమయం లేదు గనుక విశ్లేషించే అవకాశం కూడా లేదు. ధరలు పెరగడానికి ముఖ్యమైనటువంటి కారణం స్పెక్యులేటివ్ వ్యాపారం. మీరొకటిచెప్పండి ఉత్పత్తి పెంచాలని చాలా మంది మాట్లాడారు. 2009-10 రాష్ట్రంలో 156 లక్షల టన్నుల ఆహారధాన్యాలు పండాయి. 2010-11 లో 190 లక్షల టన్నులు పండాయి. దేశంలో 2009-10 లో 218 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు పండాయి. 2010-11 లో 233 మిలియన్ టన్నులు పండాయి. ఆహారోత్పత్తి పెరిగింది కదా మరి ధరలు ఎందుకు పెరిగాయి? ఇవాళ మీరు వెండి బంగారం ధలులు చూడండి వెండి ధర ఈరోజు కిలో రూ.54000 అయింది. మీరు చూడండి లక్ష రూపాయలకు కిలో వెండి ధర కాకపోతే అడగండి. బంగారం ధర రూ.25000 అవుతది. పెట్రోలు ధరలు ఇంకా నాలుగేళ్ళలో లీటరు 100 రూపాయలు అవుతుంది. అంటే ప్రొడక్షన్‌కు డిస్ట్రిబ్యూషన్‌కూ లింకుందా అధ్యక్షా?

మ.1.20

వాస్తవంగా అన్ని దశలలోనూ స్పెక్యులేషన్ వల్లనే ధరలు పెరుగుతున్నాయి. ఉదాహరణకు, ఈరోజు మదనపల్లిలో టమాటా కిలో 50పైసలకు, ఒక్క రూపాయికి అమ్ముతుంటే హైదరాబాద్‌లో టమాటా పచ్చడి కిలో రూ.80లుకు అమ్ముతున్నారు. ఒక కిలో టమాటా ముక్కలను పచ్చడిగా మార్చడానికి వాల్యు ఎడిషన్ ఏమిటి? దీనిలో అద్భుతమైన విజ్ఞానం ఏమైనా ఉందా? ఒక అర్ధ గంట బయటకు వెళ్లితే మనం కూడా పచ్చడిని తయారు చేసుకు రావచ్చు. ఒక్క రూపాయికో లేక ఐదు రూపాయలకో అమ్మే టమాటా పచ్చడిగా మారేటప్పటికి కిలో రూ.80లకు అమ్ముతున్నారు ఎందుకు? అలాగే, కందిపప్పు విషయంలో కూడా. క్వింటా కందులకు రూ.2500లకు మించి రైతుకు ఎక్కడా రాలేదు. వంద కిలోల కందులకు 80కిలోల కందిపప్పు వస్తుంది. దీనిని బట్టి కేజీ కందిపప్పు రూ.45లకు మించి అమ్మకూడదు. వాస్తవంగా, ఈరోజు మార్కెట్‌లో కందిపప్పు కిలో రూ.75ల నుండి రూ80ల వరకు అమ్ముతున్నారు. ఇప్పుడు కొంత ధర తగ్గింది. గతంలో అయితే వంద రూపాయలకు కూడా అమ్మిన సందర్భాలున్నాయి. రాబోయే రోజులలో మరల కందిపప్పు ధర పెరుగుతుంది. ఖచ్చితంగా, వచ్చే సమావేశాలలో మనం కందిపప్పు ధర గురించి చర్చిస్తాము. అంటే.. ఉత్పత్తికి, పంపిణీకి మధ్య లింక్ లేదు. ఇది అసాధ్యమా? ఈరోజు హైదరాబాద్ నగరంలో కోటి మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. గతంలో శాసన మండలిలో స్పెషల్ అగ్రికల్చర్ జోన్ల ఏర్పాటు గురించి అడిగితే, హైదరాబాద్ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఒక స్పెషల్ అగ్రికల్చర్ జోన్‌ను ఏర్పాటు చేస్తామని అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న పెద్దలు రోశయ్య గారు ప్రకటించడం జరిగింది. ఎం.ఎస్. స్వామినాథన్ గారు కూడా స్పెషల్ అగ్రికల్చర్ జోన్ గురించి సూచించారు. ఇప్పటివరకు స్పెషల్ ఎకానిమిక్ జోన్ల పేరిట బ్రాండెక్స్ కంపెనీలకు 60వేల ఎకరాలను ఇచ్చారు. అక్కడ బనియన్లు తయారు చేస్తారని, ఇంకా ఏదో తయారు చేస్తారని, ఉద్యోగావకాశాలు కల్పిస్తారనీ, నెలకు రూ.3000లు జీతం ఇచ్చి ఇంకా ఏవో తయారు చేస్తారని ఇస్తున్నారు. కాని , హైదరాబాద్ చుట్టు ప్రక్కల ఒక స్పెషల్ అగ్రికల్చర్ జోన్ పెట్టి రైతులకు ప్రోత్సాహకాలను ఇచ్చినట్లయితే హైదరాబాద్‌లో నివసిస్తున్న కోటి మంది జనాభాకు అవసరమైన పంటను పండించవచ్చు. ఫుడ్ అండ్ అగ్రికల్చర్

ఆర్గనైజేషన్  అర్బన్ అగ్రికల్చర్‌ను తయారు చేయమని ఒక సూచన చేసింది. హైదరాబాద్‌లో దాదాపు 1800 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. వీటిని ఎవరెవరో ఆక్రమించుకుంటున్నారు. ప్రభుత్వ భూములను రక్షించలేకపోతున్నాము. సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ క్రింద ఈ 1800 ఎకరాలతో ఒక ల్యాండ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయమని గతంలో కూడా సభలో చెప్పాను.  హైదరాబాద్‌లో నివసించే పేద మహిళలను సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి కొంత శిక్షణను ఇచ్చి, ఈ 1800 ఎకరాలలో సదుపాయాలను కల్పించడం ద్వారా కూరగాయల ఉత్పత్తిని చేపట్టడం వల్ల హైదరాబాద్‌లో వాతావరణం బాగు పడడమే కాకుండా, నగరం సుందరంగా తయారవుతుంది.  తాజా కూరగాయలు నగర ప్రజలకు దొరుకుతాయి. మహిళకు పేదరిక నిర్మూలన జరుగుతుంది. ఇది అసాధ్యమా? పైలట్ ప్రాజెక్టుగా ఒక 200 ఎకరాలలో ముందుగా ఈ విధంగా కూరగాయలను పండించేటట్లు చేస్తే సాధ్యాసాధ్యాలను అంచనా వేయవచ్చు. ఈ చిన్న పని చేయలేమా? మరొక ఉదాహరణ, కొత్త బియ్యం వచ్చినప్పుడు క్వింటా బియ్యాన్ని రూ.1300ల నుండి రూ.1400ల వరకు మనందరం కొనుక్కుంటాము. ఆరు నెలలు తిరగక ముందే మరల క్వింటా బియ్యం ధర రూ.2500లకు పెరుగుతుంది. రైతుకు మరల  పెట్టుబడి అవసరం కాబట్టి పంట రాగానే అమ్ముకుంటాడు. వివిధ ప్రాంతాలలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఒక ఐదు ల్యాండ్ బ్యాంకులను తీసుకోమనండి. ఈ ఐదు బ్యాంకులకు అటాచ్‌డ్‌గా ఒక కోల్డ్ స్టోరేజి ఫెసిలిటీ ఇవ్వమనండి. ఒక మధ్య తరగతి రైతు తాను పండించిన బియ్యాన్ని అమ్ముకోవడానికి వచ్చినప్పుడు అతను అమ్మకుండా బ్యాంకు ద్వారా వాటిని తాకట్టు పెట్టుకొని రైతుకు డబ్బులు  ఇవ్వమనండి. బస్తా బియ్యం తీసుకువస్తే, రూ.1400లు ఇచ్చి పంపమనండి. ఆరు నెలలు తరువాత మరల రైతును రమ్మనమని చెప్పి, అప్పుడు  అతనికి ఇచ్చిన రూ.1400ల మీద  వడ్డీ తీసుకోమనండి. కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచినందుకు అద్దె తీసుకోమనండి. ఈ విధంగా వసూలు చేసినా, రైతుకు ఇంకా ఆరేడు వందలు మిగులుతాయి. ఈ విధంగా చేస్తే,  రైతుకు 40 శాతం అధికంగా ఆదాయాన్ని పెంచవచ్చు. సామాన్య మానవునికి ఆహార ధాన్యాలను తక్కువ ధరకు అందించవచ్చు. ఇది అసాధ్యమా? పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఐదు ప్రాంతాలలో చేయమనండి. ఎందుకు కాదో చూద్దాం.

సచివాలయం ఎదురుగా కూరగాయలను  అమ్ముతారు.  అవి ఎంత చౌకగా ఉంటాయో, ఎంత తాజాగా ఉంటాయో మీరే  చూడండి. ఈ విధంగా అన్ని చోట్ల ఎందుకు చేయలేము? ఎం.ఎల్.ఏ క్వార్టర్లకు వ్యాన్‌ల్లో వచ్చే కూరగాయలు సగం చెడిపోయి ఉంటాయి.  మిగతా సగం అడ్డగోలు రేట్లకు  అమ్ముతారు. అదే, సచివాలయానికి వచ్చే కూరగాయలను రైతులు  ఆర్టీసీ బస్సుల్లో తీసుకు వచ్చి అమ్ముకుంటారు. రైతును వినియోగదారుణ్ణి చేయలేమా? ట్రెడిషనల్ విజిడమ్‌లో ఇవ్వన్నీ మనకు ఉన్నాయి. మనం ఆధునిక మానవులమైపోయి అన్నీ  నాశనం చేసుకుంటున్నాం. పాత కాలంలో మనకు సంతలుండేవి. సంతలో ఉత్పత్తిదారులు, వ్యాపారులు వచ్చి అమ్ముకునే వాళ్లు అమ్ముకుంటుంటే,  కొనుక్కునే వాళ్లు కొనుక్కుంటారు. ఇప్పుడు సంతలు పోయి సూపర్ మార్కెట్లు వచ్చాయి. ధరలు మాత్రం విపరీతంగా పెరిగిపోయాయి. ఇటువంటి చిన్న, చిన్న ఇనిషియేటివ్స్‌ను తీసుకోకలిగితే మనం ధరలను చాలా ఈజీగా తగ్గించవచ్చు.  వినియోగ దారులపై భారాన్ని తగ్గించవచ్చు. మధ్య దళారీల పాత్రను తొలగించవచ్చు. వీటన్నింటిలోనూ  రాష్ట్ర ప్రభుత్వానికి పరిమితమైన అవకాశం ఉంటుందనే విషయాన్ని నేను ఒప్పుకుంటున్నాను. అనేకమైన మాక్రో ఎకనామిక్ ఫ్యాక్టర్స్ ఉంటాయి. అవి కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి.

2005వ సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యులు  శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి గారి నాయకత్వంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ పెట్రోలియం ప్రైసెస్ స్టడీ చేసి ఒక నివేదిక ఇచ్చింది. ఆ

నివేదిక లోక్‌సభ వెబ్‌సైట్‌లో కూడా ఉంది. ఆ నివేదికను చదవండి. ఆ కమిటీలో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు, ముగ్గురు ఎం.పీలు అన్ని పార్టీల వాళ్లు ఉన్నారు. జనార్ధన్ రెడ్డి గారి నాయకత్వంలో కమిటీ ఇచ్చిన సిఫారసులను అమలు చేయమని కేంద్ర ప్రభుత్వంతో చెప్పండి చాలు ఇంక ఏమీ చేయనక్కరలేదు. ఈ నివేదికలోని సిఫారసులను అమలు చేస్తే, పెట్రోల్ ధరలను పెంచాల్సిన అవసరం లేదు. ఈరోజు దేశంలో రెండు లక్షల కోట్ల రూపాయలను పెట్రోలియం ఉత్పత్తిదారుల నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నది. ప్రపంచ వ్యాప్తంగా ధరలు పెరిగాయని అంటున్నారు కాని, పాకిస్థాన్‌లో కాని, శ్రీలంకలో కాని పెట్రోలియం ధరలు మన కన్నా తక్కువగా ఉన్నాయి. అక్కడ తక్కువగా ఉన్నాయనే విషయాన్ని ప్రభుత్వాలు ఎందుకు గుర్తించడం లేదు? పెట్రోలియం ఉత్పత్తులపై రాష్ట్రం విధించే పన్నులనైనా వాల్యుం న్యూట్రల్ చేస్తారా అని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని సింపుల్‌గా అడుగుతున్నాను. అధ్యక్షా, రూ.40లు పెట్రోల్ రేటు ఉంటే 10 శాతం పన్ను విధిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి నాలుగు రూపాయలు పన్ను కట్టడం జరుగుతుంది. అదే పెట్రోల్ ధర రూ.50లు అయితే అదే పది శాతం పన్ను ఉంటే వినియోగదారుడు లీటరు పెట్రోల్‌కు ఐదు రూపాయలు పన్ను కట్టవలసి వస్తుంది. అంటే.. ప్రజలు భారాలను మోస్తుంటే, ఆ భారాలపైన ప్రభుత్వాలు పన్నులను విధించడం న్యాయమా? వాల్యూ న్యూట్రల్ చేయమనండి. లీటర్ పెట్రోల్ ధర రూ.40లు ఉన్నప్పుడు 10 శాతం పన్ను ఉంటే ప్రభుత్వానికి పన్నుల రూపంలో నాలుగు రూపాయలు రావాలి. అదే, రూ.50లు ఉన్నప్పుడు ఆటోమేటిక్‌గా లీటర్ పెట్రోల్‌కు విధించే పన్నును 8 శాతానికి తగ్గించమనండి. లీటర్ పెట్రోల్ ధర రూ.30లు ఉన్నప్పుడు కావాలంటే 13 శాతానికి పెంచుకోమనండి. వాల్యూను న్యూట్రల్ చేస్తే ప్రభుత్వానికి ఆదాయం తగ్గకుండా ఉండడమే కాకుండా, ప్రజలకు కూడా భారం కాదు. దీనిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను చేయమనండి. ఈరోజు విమానాలలో వాడే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్ను కన్నా పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయాణించే ఆర్టీసీ బస్సులలో వాడే డీజిల్‌పై విధించే పన్ను రెండు, మూడు రెట్లు అధికంగా ఉంది. ఇది న్యాయమా చెప్పండి? విమానాలలో ప్రయాణించే ప్రయాణీకులకు రాయితీలు కావాలి. విలాసవంతమైన కార్లలో వాడే డీజిల్‌పైన సబ్సిడీ ఎందుకు? ఇరవై వేల కోట్ల రూపాయలను అలాంటి సబ్సిడీల రూపంలో కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి జైరాం రమేష్ గారు చెప్పారు. అవసరమైతే, వాళ్ల మీద స్పెషల్ వ్యాట్ వేయవచ్చు. విలాసవంతమైన రూ.15లక్షలు, రూ.20లక్షల ఖరీదు చేసే కార్లు ఉన్నవాళ్లకు వాళ్లు వాడే డీజిల్ పైన సబ్సిడీ ఇవ్వడం న్యాయమా? కనీసం 10లక్షలు విలువ చేసే కారు ఉన్న వారిపైన రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ వ్యాట్ వేయడం ద్వారా వచ్చే డబ్బును వినియోగదారులకు రిలీఫ్‌గా ఇవ్వండి. వినియోగదారులకు కాకపోతే, ఆ డబ్బును ఆర్టీసీ వాడే డీజిల్ పైన రాయితీగా ఇవ్వమనండి. దాని వల్ల రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసే ప్రయాణీకులకైనా మేలు కలుగుతుంది. ధరల మూవ్‌మెంట్‌పై స్టడీ చేయడానికి, ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికి అఖిల పక్ష ప్రజాప్రతినిధులతో ఒక టాస్క్‌పోర్స్‌ను అపాయింట్ చేయమనండి. అధికారులతో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామంటే నాకు నమ్మకం లేదు. అధికారులతో ఏర్పాటు చేస్తే ఏదీ కావడం లేదు. పొలిటికల్ విల్ ఉండాలి. మధ్యదళారీలుంటారు. హోర్డింగ్ ఉంటుంది. ప్రైస్ మూవ్‌మెంట్‌ను మానిటర్ చేయడానికి శాసన మండలి సభ్యులతోనైనా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడానికి మీరైనా ఇనిషియేట్ తీసుకోండి అధ్యక్షా. శాసన సభ సభ్యుల సంగతి తరువాత చూద్దాం. ప్రైస్ మూవ్‌మెంట్‌ను ఎప్పటికప్పుడు స్టడీ చేయడానికి ఎం.ఎల్.సీలతోనైనా ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయండి. రాష్ట్ర ప్రభుత్వానికి సహకారంగా ఉంటాము. అడ్డగోలుగా కొన్ని వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి. ఈరోజు మార్కెట్‌లో వెల్లిగడ్డ ధర కిలో రూ.280లు ఉంది. భవిష్యత్తులో మానవ నాగరికతలో వెల్లిగడ్డ తినేవాళ్లు ఉండరనిపిస్తుంది. ఆ స్థాయికి వచ్చాం. అఖిల పక్షంతో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు

చేయమని మంత్రి గారితో చెప్పండి. ధరలను తగ్గించడానికి మనందరం ప్రయత్నం చేద్దాం. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

(ఆ సందర్భంలో తెలుగుదేశం సభ్యులు సర్వశ్రీ పోట్ల నాగేశ్వర్ రావు, పి. యాదగిరి, బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు తమ తమ స్థానాలలో నిలబడి సభలో మంత్రి శ్రీధర్ బాబు గారు ఒక్కరే ఉండడం ఏమీ బాగాలేదు కాబట్టి నిరసనగా సభ నుండి వెళ్లిపోతామని తెలియజేస్తూ, బయటకు వెళ్లి పోయారు.)

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, ఇప్పుడే ఒక మంత్రి గారు బయటకు వెళ్లారు.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, మేము చూస్తూనే ఉన్నాము. సభను అవమానించడం తప్ప మరేమి కాదు. మేము కూడా బయటకు వెళ్లిపోతాం.

మిస్టర్ ఛైర్మన్ : లక్ష్మీనారాయణ గారూ, No, No. దయచేసి కూర్చొండి. Session is going on. House is paying full attention. అర్థం చేసుకోండి. లైట్‌గా తీసుకొని టైం వేస్ట్ చేసుకోవడం ఎందుకు? ఇంతసేపు మాట్లాడినదంతా గంగలో కలిసిపోతుంది. చర్చను తేలికగా తీసుకున్నారని అంటారు. చర్చ సావధానంగా జరుగుతోంది. Everybody is hearing. మీరు కూడా బాగా శ్రద్ధగా విన్నారు. ఫాలో అయ్యారు. వాట్ మోర్ యూ వాంట్. కోరమ్ ఉంది. I can adjourn the House, when there is no quorum.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ అధ్యక్షా, కోరం లేదని మేము అనడం లేదు. సభలో ఉండాల్సిన మంత్రులలో కనీసం 50 శాతమైనా ఉండాలి కదా. కనీసం ఐదారుగురు మంత్రులైనా సభలో ఉండాలి కదా.

MR. CHAIRMAN : I will discuss that matter. సంఖ్య కోసమా మీరు అడిగేది. చర్చ బాగా జరిగింది కాబట్టి దానిని లైట్ చేయవద్దని కోరుతున్నాను. ఇంతటితో దానిని వదిలేయండి.

1.30pm

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ఇక్కడ నుండి ఒక మంచి సందేశం సమాజానికి వెడుతుంది. మన సభ ఎంత సజావుగా సాగుతోందో అసెంబ్లీకూడా అలాగే జరిగితే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : అక్కడ కూడా సీనియర్లు చాలా మంది ఉన్నారు. మనం వారి గురించి ఇక్కడ అనకూడదు.అసెంబ్లీ, కౌన్సిల్ సిస్టర్ బాడీస్. ఇప్పుడు మినిస్టరు గారు రిప్లై ఇస్తారు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, సహచర మంత్రి వర్గ సోదరులు సంబంధిత కానిస్టిట్యూయన్సీకి వెళ్లడం తదితర కారణాల వల్ల రాలేకపోయారు, దానిని తమ దృష్టికి కూడా తీసుకువచ్చారు. ఇకపై మిగతా మంత్రులు ఈ సభలో ఉండే విధంగా, ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెడతానని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ధరల పెరుగుదలపై శాసన మండలి గౌరవ సభ్యులు డా. మసాల పద్మజ, సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, బి. చెంగల్రాయుడు, రుద్రరాజు పద్మరాజు, చుక్కా రామయ్య, పాలడుగు

వెంకట్రావు, డా. కె. నాగేశ్వర్, పువ్వాడ నాగేశ్వరరావు తదితరులు ఈ సుదీర్ఘ చర్చలో పాల్గొని ప్రధానమైన అంశాన్ని సభ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. అధ్యక్షా, మనందరికీ తెలిసిన విషయమే మన రాష్ట్ర ఆర్థిక వనరులు, దేశ ఆర్థికవనరులు, అంతర్జాతీయ ఆర్థికవనరులతో ముడి పడి ఉన్నది. గ్లోబలైజ్డ్ ఎకానమీలో ఫుడ్, ఇండస్ట్రీస్, మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్లలో అంతర్జాతీయ స్థాయిలో అన్ని కోణాలనుండి సప్లై, ప్రొడక్షన్ ఏ విధంగా ఉన్నది, కన్‌జమ్షన్ ఏ విధంగా ఉన్నదో తెలియజేయడంలో భాగంగా నా వంతు ప్రయత్నం చేస్తాను. ముఖ్యంగా, కందిపప్పు, మినపప్పు, శనగపప్పు వంటి పల్సెస్ విషయంలో ఈ రోజు మనం చేసే ఉత్పత్తి కంటే రెట్టింపు స్థాయిలో కన్‌జమ్షన్ ఉన్నది. ఇటువంటి తరుణంలో గ్లోబల్ వ్యవస్థ అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ విషయాన్ని మనవి చేస్తున్నాను. ఆఫ్రికన్ దేశాలనుండి పల్సెస్‌ను మనం దిగుమతి చేసుకుంటున్నాము. గ్లోబలైజేషన్ కారణంగా ఇంపోర్ట్ చేసుకున్నప్పుడు ఆయా దేశాలలో ఉన్న ధరలకు అనుగుణంగానే ఇక్కడ మన ధరలు సూచించబడతాయనేది మా ఉద్దేశం తప్ప మరొకటి కాదు. అయితే ఇవన్నీ వంకాయలకు ఇతర కూరగాయలకు వర్తిస్తాయని కాదు. కొన్ని ప్రత్యేకమైన పల్సెస్ విషయంలో ఇటువంటి ధరలు ఉంటాయని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా షుగర్ విషయంలో గ్లోబల్ కాంటెక్స్ట్‌ను మనం అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

రెండవ విషయానికి వస్తే వ్యవసాయానికి సంబంధించి ఇన్‌పుట్స్ కేవలం మన దేశానికి రాష్ట్రానికి సంబంధించి లేదు. అంటే ఫెర్టిలైజర్స్‌ను మనం ఎక్కువ శాతం ఇంపోర్ట్ చేసుకుంటున్నాము. ఈ క్రమంలో కన్స్యూమర్‌కి ఇచ్చే ఉత్పత్తి వ్యయంతో ముడి పడి ఉంటున్నది. అంతర్జాతీయంగా ఫుడ్ ఇన్‌ఫ్లేషన్ ఉంది కాబట్టి ఇక్కడ కూడా ఉండడంలో తప్పు లేదని నేను అనడం లేదు. తప్పకుండా ఇందులో మా బాధ్యత కూడా ఉన్నది. ఇంటర్నల్ సిస్టమ్స్ మీద తీసుకోవలసిన వాటిపై గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు. ఈ రోజు మార్కెటింగ్ మెకానిజం మీద సూచనలు చేశారు. మార్కెటింగ్ ఇంటర్వెన్షన్ మీద, అలాగే సప్లైని ఏ విధంగా ఇంప్రూవ్ చేయాలనే వాటిపై అనేక సూచనలు చేశారు. వీటిన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఫుడ్ ఇన్‌ఫ్లేషన్‌ను వీలైనంతవరకూ స్టెబిలైజ్ చేయాలనే ప్రధానమైన అంశంగా మేము అర్థం చేసుకోవడం జరిగింది. నేడు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న జనాభా పెరుగుదలకనుగుణంగా ఫుడ్ ప్రొడక్షన్ లేదు. ఆహార పదార్థాల విషయంలో గోబల్ స్ట్రెస్ ఉన్నది. దీనివల్ల మన దేశానికి, రాష్ట్రానికి ఇంపాక్ట్ పడుతున్నదనే విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాంటి సమయంలో మీరు చేసిన సూచనలు ఏవైతే ఉన్నాయో, అదే విధంగా మన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారు అదే కోణంలో ఆలోచించి వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్, సివిల్ సప్లయస్ శాఖ, కన్స్యూమర్ శాఖ, వంటి శాఖల సమన్వయంతో రాష్ట్రంలో ఉన్న ఫుడ్ ఇన్‌ఫ్లేషన్‌కు సంబంధించిన ధరల పెరుగుదలపై రాష్ట్రం కొన్ని ప్రత్యేకమైన నిర్ణయాలు తీసుకుని అదుపు చేయాలనేది వారి ఉద్దేశం. ఇది పెద్దల సభ కనుక గౌరవ సభ్యులు వినియోగదారునికి లాభపడే సూచనలు ఇచ్చారు. వాటికీ, మా ప్రొసీజరల్ డిఫికల్టీస్‌కు సమాలోచన చేసి మీరిచ్చే మంచి సూచనలు స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అయితే, పెరుగుదల లేదని మేము అనడం లేదు. పెరుగుదల ఉన్నది. ఆ రోజున డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, పెద్దలు కాసు కృష్ణారెడ్డి గారు పౌరసరఫరాల మంత్రిగా ఉన్నప్పుడు, రెండు సంవత్సరాల క్రితం పిడిఎస్‌కు సంబంధించి దాదాపు 20 కేజీల బియ్యాన్ని రెండు రూపాయల రేటుతోను, పామాయిలు ఒక లీటరు రూ.40లు, కందిపప్పు కూడా కిలో రూ.30లతో సుమారు రూ.115ల ప్యాకేజీ ఉండేది.

మ. 1.40

ఈ రోజున ధరల పెరుగుదల ఉన్నప్పటికీ రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని సుమారు 20 కేజీల వరకూ ఇస్తున్నాము, పామాయిల్‌కు సంబంధించి ఒక లీటరుకు ఆ రోజున రూ.40లకు ఇస్తే, ఈ రోజున రూ.30లకు ఇచ్చాము. ఎందుకంటే, ఆయిల్‌కు సంబంధించిన అంశం విషయంలో గ్లోబల్ ప్రైసెస్ మీద ఆధారపడి ఉన్నాయి. పామాయిల్ కుడా కేంద్ర మార్కెట్ ప్రైసెస్‌కు తక్కువ అవగానే, ఇక్కడ కూడా తక్కువకు ఇవ్వడం జరిగింది. అలాగే కందిపప్పు కూడా గతంలో రూ.90లు ఉంటే, ఈ రోజున రూ.50లకు ఇవ్వడం జరుగుతోంది. ప్రస్తుతం ఈ ప్యాకేజీ సుమారు రూ.125లు అయింది. డాక్టర్ పద్మజ గారు మొదలుపెడుతూనే క్రిటిసిజముతో మొదలుపెడతారు. ప్రభుత్వంపై పూర్తిస్థాయిలో ఆరోపణలు చేయాలి, ప్రభుత్వాన్ని ఫిక్స్ చేయాలనే ఉద్దేశ్యంతోనే వారు intellectualగా ప్రతి అంశాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మేము చెప్పేదేమంటే ....

శ్రీమతి మసాల. పద్మజ : సార్, ఈ రోజు రుద్రరాజు పద్మరాజు గారు కూడా ఆయన మనసులోని మాటలను చాలా విషయాలు బయటపెట్టారు, ప్రభుత్వంలో ఉన్నటువంటి లోపాలు ...

శ్రీ డి. శ్రీధర్ బాబు : ఎవరూ లేవని అనడం లేదు, పెద్దలందరూ, సీనియర్లు కూడా ఆ సభను, ఈ సభను చూస్తున్నారు, ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా నడుస్తున్నది, పౌరసరఫరాలకు సంబంధించిన ఆహార వ్యవస్థను కూడా చూస్తున్నారు. ఈ marketing inefficiencyని ఏ విధంగానూ ముందుకు నడపకుండా చూడడానికి ప్రయత్నం చేస్తున్నాము! ఇందులో fundamental aspectని చూడాలి. బిపిఎల్ క్రింద సుమారు రెండు కోట్ల కుటుంబాలకు రూ.125ల ప్యాకేజీని ఆచరణలో అందచేయడం జరుగుతోంది. జనాభాలో రికార్డు పరంగా చెప్పినా, చెప్పకపోయినా ఈ రోజున దాదాపు 70 శాతం మందికి రూ.125ల ప్యాకేజీని ఇవ్వడం జరుగుతోంది. ఇక 30 శాతం మందికి ఇవ్వవలసిన అవసరం ఉంది, దాని గురించి మీరందరూ మాట్లాడుతున్నారు...

శ్రీ చేరుపల్లి సీతారాములు : అవి కూడా ఎక్కడా అమలుజరగడం లేదు.

శ్రీ డి. శ్రీధర్ బాబు : లేదు సార్, అమలు జరుగుతోంది, ఎందుకంటే నేను ప్యాకేజీ అని ఎందుకంటున్నానంటే, రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని, పామాయిల్‌ను, కందిపప్పును, సప్లై చేస్తున్నాము. షుగర్‌కు సంబంధించి అది సెంట్రల్ అలాట్‌మెంట్ కనుక, ఈ రోజున యూనియన్ గవర్నమెంట్ మనకు ఇవ్వవలసిన అవసరం ఉంది కనుక, మనకు ఇచ్చే, సెంట్రల్ అలాట్‌మెంట్లలో ఈ విధంగా సరిచేసుకుని, ఇన్ని కోట్ల కుటుంబాలకు ఇచ్చే కార్యక్రమంలో అరకేజీ షుగర్‌ను కూడా ఈ ప్యాకేజీలో భాగంగా అందచేయడం జరుగుతోంది. ఇక్కడ పెద్దలందరూ కూడా సభలో ఉన్నారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం సుమారు రెండు కోట్ల కుటుంబాలను ఆదుకునే ప్రయత్నంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని ఒక సాహసోపేత నిర్ణయం తీసుకుని, ఎవరు ఏమన్నప్పటికీ, మా స్టేట్‌మెంట్లను డిఫెన్స్ చేసుకుంటూ వారందరికీ తెల్ల రేషన్ కార్డులను కూడా ఇవ్వడం జరిగింది. రాబోయే కాలంలో 2011 సెన్సెక్స్‌ను పరిగణనలోనికి తీసుకునే సెంట్రల్‌గవర్నమెంట్ అలాట్‌మెంట్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. అంతేగాకుండా వివిధ కమిటీల ద్వారా వచ్చిన నివేదికలను ఆధారం చేసుకుని, ఈ రోజున రాష్ట్రప్రభుత్వానికి వచ్చే Essential Commodities పరంగా, పిడిఎస్ పరంగా వచ్చే కమాడిటీస్‌ను ఇన్‌క్రీజ్ చేసుకునే దానిలో భాగంలోనే ఉన్నామని తమరి ద్వారా గౌరవసభ్యులకు

తెలియజేస్తున్నాను. ఈ రోజు Market Intervention Fund గురించి అందరు సభ్యులు మాట్లాడారు. దీనిని ఒక హెడ్ క్రింద తీసుకోకపోయినా, ప్రతిసారి ఆ అవసరాలను దృష్టిలోపెట్టుకుని, రాష్ట్ర ప్రభుత్వం వివిధ కోణాల నుంచి ఆలోచన చేసి, ప్లాన్ బడ్జెట్‌లో ఉన్నా, లేకపోయినా, డబ్బులు కేటాయించి, దీనిలో re-appropriation చేసి, డబ్బులు ఉన్నా, లేకపోయినా రూ.500 కోట్లు కాకుండా, ఇంకా అదనంగా ఇస్తోంది. రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రధానమైన అంశాలను ముందుకు తీసుకువెళ్ళి, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండును మీరు అడిగిన దానికంటే, ఇంకా ఎక్కువగా ఖర్చు చేస్తున్నదని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఫుడ్ ఐటమ్స్ గురించి మాట్లాడారు, లక్ష కోట్లకు సంబంధించి మనం ఆయిల్‌ను ఇన్‌పుట్ చేసుకుంటున్నాము, ఇందులో నాగేశ్వరరావు గారు ఇచ్చిన సలహా ప్రకారం, దీనిలో కనీసం 30 కోట్ల వరకూ తగ్గించవచ్చు. దీనికి బదులు మనం భారత దేశం నుంచి ఎక్స్‌పోర్ట్ చేసేదేమిటంటే, బనానా, జీడిపప్పు, మొదలైనవి చేస్తున్నారు. అంటే, మన భారతదేశంలో పిల్లలకు కావలసిన క్యాలరీసును ఇతర దేశాలకు ఎగుమతి చేసి, వాళ్ళ దగ్గర ఉన్న ఆయిల్‌ను మనం దిగుమతి చేసుకుంటున్నాము. ఇందులో కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఉంది. కానీ, ఈ ఆహారానికి సంబంధించి మన దేశంలో ప్యాకేజీని ఎందుకు తీసుకోలేదు? అలా తీసుకోకపోవడం వలన ఎన్నో క్యాలరీల ఆహారాన్ని ప్రజలకు అందించలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పాలసీలు ఏవైతే ఉన్నాయో, వాటిల్లో డిస్ట్రిబ్యూషన్లలోనూ, ఇంపోర్టులు చేసుకోవడంలోనూ చాలా తప్పులు ఉన్నాయి. ఆ తప్పులను సరిదిద్దడానికి మనకు ధైర్యం కావాలి. ఆ ధైర్యాన్ని మనం తీసుకుంటే తప్ప ఇటువంటివి ఏవీ కూడా చేయడానికి కుదరదు. లేకపోతే లక్ష కోట్ల రూపాయలకు సంబంధించి ఏ విధంగా ఇంపోర్టు చేసుకుంటారండీ? ఇది ఏ రకమైన న్యాయం? ఇక్కడ ఏ ఎకానమీ చెపుతోంది! మన రాజ్యాంగం ఏం చెబుతోంది? ఇది సోషలిస్టు ఎకానమీ అంటారా? ఇది ఎలా సాధ్యం. మీరు తెగబడాలి తప్ప, లేకపోతే ఏదీ అయ్యే పని కాదు.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, పెద్దలు చెప్పిన ప్రధానమైన అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయాలతో పాటు, అక్కడ డిమాండ్ చేయవలసిన అవసరం ఉందని వారు బాధ్యతను గుర్తు చేస్తున్నారు. వీటి విషయంలో మా వంతు బాధ్యతగా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కూడా కోరడం జరుగుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, గౌరవ సభ్యులు చెప్పిన దాని ప్రకారం పేదవారికి ఇచ్చే 20 కేజీల రైస్ సరిపోవడం లేదని పెద్దలు చుక్కా రామయ్య గారు, డాక్టరు గారు, సీతారాములు గారు చెప్పడం జరిగింది. వీటికి సంబంధించి జాతీయ ఆహార భద్రత చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచన. అతి త్వరలోనే దానిని చట్టంగా తీసుకువచ్చే నేపథ్యంలో మనం అనుకున్న దానికంటే, ఎక్కువగా సామాన్యునికి, పేదవానికి, మీరు అనుకున్న 35 కేజీల కంటే ఎక్కువ బియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకురావడంతోపాటు, అది కూడా కేజీ బియ్యం రెండు రూపాయలతో ఈ రాష్ట్ర ప్రజలకు అండగా నిలబడే ఉద్దేశ్యంతోనే మా ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, మేము మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రజల వద్దకు వెళ్ళి ఏదైతే చెప్పామో, తిరిగి మళ్ళా వారి వద్దకు వెళ్ళేటప్పుడు అంతకన్నా ధీటుగా మేము చేసిన కార్యక్రమాలను చెప్పడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇక ప్రధానంగా ఉల్లిపాయల ధరలు పెరిగాయి. ఆ పెరిగిన ధరల విషయంలో ప్రభుత్వం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేసి, చాలా వరకూ రైతుబజార్ల ద్వారా price stabilization తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఉల్లిపాయలు ఎక్కువగా మహారాష్ట్రలో ఉత్పత్తి అవుతాయి. అంతేగాకుండా, ఆనియన్ ట్రేడింగ్‌లో బ్లాక్ మార్కెటింగ్ చేద్దామనుకున్న వాళ్ళు, wholesalers, hoarding and black-marketing విషయంలో ఎటువంటి అక్రమాలు జరగకుండా చర్యలు

తీసుకోవడం జరుగుతోంది. అంతేగాకుండా, ఉల్లిపాయలకు సంబంధించి మా ప్రభుత్వం మార్కెటింగ్ డిపార్టుమెంట్ ద్వారా, ప్రభుత్వ అధికారులు రైతుబజార్ల ద్వారా ఉల్లిపాయలను సప్లై చేయాలనే ఉద్దేశ్యంతో నేరుగా ఆ ప్రాంతాలకు వెళ్ళి వాటిని కొని, రైతు బజార్లకు అందచేయడం జరిగింది.

మ.1.50

తద్వారా చాలా వరకూ కంట్రోల్ చేయడం జరిగింది. ఎవరైతే హోల్డ్ చేద్దామనుకున్నారో, బ్లాక్ మార్కెటింగ్ చేద్దామనుకున్నారో, అట్లా చేయనీయకుండా స్టెబిలైజేషన్ తీసుకొచ్చి మనకు కావలసిన ఉల్లిపాయలను పూర్తి స్థాయిలో ఇచ్చామని కాదు కాని, రైతు బజార్ల ద్వారా అందించడం జరిగింది. ఇంకా ఆ కార్యక్రమం కొనసాగించే సమయంలో తిరిగి స్టెబిలైజేషన్ రావడం, ఉల్లిపాయల ధరలు తక్కువ కావడం జరిగింది. ఇందాక పద్మరాజు గారు చెప్పారు, చెంగల్రాయుడు గారు కూడా చెప్పారు, ఒక రూపాయికి ఉల్లిపాయలు అమ్మిన సందర్భంలో ఇక్కడ స్టెబిలైజేషన్ జరిగింది. ఆ తరుణంలో వారు అక్కడకు వెళ్లడం జరిగిందని నేను అనుకొంటున్నాను. ఆ విధమైన కార్యక్రమాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి, వీలైనంత వరకూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నాలను చేయడం జరిగింది తప్ప, ఉల్లి పాయల ధరలు పెరిగితే పెరగనీ, మాకు సంబంధం లేదని మేము అనుకోలేదు.

ఇక వెజిటబుల్స్ విషయంలో గౌరవ సభ్యులు చెప్పారు. రూ.99 లకు, రూ.49 లకు ప్యాకేజీలు వున్నాయి, ఆ ప్యాకేజీలకు సంబంధించిన అంశం ఎక్కడా కూడా అందుబాటులో లేవని చెప్పడం జరిగింది. దానికి సంబంధించిన స్టేట్‌మెంట్స్ వారికి పంపించడం జరుగుతుంది. ఎక్కడైతే రైతు బజార్లు వున్నాయో హైదరాబాదు, రంగారెడ్డి, విశాఖపట్నం, కర్నూలు, కృష్ణ, చిత్తూరు, వరంగల్లు, గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం, వెస్ట్, ఈస్ట్ గొదావరి, నల్గొండ, మహబూబ్‌నగర్, జిల్లాలలోని రైతు బజార్లలో రూ.99, రూ.49ల ప్యాకేజీలకు సంబంధించిన వెజిటబుల్స్ అందించడం జరిగింది.

డా. మసాల పద్మజ : కర్నూలులో రెండు రోజులకే చేతులెత్తేసారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు : రేట్లు ఎక్కువగా వున్నపుడు ఇంటర్‌వెన్షన్ వుంటుంది. స్టెబిలైజేషన్ వున్నపుడు ఇంటర్‌వెన్షన్ వుండదు. అను నిత్యమూ ఇంటర్‌వెన్షన్ చేస్తే, ఆర్థిక వ్యవస్థలో ఇబ్బందులు వస్తాయి. ఒకవేళ అటువంటివి ఏమైనా వున్నాయేమో కనుక్కొని, సామాన్య ప్రజానీకం కనుక ఇబ్బందులు పడుతున్నట్లయితే, రాబోయే కాలంలో అట్లా జరుగకుండా కార్యాచరణ చేయడం జరుగుతుంది. We will take everything in the positive aspect. This is a simple subject. We are not taking it politically. నాకు తెలుసు, ఫుడ్ ఇన్‌ఫ్లేషన్ వుంది, ఫుడ్ ధరలు పెరిగాయి.

ఎస్సెన్షియల్ కమాడిటీస్ ధరలు పెరగడం వల్ల సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని రాబోయే కాలంలో మెరుగైన రీతిలో సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువులను సరియైన ధరలకు అందించే ప్రయత్నం చేస్తాము, ధరల పెరుగుదలను నిలుపుదల చేసి, వాటిని తగ్గించే ప్రయత్నం

చేస్తాము, అందుకు మీరందరూ ఇచ్చిన అమూల్యమైన సలహాలను, సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటాము. ఈ 106 రైతు బజార్లు పూర్తి స్థాయిలో ఫంక్షనింగ్ అవుతున్నాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఒక్క రైతు బజారుకు వెళదాము అందరమూ కలసి.

శ్రీ డి. శ్రీధర్ బాబు : మీరు వినాలి. ఇన్‌ఎఫిషియన్సీస్ ఎక్కడా లేవని నేను చెప్పడం లేదు. పూర్తి స్థాయిలో రైతు బజార్లలో అంతా బాగా జరుగుతోందని నేను చెప్పడం లేదు. కొన్ని రైతు బజార్లలో సరియైన పర్యవేక్షణ లేకుండా ఆ సంబంధిత మార్కెటింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కాని, లేక వ్యక్తిగత ఇబ్బందుల వల్ల కాని వారు చేసుకోలేకపోతున్నారని మీరు మా దృష్టికి తీసుకొచ్చారు కాబట్టి వాటిని సరిచేసే బాధ్యతను మేము తీసుకుంటాము. అది మా డిపార్ట్‌మెంట్‌కు సంబంధించింది కాకపోయినా రైతు బజారులలో అధునాతనమైన పద్ధతులను ఉపయోగించుకుని, రైతు నేరుగా కన్‌జ్యూమర్‌కు అమ్ముకునే పద్ధతిని ఆ నాటి ప్రభుత్వాలు తీసుకొచ్చాయి. ఐసిటిసిని ఉపయోగించుకుని, ఐ.టి.ని ఉపయోగించుకుని, ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది మన రాష్ట్ర ప్రభుత్వం.

ఈ 106 రైతు బజారులే కాకుండా రైతు బజారుల కాన్సెప్ట్‌ను పెద్దఎత్తున విస్తరింపచేయాలనీ ఇంకా ఎక్కువగా రైతు బజారులను ఏర్పాటు చేయాలని మన కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. అట్లా ఆలోచిస్తున్న తరుణంలో మనకు కేంద్రం నుంచి నిధులు కూడా వస్తాయి, కాబట్టి మన రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతు బజారులను పటిష్టం చేసే ప్రయత్నం చేస్తాము.

అట్లాగే గౌరవ సభ్యులు కొన్ని అంశాలను గురించి చెప్పారు, రైతు నేరుగా అమ్ముకోవడం లేదు, మధ్య దళారీలు తయారవుతున్నారని, ధరలకు సంబంధించి పట్టిక లేదని, ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారని చెప్పారు. మీరు ఇచ్చిన సూచనల మేరకు ఈ సభలో వ్రాసుకున్న వాటిని అన్నిటినీ అధికారుల సమీక్షకు తీసుకెళ్లి వారి ముందుంచి సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు మీరు సలహాలూ సూచనలూ ఇవ్వండి.

పువ్వాడ నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ, వ్యవస్థలో వున్న లోపాలను ప్రభుత్వ దృష్టికి మరొకసారి తీసుకురావడం జరిగింది. అధికార యంత్రాంగంతో పాటు కొంత మంది ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల వల్ల మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నామని చెప్పడం జరిగింది. తప్పకుండా ఆ విషయాన్ని సమీక్షించడం జరుగుతుంది. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నాలుగు రూపాయలు ఇస్తే, ఒక రూపాయి ప్రజలకు చెందుతోందని బాధను కొంతమంది గౌరవ సభ్యులు వ్యక్తం చేయడం జరిగింది.

అయితే కొన్ని అధునాతనమైన పద్ధతులను ఉపయోగించి, ఆధార్ ఐడెంటిఫికేషన్ నంబర్ ద్వారా, స్మార్ట్ కార్డ్ ద్వారా చేసే విధంగా ఆలోచన చేస్తున్నాము. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల విషయంలో అసలు కేసులను బుక్ చేయడం లేదు, దీనిని పట్టించుకోవడం లేదు, ఈ వ్యవస్థ నడవడం లేదని కొందరు గౌరవ సభ్యులు చెబుతున్నారు. డిసెంబరు 2010 నాటికి మొత్తం 7710 కేసులను బుక్ చేయడం జరిగింది. అందులో ఆరుగురిని అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఆ ఆరుగురూ ప్రతిపక్షాలకు సంబంధించిన వారై వుంటారు.

శ్రీ డి. శ్రీధర్ బాబు : ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్లలో పాలకపక్షం వారు, ప్రతిపక్షం వారూ వుంటారా అధ్యక్షా ? వారు సర్వీసు మోటోతో పని చేస్తారు. మా పాలక పక్షానికి సంబందించిన వారు వుంటారని నేను అనుకోవడం లేదు. దానికి ఒక ప్రిస్క్రైబ్డ్ క్వాలిఫికేషన్ వుంటుంది, ఇంటర్వ్యూ వుంటుంది, ఎగ్జామినేషన్ వుంటుంది. అందులో సెలక్ట్ అయిన వారు ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్‌గా వుంటారు. ఆరుగురు వారి పార్టీకి సంబంధించిన వారున్నారని గౌరవ సభ్యులు సభాముఖంగా ఒప్పుకున్నారు. మా పార్టీకి సంబంధించిన వారు కొందరేమైనా పరీక్షలో పాసయి వుండవచ్చు, ఇంటర్వ్యూలో సెలక్ట్ అయి వుంటే వుండవచ్చు. కాని నేరుగా మా పార్టీకి సంబంధించిన వారు ఎవరూ లేరు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మీరు కేవలం పేరుకు మాత్రమే టెస్ట్ కండక్ట్ చేస్తున్నారు. మీ వాళ్లు అందులో వుంటే టిక్ పెట్టి సెలక్ట్ చేసేస్తున్నారు. ప్రతిపక్షాలకు సంబంధించిన సానుభూతిపరులు వుంటే వారి పేర్లు తీసేస్తున్నారు. అందులో వాస్తవం వుందా లేదా అనేది చూడండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు : సిస్టమ్ క్లీన్‌గా వుండాలనే ఆలోచన అందరికీ వుంది. ప్రధానంగా మా గౌరవ సభ్యులు పద్మరాజు గారు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విషయంలో వారి ఆవేదన తెలియజేయడం జరిగింది. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి, విజిలెన్స్ విభాగం మా పరిధిలో లేదు. ఆ రోజున విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ పోలీసు డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ పరంగా వుండాలని నిర్ణయించడం జరిగింది. విజిలెన్స్ లేకపోవడం వల్ల కొన్ని సందర్భా లలో ఇబ్బంది అవుతోంది. విజిలెన్స్ వుంటే, సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారుల పరంగా బయాస్డ్ అవుతారని కూడా వుంది.

స్టేట్ పరిధిలో వున్న అంశాల విషయంలో ఎప్పుడైతే, ఎక్కడైతే అవసరం వుంటుందో, నిత్యమూ వారికి తెలియజేయడం జరుగుతుంది. విజిలెన్స్ విభాగంలో ప్రత్యేకమైన కార్యక్రమాలను, సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అంశాల పరంగా సమీక్షించుకోవలసిన బాధ్యత వారిది కనుక విజిలెన్స్ సెల్ మా డిపార్ట్‌మెంట్‌లో లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మ.2.00

మా శాఖలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అరెస్ట్ చేసే అధికారాలు లేవు. Depending upon the gravity of the offence మేము పోలీస్ అసిస్టెన్స్ తీసుకుని అరెస్ట్ చేయడం జరుగుతుంది. కానీ time lapse is too much. మా డిపార్ట్‌మెంట్ పరంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు అథారిటీ ఉంటే, టైమ్ గ్యాప్ లేకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. మనందరికీ తెలుసు. పెద్దలందరూ కూడా ఒప్పుకోవడం జరిగింది. ఈరోజు ఉత్పత్తి పెరుగుదల వల్ల ధరలు పెరుగుతాయి లేదా పెరగవు అనే చర్చ వచ్చింది. ఈరోజు Natural Gas కు సంబంధించి గానీ పెట్రోల్, డీజిల్ హైక్‌కు సంబంధించి గానీ స్పెక్యులేటివ్ ప్రైసెస్ పైన ఆధారపడి ఉంది అని చెప్పారు. దీన్ని ఎవరూ కాదనరు. నేను గౌరవ సభ్యుల దృష్టికి తీసుకు వస్తున్నాను, ఈ మధ్య ప్రైసెస్ విషయంలో గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడి గారి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీలో ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఫ్యూచర్ ట్రేడింగ్‌ను

అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటు ఉత్పత్తుల వరకు ప్రస్తుతానికి ఆపు చేయాలని ఈ కమిటీ సిఫారసు చేసింది. పది సంవత్సరాల క్రితం ఫ్యూచర్ ట్రేడింగ్‌లోకి ఆయిల్ అండ్ గ్యాస్ వెళ్లింది గనుక ధరల నియంత్రణ మన చేతుల్లో లేకుండా పోయిందనే అంశాన్ని కూడా ఆ కమిటీ గౌరవ ప్రధానమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వాటి విషయంలో అప్రమత్తంగా ఉండే ఈరోజు కమిటీ కూడా ఆ విధంగా సిఫారసు చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఆ అంశాన్ని పరిశీలిస్తున్నది. తప్పకుండా మీరు చెప్పిన ప్రధానమైన ఉద్దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుంది.

ఎల్‌పిజి గ్యాస్ విషయంలో ధరలు పెరుగుతున్నప్పుడు ఏమి చేస్తున్నారని సభ్యులు అడిగారు. ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి గారు రూ. 50/- రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి భరిస్తూ ప్రతీ కన్స్యూమర్‌కి సబ్సిడీ ఇచ్చారు. ఈరోజుకు కూడా దాదాపుగా 200 కోట్ల రూపాయలు ఈ రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తూ అదనంగా రూ. 25/- చొప్పున ప్రతి కన్స్యూమర్‌ను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నది. డీజిల్, పెట్రోల్ విషయంలో వాల్యూ న్యూట్రల్ అంశానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ చాలా దీర్ఘంగా ఆలోచన చేయమని గౌరవ సభ్యులు కోరారు. ఆ విషయాన్ని పరిశీలన చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా రెవెన్యూ రిసీట్స్ అవసరం. వాటిని బ్యాలెన్స్ చేయవలసిన అవసరం ఉంది. ఆ విషయంలో రెవెన్యూకు ఇబ్బంది లేకుండా ఉంటుందని గౌరవ సభ్యులు చెప్పిన సలహాలను తప్పకుండా ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుంది. డాక్టర్ గారు అనేక విషయాల్లో అంటే ప్రతి అంశంలోనూ ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేశారు. సరుకులు దొరకడం లేదు. బ్యాగు నిండా డబ్బులు తీసుకు వెళ్లినా చేతి నిండా సరుకులు రావడం లేదని చెబుతున్నారు. కానీ ఈరోజు ఆ స్థితి లేదు. ఈరోజు సరుకుతో పాటు ప్లాస్టిక్ బ్యాగ్ గానీ కవర్ గానీ అమ్మే వాళ్లే ఇస్తున్నారు. దాని డబ్బులు కూడా వాళ్లే భరిస్తున్నారు.

ఆ రోజు ఎన్‌టిఆర్ గారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించినప్పటికీ ఆ పథకం యొక్క ఆవశ్యకతను గుర్తించి మేము తిరిగి ఆ పథకాన్ని ప్రారంభం చేశాం. దాన్ని అమలు చేస్తామని మేము ఖచ్చితంగా చెబుతున్నాం. పెళ్లి చేసుకునే పరిస్థితి లేదని చెప్పారు. మా డిపార్ట్‌మెంటుకు సంబంధించి నిత్యావసర వస్తువులు పేదవాడికి అందుబాటులో ఉండే ఉద్దేశంతో పాటు వారి రోజు వారి జీవితావసరాలకు ఇబ్బంది లేకుండా చూడటంతో పాటు, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి కళ్యాణమస్తు ప్రోగ్రామ్ ద్వారా పేద జంటలకు పెళ్లిళ్లు చేస్తున్నాం. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. పెళ్లి చేసి చూడు, ఇల్లు కట్టి చూడు అనే పెద్దల సూక్తిని గుర్తు చేసుకుని ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లింది ఈ రాష్ట్ర ప్రభుత్వం అవునా, కాదా అని ఈ సందర్భంగా సభ్యులను కోరుతున్నాను.

డా.కె.నాగేశ్వర్ : చిరంజీవి గారు కాంగ్రెస్‌లోకి వచ్చారు కాబట్టి ఆయన చెప్పిన వంద రూపాయలకు వంట సరుకుల పథకం అమల్లోకి తెస్తారా అని అడుగుతున్నాను. ఆయనతో పాటు ఆయన పథకాలు కూడా రావాలి కదా!

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు చాలా సుదీర్ఘంగా చెప్పారు. 15 నిమిషాల్లో ముగిస్తానన్నారు కానీ అరగంట అయింది. ఇంకా పూర్తి కాలేదు. ఏది ఏమైనప్పటికీ ధరలు విపరీతంగా పెరిగి పోయాయి, దీన్ని కంట్రోల్ చేయలేమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యునానిమస్‌గా అంగీకరిస్తున్నాయి. మా రాష్ట్ర ప్రభుత్వానిదే కాదూ, కేంద్ర ప్రభుత్వంది కూడా బాధ్యత అని మంత్రి గారు అంటే, శరద్ పవార్ గారు

కూడా నాదొక్కడిదే బాధ్యత కాదు, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత కూడా ఉందన్నారు. మొన్న జరిగిన All India Congress Committee సమావేశంలో కూడా దీని గురించి చర్చించి రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్య తీసుకోవాలని తీర్మానంలో చాలా స్పష్టంగా రాయడం జరిగింది. కనుక ఇటువంటి నేపథ్యంలో ధరలెందుకు ఇంతలా పెరిగి పోయాయో ఊరికే ఆలోచన చేయడం తప్ప దీన్ని అరికట్టడానికి తగిన శ్రద్ధ ఎవరూ చూపించడం లేదు. ఎప్పుడూ లేనంతగా నాలుగైదు రెట్లు ధరలు పెరిగిన మాట వాస్తవం. రెండు వందల రూపాయలు పెన్షన్ ఇస్తున్నాం గదా లేదా మరొకటి ఇస్తున్నాం గదా అని అంటే ధరల పెరుగుదల వల్ల నెలవారీగా ప్రతి కుటుంబానికి రూ.1500/- తక్కువ లేకుండా ఖర్చవుతున్నది. వాళ్లకు కావలసినంత మనం ఇవ్వలేకపోతున్నాం. అర కిలో పంచదార ఏమి సరిపోతుంది? దాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. గతంలో కిరోసిన్ ఎక్కువగా ఇచ్చేవాళ్లం. ఇప్పుడు దాన్ని అర లీటర్‌కు తగ్గించారు. రెండు సంవత్సరాల నుంచి కేంద్రం నుంచి రావలసిన కోటా తగ్గిపోయింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లూయన్స్ చేసి మన వాళ్లు తిరిగి పాత కోటాను తెచ్చుకుంటే దీన్ని ఇంప్రూవ్ చేయడానికి అవకాశం ఉంటుంది. కానీ అది కూడా జరగలేదు. ఇవన్నీ కూడా ప్రభుత్వం చూసుకోవాలి. ధరల పెరుగుదల గురించి కారణాలు చెప్పడానికి సవా లక్ష ఉంటాయి. అలా కాకుండా ధరలు తగ్గించడానికి తగిన ప్రయత్నం చేయాలి. మొన్న శ్రీధర్‌బాబు గారు వారి డిపార్ట్‌మెంటుతో మీటింగ్ పెట్టారు. మేము చూశాం. హోర్డింగ్స్ ఏవైతే ఉన్నాయో వాటిని కూడా అరికట్టవలసిన అవసరం ఉంది. ఫెయిర్ ప్రైస్ షాపులు సక్రమంగా లేవు. ప్రతీ చోటా 20 నుంచి 25 శాతం కార్డులు డీలర్ల దగ్గరే ఉండే పరిస్థితి ఉంది. ఇవాల్టికి కూడా బోగస్ కార్డులున్నాయి. ఇవాల్టికి కూడా అర్హులైన వారికి కార్డులు లేవు. ఇంకా 32 లక్షల మంది కార్డులు కావాలని దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది. వీటన్నింటిని కూడా ఏ రకంగా పరిశీలన చేసి సరియైన దారిలో పెడతారో ఆలోచన చేయండి. 30 కేజీలు బియ్యం ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. ఛైర్మన్ గారే మేనిఫెస్టోలో రాశారు.

శ్రీ డి.శ్రీధర్ బాబు : ఇస్తాం సార్.

శ్రీ దాడి వీరభద్రరావు : దాన్ని పెంచవలసిన అవసరం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇవాళ మూడు రూపాయలకే బియ్యం ఇస్తామని చెప్పడం జరిగింది కాబట్టి దీని వల్ల రాష్ట్ర ప్రభుత్వం మీద ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ ధరలను తగ్గించడానికి గట్టిగా కృషి చేస్తే తప్ప జరిగే పని కాదు. ఈ పెరుగుదలకు కారణం ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం తాలూకు నిర్లిప్తత అని ఒప్పుకోక తప్పదు. అందుచేత ఆ నిర్లిపత్త పోయే లాగా మీ డిపార్ట్‌మెంటు పనిచేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి : అధ్యక్షా, రెండు కోట్ల వెయ్యి కుటుంబాలకు మనం పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నామని మంత్రి గారు చెబుతున్నారు. సామాజిక, ఆర్థిక నివేదిక ద్వారా అంటే సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా అసలు బిపిఎల్ కుటుంబాలెన్ని? దీనికి, దానికి పొంతన లేకపోవడానికి కారణం ఏమిటి? అంటే ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం 80 శాతం మంది బిపిఎల్ లోకి వస్తున్నారు. కానీ సామాజిక, ఆర్థిక నివేదిక ప్రకారం బిపిఎల్ కుటుంబాలు అన్ని లేవు.

మ.2.10/బివికె/వైఎ

మరి ఇదంతా ఎక్కడికి పోతున్నది? దాదాపు 45 శాతం మనం ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా అందించే నిత్యావసర వస్తువులు అనర్హులకు చెందేటట్లు మనం చేస్తున్నాం. దీనిని మీరు ఏ విధంగా సమన్వయంచేసి మాకు చెబుతారు? దీని మూలాన ప్రజా పంపిణీ వ్యవస్థద్వారా ఇస్తున్న సబ్సిడీ భారమై ఆ భారం ఇక రాను రాను ఎక్కువయ్యే అవకాశముంది. అందువలన మీరు దేనిని ప్రాతిపదికగా తీసుకుంటారు? అసలు ఇన్ని కుటుంబాలు ఎక్కడినుంచి వచ్చాయి? గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం జరిగినపుడు చూసినట్లయితే గ్రామంలో ఉన్న కుటుంబాల కంటే కార్డులు ఎక్కువగా ఉన్నాయి. అన్ని ఎలా వచ్చాయి? దీనిని ఏవిధంగా సమన్వయపరుస్తారు? అసలు సామాజిక ఆర్థిక సర్వే తప్పా, లేక మీరు ఇచ్చిన కార్డులు తప్పా? వీటికి సమాధానం చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లిప్తత వల్ల రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్న మాట సత్యదూరమని తెలియజేస్తున్నాను. ప్రత్యేకించి కేంద్ర ప్రభుత్వం అందించిన నిధుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా పంటను కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నం చేశాం. మీరు సమయం ఇస్తే పూర్తి స్థాయిలో సమాధానం చెబుతాను. నిత్యావసర సరకుల విషయంలో ఈ రాష్ట్రంలో, అత్యవసర సమయంలో బియ్యం గానీ, పప్పు ధాన్యాలు గానీ ఏ విధంగా అందజేస్తున్నామో మీరు సమయం ఇస్తే పూర్తిగా చెప్పగలను. ప్రతి సారి ఇటువంటి పరిస్థితుల్లో ఎటువంటి నిర్లిప్తత లేకుండా చాలా చురుకుగా మా శాఖద్వారా కార్యక్రమాలు చేస్తున్నాం. నిత్యావసర సరకుల విషయంలో ఇబ్బందులు ఏమీ లేవని నేను చెప్పడం లేదు. ఇబ్బందులను సరిచేసే కార్యక్రమాలు చేస్తున్నాం. పెద్దలు కృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, ఏ ప్రాతిపదికన 70 శాతం మందిని పేదలుగా సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా చేశారనీ, ఆ సర్వేకు ప్రాతిపదిక ఏమిటని అడిగారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన సంకల్పంతో ఆదాయ పరిమితులను పెంచి బిపిఎల్ కుటుంబాలను గుర్తించే ప్రక్రియ చేసింది. తద్వారా ఈరోజు మధ్య తరగతివారు కూడా చాలావరకు బిపిఎల్ పరిధిలోకి రావడంవలన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హత పొంది వారికి ఆర్థిక పరంగా ఉన్న ఇబ్బందులను అధిగమించే ప్రయత్నంలో ఇది బాగమని తెలియజేస్తున్నాను. అందుకోసం 70 శాతం మందికి రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులద్వారా వారికి పిడిఎస్ ఐటెమ్స్ ఇచ్చే విషయంలో ఏవిధంగా ముందుకు వెళ్లాలనే ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సారి, ప్రతి విషయంలో అనగా 2008వ సంవత్సరం నుంచి 2010-11 వరకు ఎప్పటినుంచి ధరల పెరుగుదల వస్తుందో, దానిని అధిగమించేందుకు అనేక విషయాలలో అప్రమత్తంగా ఉండి ధరల స్థిరీకరణ విషయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసే ప్రయత్నంలో అహర్నిశలు కృషి చేస్తుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ఛైర్మన్‌గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10-00 a.m.

(The House then adjourned at 2-14 p.m.)